అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 20-3-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 78 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

రాహుల్ ఇంటికి పోలీసులు

మహిళలపై లైంగికదాడులంటూ 'భారత్ జోడో యాత్ర'లో ఆయన చేసిన వ్యాఖ్యల పర్యవసానం



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనాయకుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ఇంటికి ఢిల్లీ పోలీసులు వెళ్లారు. 'మహిళలు ఇప్పటికీ లైంగిక దాడులకు గురవుతున్నారు' అంటూ 'భారత్ జోడో యాత్ర'లో భాగంగా జనవరి 30న శ్రీనగర్‌లో ఆయన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఢిల్లీ ...5లో

దిగొచ్చిన యోగి...

యూపీలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామన్న సర్కార్..

లక్నో : ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, విద్యుత్ ఉద్యోగులకు మధ్య ఆదివారం జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో విద్యుత్ సమ్మెను విరమిస్తున్నామని ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి. ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాలు గురువారం రాత్రి 10 గంటల నుంచి సమ్మెకు దిగాయి. దీంతో పలు థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. శుక్రవారం నాటికి వెయ్యి మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. దాదాపు ఒక లక్ష మందికిపైగా ఉద్యోగులు సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్ర



విద్యుత్ మంత్రి ఎ.కె.శర్మ, మరికొంత మంది నాయకులకు ఉద్యోగ సంఘాల నేతలకు మధ్య ఆదివారం పలు దఫాలుగా చర్చలు నడిచాయి. తమ డిమాండ్ల పరిష్కారంపై ...5లో

పది డిమాండ్ల కోసం పోరాటం

నేడు ఢిల్లీలో కిసాన్ మహాపంచాయత్ : ఎస్కేఎం


న్యూఢిల్లీ : మోడీ సర్కార్ నమ్మక ద్రోహం, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు (సోమవారం) కిసాన్ మహాపంచాయత్ నిర్వహించనున్నట్టు ఎస్కేఎం నేతలు ప్రకటించారు. ఆదివారం నాడిక్కడ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్కేఎం నేతలు హన్నన్ మొల్లా, దర్శన్ పాల్, భూటా సింగ్, మేధా పట్కర్, ఆశిష్ మిట్టల్, సాహు తదితరులు మాట్లాడారు. పది డిమాండ్ల ...5లో



దేశ స్వాతంత్ర్యానికి ప్రతిబింబం మల్లు స్వరాజ్యం

నిజాం సర్కార్‌ను గడగడలాడించిన వీర వనిత

- సాయుధ గెరిల్లా పోరాటంలో ఆమె కీలకం : బీవీ రాఘవులు
- నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజ్యం : మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవ తెలంగాణ-సూర్యాపేట

జాతీయోద్యమంలో భారతదేశానికి స్వరాజ్యం సాధించడంతో పాటు దేశ స్వాతంత్ర్యానికి మల్లు స్వరాజ్యం ప్రతిబింబం అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా మండలం రాయినిగూడెం గ్రామంలో ఆ ...5లో



మార్కెట్‌లో మాయగాళ్లు

రైతును ముంచుతున్న దళారులు... సామాన్యుడి జేబుపై భారాలు

పంట ఉత్పత్తుల్ని అమ్ముకోవాలంటే రైతు వణికిపోతున్నాడు. మహారాష్ట్రలో ఇటీవల ఉల్లి పంట తీసుకొస్తే కిలోకు రూపాయి కూడా దక్కలేదు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో టమాటా రైతు పరిస్థితీ ఇదే. రోడ్డుమీద పారేసి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సరుకు రవాణా ఛార్జీలు కూడా రావటం లేదు. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాలు, లేబర్ చార్జీలు, డీజిల్ ఖర్చులు..ఇవన్నీ రైతు భరిస్తేనే పంట చేతికొస్తోంది. అమ్ముకుందామని మార్కెట్‌కు వస్తే..మార్కెట్ శక్తుల ఆటకు రైతు బలవుతున్నాడు. ధరలు అమాంతం పడిపోతున్నాయి. ధరల్ని నియంత్రించి రైతుకు న్యాయం చేద్దామన్న ఆలోచన కేంద్రంలోని పాలకులు చేయటం లేదు. మరోవైపు అధిక ధరలతో సామాన్యుడు గగ్గోలు పెడుతున్నారు.

- ఏడాదిలో భారీగా పెరిగిన నిత్యావసర సరుకులు
- పప్పులు 17శాతం, పాలు 9శాతం, గోధుమలు 12శాతం, బియ్యం 15శాతం..
- వంట దినుసులు 20శాతం..మాంసం, చేపలు, గుడ్ల ధరలు పైపైకి





న్యూఢిల్లీ : మార్కెట్ మాయజాలం ఏంటో ఇప్పుడు ప్రత్యక్షంగా కనపడుతోంది. ఆహార పంటల కొనుగోలు అంతా కూడా బడా కార్పొరేట్లు, అత్యంత ధనవంతుల చేతులో ఉందన్న విషయం సామాన్యుడికి అర్థమవుతోంది. ఉల్లి పంట రైతు దగ్గర నుంచి సేకరించాక, సామాన్యుడు వద్దకు వచ్చేసరికి ధర 65శాతం పెరిగింది. అలాగే టమాటా ధరలో 111శాతం తేడా నమోదైంది. ఉల్లి ధరలో 65శాతం, టమాటాలో 111శాతం మధ్య దళారాలు, మార్కెట్ ట్రేడర్స్ లాక్కుంటున్నారు. ఆహార రంగంలో ప్రయివేటు శక్తులు చెలరేగితే ఎలా ఉంటుందో చెప్పేందుకు ఇదొక ఉదాహరణ. మద్దతు ధర రావటం లేదని రైతు, నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని సామాన్యుడు ఆందోళన చెందుతున్నాడు.

పాల ధర ప్రతినెలా మారుతోంది. మార్చి 2022-మార్చి 2023 మధ్యకాలంలో పప్పు దినుసుల ధరలు 17శాతం, వంటలో వాడే దినుసుల ధర 20శాతం ...2లో

బీజేపీని రాష్ట్రంలోకి రానివ్వొద్దు

ఆ పార్టీలో చేరాలనుకునే వారు ప్రమాదాన్ని గుర్తించాలి

- మతచిచ్చుతో లౌకికత్వాన్ని నాశనం చేస్తున్న కాషాయమూకలు
- మనువాదం పేరుతో చాతుర్వర్ణ వ్యవస్థ అమలుకు ప్రయత్నం
- ఒకే కులం గురించి ఎందుకు మాట్లాడ్డం లేదు
- గిరిజనుల ప్రథమ శత్రువు బీజేపీ
- దేశ చరిత్రను, సిలబస్‌ను వక్రీకరిస్తున్నారు
- బీజేపీకి వ్యతిరేకంగా ఉంటే బీఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తు
- భద్రాచలం గడ్డపై ఎర్రజెండా మళ్లీ రెపరెపలాడాలి : జనచైతన్య యాత్ర చర్ల సభలో తమ్మినేని



మోడీ మళ్లీ గెలిస్తే దేశం మరింత వినాశనం

భద్రాద్రి కొత్తగూడెం నుంచి బొల్లె జగదీశ్వర్

రాష్ట్రంలోకి బీజేపీని రానివ్వొద్దనీ, అందుకోసం వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర పార్టీలు ఐక్యంగా కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే దేశం మరింత వినాశనమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని గద్దెదించడమే తమ లక్ష్యమన్నారు. బీజేపీ మతోన్మాదం, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర ...10లో

అదానీ కా అమృత్ మహోత్సవాలు : పోతినేని

వివరాలు 10లో..

ఢిల్లీలో కవిత

నేటి విచారణపై ఉత్కంఠ




నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆదివారం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆమెతో పాటు మంత్రి కేటీఆర్, ఎంపీ సంతోష్ కూడా ఉన్నారు. ఢిల్లీ మద్యం కేసులో సోమవారం వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం ఆమె విచారణకు హాజరవుతారా? లేక గతంలో మాదిరిగా తన న్యాయవాదిని పంపిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. విచారణకు హాజరుకావాలంటూ ఈడీ నోటీసులు జారీ చేయడంపై కవిత ...5లో

పరీక్షలు కాదు.. ప్రభుత్వాన్నే రద్దు చేయాలి

మంత్రి కేటీఆర్ పేషీ నుంచే లీకేజీ తతంగం : నిరుద్యోగ నిరసన దీక్షలో రేవంత్



నవతెలంగాణ-గాంధారి

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీలతో పరీక్షలు రద్దు చేయాల్సి వచ్చిందని, రద్దు చేయాల్సింది పరీక్షలను కాదని, ప్రభుత్వాన్ని అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 'హత్ సే హత్' జోడో పాదయాత్రలో భాగంగా ఆదివారం కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో నిరుద్యోగ నిరసన దీక్ష చేపట్టారు. పేపర్ లీకేజీ వ్యవహారంతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి కేటీఆర్ అతి తెలివిగా తప్పించుకునే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ విషయంలో కేటీఆర్‌ను బర్తరఫ్ చేయడమే కాకుండా, చంచల్ గూడ జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో అరెస్ట్ చేసిన వారిని కస్టడీలోకి తీసుకొని, ఇప్పటి వరకు ఎందుకు వివరాలు సేకరించలేదని ప్రశ్నించారు. జైలులో ఉన్న నిందితులను బెదిరించి ఎన్‌కౌంటర్ చేస్తామని లొంగదీసుకున్నారని అన్నారు. ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు చంచల్ గూడ జైలు సందర్శకుల వివరాలు, సీసీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మంత్రి కేటీఆర్ నిందితులు ఎవరో ప్రెస్ మీట్ పెట్టి మరి చెప్పడం అనుమానాలు ...5లో

అయోధ్యపై అపేక్ష.. భద్రాద్రిపై వివక్ష

భద్రాచలం బాగోగులు పట్టని బీజేపీ

- భద్రాద్రి మునగాల్సిందేనా?
- పోలవరం పూర్తయితే భద్రాద్రి భద్రతకు ముప్పు
- సంయుక్త సర్వేపై కేంద్రప్రభుత్వ మీనమేషాలు
- కొత్తగూడెం జిల్లాలో కొనసాగుతున్న సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి
(కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి)

భద్రాచలం బాగోగులు మోడీ అండ్ కోకు పట్టవా? ఒకవేళ పడితే పోలవరం ఎత్తుతో గోదారి ముంపులో భద్రాద్రి కొట్టుకుపోతున్నా ఎందుకు స్పందించరూ... అంటే వారికి శ్రీరాముడి కన్నా ఆయన్ను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడమే మిన్న.. అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతేనా భద్రాద్రి రామాలయం ముస్లిం రాజు హయాంలో నిర్మించారు కాబట్టి అనే కుట్రకోణం ఏమైనా దాగుందా.. అనే అనుమానాలు కూడా స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. పోలవరం ఎత్తుతో గోదావరి ముంపులో భద్రాచలం, దాని పరిసరాలు నామరూపాలు లేకుండా పోతాయని.. గతేడాది వరదలే దానికి ప్రత్యక్ష నిదర్శనంగా ఉన్నా కేంద్రం మాత్రం ఈ నేలపై వివక్షనే చూపుతోంది. పోలవరం ఎత్తు.. భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతం ముంపుపై తెలంగాణ, అటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మరోసారి సంయుక్త సర్వే చేపట్టాలని కేంద్ర జలసంఘం నిర్ణయించింది. కానీ అది ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు.

సాగని సంయుక్త సర్వే...

పోలవరం ప్రాజెక్టు కనీస నీటిమట్టం 41.15 మీటర్ల నుంచి 38.05 మీటర్లకు తగ్గించడంపై కేంద్రజలశక్తి శాఖ కొన్ని నెలల కిందట అధ్యయనం చేసింది. ఎంత మేర తగ్గిస్తే ముంపు నివారించవచ్చనే దానిపై కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), పీపీఏలతో సంప్రదింపులు చేసింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం పోలవరం ముంపుపై ఆందోళన వ్యక్తం చేయడంతో కొద్దిరోజుల క్రితం సంయుక్త సర్వే చేపట్టాలని కేంద్ర జలసంఘం అధికారులు నిర్ణయించారు. ఫిబ్రవరిలో పలు విడతల్లో నిర్వహించిన సమావేశాల్లో ఈ మేరకు ఏపీని ...2లో

ముంపు సమస్య పరిష్కారంలో కేంద్రం నిర్లక్ష్యం



రెండు తెలుగు ప్రభుత్వాలను సమన్వయం చేసి ఈ సమస్యను పరిష్కరించాల్సిన కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. భద్రాచలాన్ని ఆనుకుని ఉన్న ఐదు పంచాయతీలనైనా తెలంగాణకు ఇస్తే కొంత వరకు సమస్య పరిష్కారం అవుతుంది. దీని ఆర్డినెన్స్ తీసుకురావాల్సిన కేంద్రం పట్టించుకోవడం లేదు. సంయుక్త సర్వే అంశాన్నీ సీడబ్ల్యూసీ నిర్లక్ష్యం చేస్తోంది.

- మచ్చ వెంకటేశ్వర్లు,
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

పోలవరం ముంపుపై ఇప్పటికైనా శాస్త్రీయంగా సర్వే చేయాలి..



పోలవరం ముంపు విషయంలో శాస్త్రీయంగా సర్వే చేయలేదు. కాఫర్ డ్యాం ఎత్తు తగ్గించాలి. లేదంటే భద్రాచలం పరిసరాల్లో ముంపు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. గతేడాది ముంపు పరిస్థితులు గుర్తొస్తేనే జనం భయాందోళనకు గురవుతున్నారు. భద్రాద్రి పరీవాహక ప్రాంతాల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పోరాడుతోంది. కేంద్రం ఈ విషయంలో నిర్లక్ష్యం వహించడం సరికాదు.

- రేగా కాంతారావు,
తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే

వీఆర్‌ఏ సిద్ధ శ్రీనివాస్ కుటుంబానికి రూ.20 లక్షలు ఇవ్వాలి

- ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి :వీఆర్‌ఏ జేఏసీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్‌ఏ సిద్ధ శ్రీనివాస్ కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారమివ్వాలనీ, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వీఆర్‌ఏ జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం నిర్మల్ జిల్లా అర్బన్ మండలానికి చెందిన సిద్ధి శ్రీనివాస్ మృతదేహాన్ని వీఆర్‌ఏ జేఏసీ కార్యదర్శి ఎస్‌కే దాదేమియా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ సందర్శించారు. సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. వీఆర్‌ఏ సిద్ధ శ్రీనివాస్(45) చెరువు నీళ్ల వదలడానికెళ్లి తూములో పడి చనిపోయాడని తెలిపారు. జాబ్‌చార్టులోని లేని పనులను కూడా వీఆర్‌ఏలతో కలెక్టర్లు, తహసీల్దార్లు చేయిస్తున్నారని విమర్శించారు. శ్రీనివాస్ మృతికి అధికారులే కారణమన్నారు. ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీఆర్‌ఏలకిచ్చిన పేస్కేలు, ప్రమోషన్లు, వారసులకు ఉద్యోగాల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే జమాల్, జేఏసీ చైర్మెన్, కన్వీనర్ ప్రవీణ్, జిల్లా అధ్యక్షులు బోజన్న, ఇర్ఫాన్, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మిల్లెట్ మ్యాన్ సతీష్ మరణం బాధాకరం : మంత్రి నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ మిల్లెట్ మ్యాన్ సతీష్ మరణం బాధాకరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చిరుధాన్యాల సంరక్షణ కోసం ఆయన చేసిన కృషిని కొనసాగించాలని ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నలభై ఏండ్ల క్రితం ఆయన డెక్కన్ డెవలంప్‌మెంట్ సొసైటీని స్థాపించి పాత పంటలు, సంప్రదాయ పంటల సంరక్షణకు కృషి చేశారని కొనియాడారు. జహీరాబాద్‌కు చెందిన మహిళా రైతులతో కలిసి ఆయన ప్రతియేటా పాత పంటల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. సంప్రదాయ పంటలు, వాటి ఆవశ్యకతను వివరించేందుకు కమ్యూనిటీ రేడియోను ప్రారంభించారని వివరించారు. 2023ను అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా జరుపుకుంటున్న సమయంలో సతీష్ మరణం ఆవేదనను కలిగిస్తున్నదని తెలిపారు. ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు మంత్రి ఈసందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రాజకీయాల వల్లే కళారూపాలకు చెదలు

- జానపదులను రక్షించుకుందాం
- వక్రీకరణను అడ్డుకుందాం : అందెశ్రీ, విమలక్క
- ఆకట్టుకున్న జానపద కళా ప్రదర్శనలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజకీయాల వల్లనే జానపద కళారూపాలకు చెదలు పట్టాయనీ, వాటిని కాపాడుకోవాల్సిన, వక్రీకరణను అడ్డుకోవాల్సిన బాధ్యత కళాకారులపై ఉందని లోకకవి అందెశ్రీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు విమలక్క పిలుపునిచ్చారు. కళను ఒకరి వద్ద మోకరిల్లేలా చేయొద్దని వారు కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ69 న్యూస్ ఛానల్, టీపీఎస్‌కే, జానపద వృత్తి కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జానపద కళామేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ మాట్లాడుతూ.. ఆటకు, పాటకు ప్రయాణం నేర్పించిందీ జానపదులేనన్నారు. ప్రపంచానికి, దేశానికి దారిచూపిన పాదులు, పునాదులు జానపదకళాకారులేనన్నారు. రాజకీయ నాయకుల దృష్టి జానపదులపై పడిన తర్వాతనే ఆ కళారూపాలకు చెదలు పట్టడం ప్రారంభమైందన్నారు. జానపదకళలను బతికిస్తున్న వారికి బిచ్చగాళ్లుగా చూసే ధోరణి మారాలని ఆకాంక్షించారు. ఓట్ల కోసం మన ముందుకు వచ్చి చేయిచాస్తున్న రాజకీయ నాయకులే అతిపెద్ద బిచ్చగాళ్లని విమర్శించారు. రవీంద్రభారతి పెద్దోళ్లకు అడ్డా మారిందన్నారు. జానపద, చిన్నచిన్న కళాకారులకు ఆ వేదిక దక్కడం గగనమైపోయిందన్నారు. కళ కళ కోసం కాదు..ప్రజల కోసం అనే నినాదం ఎందుకో నేడు గాడి తప్పిందనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దొరల గడీల్లో పాట బందీ అయిపోయిందని వాపోయారు. ఓట్లు అడుక్కునే వారి పక్షాన తానేప్పుడూ చేరబోననీ, తానెప్పుడూ కళాకారుల వైపే నిలబడతానని ప్రకటించారు. విమలక్క మాట్లాడుతూ.. తెలంగాణలో జానపద కళాకారులకు కొదువలేదన్నారు. ఆ కళను వారే బతికిస్తున్నాం న్నారని అభినందించారు. జానపదాన్ని జానపదంగా ఉంచేందుకు, మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పాటుపడాలని కోరారు. జానపద కళను కాపాడుకునేందుకు తన వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. జానపద కళాకారుల కార్యక్రమాల నిర్వహణకు 'పాడరా పాడరా నవతెలంగాణం అని ప్రతినోటా...' అనే పాటను ఆలపించి కళాకారులను ఉత్తేజపరిచారు. టీపీఎస్‌కే కార్యదర్శి హిమబిందు మాట్లాడుతూ..జానపద సంపదను ముందు తరాలకు అందించాలని ఆకాంక్షించారు. జానపద కళాకారులకు టీపీఎస్‌కే ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కళాకారులకు గుర్తింపు కార్డులిచ్చి వారి యోగక్షేమా లను పట్టించుకోవాలని కోరారు. వారికి పెన్షన్ ఇవ్వాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కొన్నింటిని కేటాయించాలని డిమాండ్ చేశారు. టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ..కళారూపం బతకాలంటే ప్రజాదరణ, పాలకుల సహాయం అవసరమని నొక్కి చెప్పారు. జానపద కళల కోసం బడ్జెట్‌లో కేటాయింపులు కాగితాలకే పరిమితమైపోతున్నాయని వాపోయారు. రవీంద్రభా రతిలో నెలకోసారి జానపదకళారూపాల ప్రదర్శనకు ఉచితంగా అనుమతినివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండూరు భాస్కర్, ఈ69 న్యూస్ ఛానల్ నిర్వాహకులు భానుప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కూరపాటి నాగేశ్వర్‌రావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డీ అబ్బాస్, రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎం.శోభన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న జానపద కళారూపాల ప్రదర్శన

జానపద కళామేళలో పదికిపైగా ప్రదర్శనలను కళాకారులు ఇచ్చారు. పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి చెందిన అందె భాస్కర్ బృందం పాడిన జానపద పాటలు అలరించాయి. చిన్నచిన్న లోపాలుంటేనే భయపడి అమ్మో అని వెనకడుగు వేసేవారికి యూట్యూబ్ స్టార్ భాగ్య తన ఒంటికాలితో చేసిన నృత్యప్రదర్శన అబ్బురపరించింది. ప్రోత్సాహకరంగా నిలిచింది. లంబాడీ కళాకారులు ప్రదర్శించిన నృత్యం మేళాకు ఊపుతెచ్చింది. బ్యాండ్‌మేళా కళాకారుల ప్రదర్శనతో మిగతా కళాకారులు చిందులేశారు. జనగాం జిల్లా రంగాపురం కళాకారులు ప్రదర్శించిన బుర్రకథ జానపద కళారూపం వైభవాన్ని చాటింది. ఇవే కాకుండా యక్షగానం, డప్పుల ప్రదర్శన, చిరుతల భజన, తదితర జానపద రూపాలను కళాకారులు ప్రదర్శించారు. వారిని నిర్వాహకులు మెమెంటోలు, జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

మార్కెట్‌లో మాయగాళ్లు

(మొదటిపేజీ తరువాయి)

పెరిగాయని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాలే చెబుతున్నాయి. పాల ధర ఏడాదిలో 9.65శాతం పెరిగింది. మాంసం, చేపలు, గుడ్ల ధరలు భారీగా ఉన్నాయి. అధికారికంగా ధరల పెరుగుదల 3.4శాతంగా నమోదైంది. ఇక బియ్యం, గోధుమల సంగతి చెప్పక్కర్లేదు. ప్రతి నెలా వీటి ధరలు మారుతున్నాయి.సామాన్యుడు గోధుమల కోసం రేషన్ దుకాణం ముందు నిలుచుంటున్నాడు. గత ఏడాదిలో గోధుమ ధరలు 12శాతం, పిండి ధర 15శాతం, బియ్యం ధర 7శాతం పెరిగాయని ఆహార, వినియోగదారుల సంబంధాల శాఖ గణాంకాలు విడుదల చేసింది.గత ఏడాది ప్రారంభ ంలో గోధుమలను ఎగుమతి చేయాలని కేంద్రం నిర్ణయించటంతో దేశీయంగా ధరలు అమాంతం పెరిగిపోయాయి. పంటను పెద్ద ఎత్తున నిల్వచేసిన ట్రేడర్స్, మార్కెట్ దళారులు లాభపడ్డారు. ఉత్తరాదిన అనేక రాష్ట్రాల్లో గోధుమల కోసం రేషన్ దుకాణాల ముందు జనం క్యూ కట్టారు. గోధుమల స్థానంలో బియ్యం పంపిణీ చేసి కేంద్రం చేతులు దులుపుకుంది. కొన్ని ప్రాంతాల్లో గోధుమకు బదులు సజ్జలు ఇచ్చారు. నలుగురు సభ్యులున్న కుటుంబం..20 కిలోల గోధుమల్ని బహిరంగ మార్కెట్ నుంచి కొనుగోలు చేయాల్సి వచ్చింది.

ఇన్‌పుట్ ఖర్చు కూడా రావటం లేదు..

వాస్తవానికి బహిరంగ మార్కెట్‌లో ఉల్లి, బంగాళాదుంపలు, పాల ధరలు పెద్ద మొత్తంలో పెరిగాయి. మరోవైపు వ్యవసాయ మార్కెట్‌లో ఆ ఉత్పత్తులకు మద్దతు ధర రాక రైతు కన్నీరుపెట్టే పరిస్థితి. వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపడుతున్నారు. బంగాళాదుంప, ఉల్లిగడ్డల్ని ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో రైతులు పెద్ద ఎత్తున సాగు చేస్తారు. విత్తనాల కొనుగోలు, లేబర్ ఖర్చులు, ఎరువులు, క్రిమిసంహారకాలు, డీజిల్, విద్యుత్..మొదలైన వాటికైన ఇన్‌పుట్ ఖర్చులు కూడా రావటం లేదని రైతు గొంతు చించుకుంటున్నాడు. మోడీ సర్కార్ ఏమాత్రమూ స్పందించటం లేదు. ధరల్ని నియంత్రించాలన్న ఆలోచన లేదు. ప్రభుత్వం ప్రకటిస్తున్న కనీస మద్దతు ధర 'ఇన్‌పుట్ ధరల' కన్నా తక్కువగా ఉంది.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ల చొరబాటు : టీఎస్ యూటీఎఫ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉభయ రాష్ట్రాల్లో ఇటీవల నిర్వహించిన శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికల్లో రాజకీయ పార్టీల అండతో కార్పొరేట్ శక్తులు ఎన్నిక కావటం ప్రభుత్వ విద్యారంగానికి ప్రమాదకరమంటూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేరుగా జోక్యం చేసుకుని అధికార దుర్వినియోగంతో పాటు, వివిధ రకాల ప్రలోభాలకు గురిచేయటాన్ని వారు ఖండించారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆఫీసుబేరర్ల సమావేశం ఆదివారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో కె జంగయ్య అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. టీఎస్ యూటీఎఫ్ పక్షాన పాపన్నగారి మాణిక్ రెడ్డిని అభ్యర్థిగా నిలిపి ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన, పోరాటాలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధ్యాయ, విద్యారంగ వ్యతిరేక అంశాలను ప్రతిఘటించాల్సిన అవసరం గురించి ఆరునెల్ల పాటు నియోజకవర్గంలోని విద్యా సంస్థల్లో విస్తృత ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఆయా అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఏవిధమైన అనైతిక విధానాలకు పాల్పడకుండా నిబద్ధతతో వ్యవహరించి గత ఎన్నికల కంటే 50శాతం ఓట్లను అదనంగా సాధించినట్టు పేర్కొన్నారు. రాజకీయం, డబ్బు, కులం, మతం తదితర ఒత్తిళ్ళను అధిగమించి 4,569 మొదటి ప్రాధాన్యత ఓట్లతో సహా మొత్తంగా 6,069 ఓట్లు వేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలపై పోరాటాలు చేయకుండా, ఐక్య ఉద్యమాల్లో కలిసి రాకుండా అహంభావంతో వ్యవహరించిన ఒక సంఘం ఎన్నికల అవసరం కోసం పలుసంఘాల మద్దతు తమకు లభించినట్లు ప్రకటించుకున్నా.. ఉపాధ్యాయులు ఆదరించలేదని తెలిపారు. ఇదే సమయంలో తమ వైఫల్యాలను స్వీయ విమర్శనాత్మకంగా విశ్లేషించుకుని వైఖరిని సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సీపీఎస్, ఇన్‌కంటాక్స్ భారాలను ఉద్యోగులపై మోపిన, జాతీయ విద్యావిధానం పేరిట ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేయబూనుకున్న బీజేపీ ఉపాధ్యాయ ఎన్నికల్లో నేరుగా తన అభ్యర్థిని నిలబెడితే ఓడించాల్సిన ఉపాధ్యాయులు ఆ ప్రమాదాన్ని అంతగా గుర్తించలేక పోవటం విచారకరమని తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములతో నిమిత్తం లేకుండా విద్యారంగ శ్రేయస్సు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్‌యూటీఎఫ్ పక్షాన పోరాడుతుందని వారు స్పష్టం చేశారు. సమావేశంలో కోశాధికారి టి లక్ష్మారెడ్డి, అభ్యర్థి పత్రికా సంపాదకులు పి మాణిక్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఇ గాలయ్య, ఎస్ రవిప్రసాద్ గౌడ్, ఎ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

నిజాం కాలపు నిర్బంధంలో తెలంగాణ మీడియా : దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవల కాలంలో ప్రభుత్వం మీడియా సంస్థలను నిషేధించడం, దాడులు చేయడం మీడియాను తమ అదుపులో ఉంచుకోవాలని చేస్తున్న వికృత చేష్టలను చూస్తుంటే నిజాం కాలంలో కొనసాగిన మీడియాపై నిర్బంధ పరిస్థితి తలపిస్తున్నదని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలి వెలుగు రఘు పై ప్రభుత్వం పన్నిన కుట్రను తీవ్రంగా ఖండించారు. క్యు న్యూస్‌పై జరిగిన దాడిని హేయమైన చర్యగా అభివర్ణించారు.

పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరపాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) లీకేజీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి.. నిందితులను కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిరుద్యోగులు తమ జీవితాలను పణంగా పెట్టి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న దశలో కొందరు సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి పరీక్షా పత్రాలను తస్కరించటమేంటని వారు ప్రశ్నించారు. అత్యంత జాగ్రత్తలతో, స్వయం ప్రతిపత్తితో కార్యకలాపాలు సాగించాల్సిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు తన సిబ్బంది పై నియంత్రణ కొరవడటం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. సమగ్ర దర్యాప్తు ద్వారా గోప్యతా వైఫల్యాలకు బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అవకతవకలు పునరావృతం కాకుండా సర్వీస్ కమిషన్ పని తీరును మెరుగు పరచి పటిష్టమైన స్వతంత్ర ఎంపిక సంస్థగా తీర్చిదిద్దాలని కోరారు.

అయోధ్యపై అపేక్ష.. భద్రాద్రిపై వివక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. ముంపు ప్రాంతాలతో పాటు గోదావరి పరీవాహకంలోని వాగులపై సమగ్ర సర్వే చేయాలని సూచించారు. సీడబ్ల్యూసీ అధికారులు ఆదేశించినా సర్వేపై ఇంత వరకు స్థానిక అధికారులకు సమాచారం అందలేదు. మరో రెండున్నర నెలల్లో వర్షాకాలం సమీపిస్తుంది. ఇంతవరకూ ఎప్పుడు సర్వే చేస్తారు.. ఏ అంశాల ప్రాతిపదికన చేస్తారనేది స్పష్టత లేదు.

ఎన్నాళ్లీ ముంపు భయం..?

కేంద్రం గోదావరి ముంపుపై ఓ నిర్ణయాన్ని తీసుకోవడంలో తాత్సారం చేస్తుండటం పరీవాహక వాసులను ఆందోళనకు గురిచేస్తోంది. నదికి ఓవైపున ఉన్న భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మరోవైపున ఉన్న బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల ప్రజల్లో భయాందోళనలు వీడటం లేదు. పోలవరం ప్రభావంతోనే ముంపు ముంచెత్తుతోందని స్థానికులు భావిస్తున్నారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం నిల్వ ఉంటే కొద్దిపాటి వర్షాలు వచ్చినా తమ పరిస్థితి ఏంటని భయాందోళనకు గురవుతున్నారు. తిరుగు జలాల ప్రభావం కచ్చితంగా ఉంటుందంటున్నారు.

కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరంతో తెలంగాణలో ముంపు లేదని వాదిస్తోంది. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం ముంపు ఆధారాలను అందజేసినా కేంద్రం మాత్రం పట్టనట్టే ఉంటోంది. మరోవైపు ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రభుత్వాలు సైతం తెలంగాణకు ఈ విషయంలో మద్దతు ఇస్తున్నా.. కేంద్రం వైపు నుంచి సానుకూలత లేదు. గతేడాది వరదలకు భద్రాచలంలోని దాదాపు అన్ని కాలనీలు నీటిమయం అయ్యాయి. రామాలయ పరిసరాల్లో రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో తెప్పలపై ప్రయాణం చేసిన దృశ్యాలు కండ్ల ముందే కదలాడుతున్నాయి. వేలాది ఎకరాల్లో పంట చేలు నీటమునిగాయి. ఇండ్లు నేలమట్టమయ్యాయి. జనజీవనం నెలల తరబడి స్తంభించింది. అయినా కేంద్రం వైపు నుంచి పైసా సహాయ సహకారం అందలేదు. భద్రాద్రి ఆలయ భవిష్యత్తుకు కూడా పోలవరం ఎత్తుతో ముప్పు తప్పదంటున్నా.. రామభక్తులమని చెప్పుకునే కాషాయ ప్రభుత్వం నుంచి స్పందన లేదనే విమర్శలున్నాయి.

ఆర్టీసీల పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత

- విధానాల మార్పు ఐక్య ఉద్యమాలతోనే సాధ్యం :ఎస్‌డబ్ల్యూఎఫ్ రౌండ్‌టేబుల్‌లో కార్మిక సంఘాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజారవాణాకు ప్రాధాన్యత ఇస్తూ ఆర్టీసీలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని పలు కార్మిక సంఘాలు స్పష్టం చేశాయి. ఆ దిశగా ప్రభుత్వాల విధానాల మార్పు ప్రజాక్షేత్రంలో జరిగే ఐక్య ఉద్యమాలతోనే సాధ్యమవుతుందని చెప్పారు. టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ఆధ్వర్యాన ఆదివారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'ఆర్టీసీలను విస్తరించి, బలోపేతం చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూలధన పెట్టుబడి పునరుద్ధరించాలి' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. దీనికి ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. ఆలిండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఆర్గనైజేషన్ ఈనెల 13 నుంచి 20వ తేదీల మధ్య ఆర్టీసీల పరిరక్షణ కోసం దేశవ్యాప్త నిరసనలు చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు మాట్లాడుతూ టీఎస్‌ఆర్టీసీలో కార్మికులు ఎదుర్కొంటున్న పనిభారాలు, తగ్గుతున్న బస్సులు, ప్రయివేటీకరణ ప్రయత్నాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధాన నిర్ణయాల్లోని లోపాలను ఎత్తిచూపారు. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీల్లోకి బలవంతంగా ప్రయివేటు బస్సుల్ని ప్రవేశపెడుతున్నారనీ, దీనివల్ల సంస్థలోని కార్మికులు నష్టపోవడమే కాకుండా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం యువతరం ఉద్యోగాలు కూడా కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీలు కనుమరుగైతే ప్రధానంగా నష్టపోయేది ప్రజలేనని స్పష్టం చేశారు. వారికి ఈ ప్రమాదాన్ని అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉందన్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ మాట్లాడుతూ మోటారు వాహన చట్టం-2019ని రద్దు చేయనిదే, ఆర్టీసీల పరిరక్షణ సాధ్యం కాదన్నారు. దానికోసం ప్రజలు, కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాలని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ప్యాసింజర్లను సమకూర్చుకొనే బాధ్యత కూడా డ్రైవర్, కండక్టర్లపై పెట్టడం సరికాదన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టీ సాగర్ మాట్లాడుతూ ప్రజారవాణా ప్రభుత్వాల బాధ్యత అనీ, దానిలో లాభనష్టాలు బేరీజు వేయరాదని అన్నారు. కార్పొరేట్లకు రూ.11 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన మోడీ ప్రభుత్వం, ప్రజలకోసం ఆర్టీసీలకు రాయితీలు ఎందుకు ఇవ్వదని ప్రశ్నించారు. ఆర్టీసీ ఆస్తులపై పాలకులు కళ్లు పడ్డాయనీ, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులు, ప్రజలపైనే ఉన్నదని స్పష్టంచేశారు. బీఆర్‌టీయూ ఉపాధ్యక్షులు వేముల మారయ్య మాట్లాడుతూ ప్రజారవాణాలో ప్రయివేటు భాగస్వామ్యం పెరిగిందనీ, ఆ నష్టాన్ని కార్మికవర్గం ఇంకా సంపూర్ణంగా అర్థం చేసుకోలేకపోతున్నదని అన్నారు. కార్మిక సంఘాల ఆందోళనల్లో కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొనాలనీ, తమదాకా కష్టం వచ్చేదాకా వేచిచూసే ధోరణి మంచిది కాదన్నారు. ఏఐయూటీయూసీ ప్రధాన కార్యదర్శి భరత్ మాట్లాడుతూ ఆర్టీసీల పరిరక్షణపై బలమైన ఉద్యమ నిర్మాణం జరిగితేనే కార్మికుల్లో ధైర్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ సంస్థలకు వ్యతిరేకంగా ప్రజల మైండ్‌సెట్‌ను మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, దీన్ని తిప్పికొట్టాలని చెప్పారు. ఐఎన్‌టీయూసీ సీనియర్ ఉపాధ్యక్షులు ఎమ్‌బీ విజయకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీలో కార్మికోద్యమంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ ఉపాధ్యక్షులు సీ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రయివేటీకరిస్తుంటే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడం వల్ల తీవ్ర నష్టం జరుగుతున్నదని అన్నారు. ప్రజారవాణా పరిరక్షణ ప్రజల బాధ్యత అనీ, దాన్ని కార్మిక సంఘాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. టీఎస్‌ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రచార కార్యదర్శి పీ రవీందర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు కే గంగాధర్, కే బిక్షపతి, కే గీత, చంద్రప్రకాశ్, వీ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆటలు

కుప్పకూలి..!

- విశాఖలో భారత్ దారుణ ఓటమి
- బ్యాట్‌తో, బంతితో ఘోర వైఫల్యం
- స్టార్క్‌కు ఐదు వికెట్లు, మార్ష్ మెరుపులు



తీరంలో టీమ్ ఇండియా చేతులెత్తేసింది. ఎడమ చేతి వాటం పేసర్ మిచెల్ స్టార్క్ (5/53) దెబ్బకు 117 పరుగులకే కుప్పకూలారు. బ్యాటింగ్ పిచ్‌పై ఆసీస్ పేసర్ విజృంభణతో ఆతిథ్య జట్టు 26 ఓవర్లలోనే ఆలౌట్ కాగా.. స్వల్ప లక్ష్యాన్ని కంగారూలు ఊదేశారు. ఓపెనర్లే 11 ఓవర్లలో బాదేసి సిరీస్‌ను 1-1తో సమం చేశారు. వన్డే సిరీస్ నిర్ణయాత్మక పోరు బుధవారం చెన్నైలో జరుగనుంది.

నవతెలంగాణ-విశాఖపట్నం

మిచెల్ స్టార్క్ (5/53) ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు. బ్యాటింగ్ పిచ్‌పై భారత బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. సీన్ అబాట్ (3/23), నాథన్ ఎలిస్ (2/13) సైతం మెరవటంతో తొలుత భారత్ 117 పరుగులకే కుప్పకూలింది. అక్షర్ పటేల్ (29 నాటౌట్, 29 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (31, 35 బంతుల్లో 4 ఫోర్లు) భారత్‌కు గౌరవప్రద స్కోరు అందించారు. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (66 నాటౌట్, 36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు), ట్రావిశ్ హెడ్ (51 నాటౌట్, 30 బంతుల్లో 10 ఫోర్లు) అజేయ అర్థ సెంచరీలతో మెరవటంతో 11 ఓవర్లలోనే ఆస్ట్రేలియా లాంఛనం ముగించింది. మరో 234 బంతులు మిగిలి ఉండగానే 10 వికెట్ల తేడాతో భారత్‌పై ఘన విజయం సాధించింది. 37 ఓవర్లలో ముగిసిన వన్డే మ్యాచ్‌లో గెలుపొందిన ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఐదు వికెట్లతో విశాఖ వన్డేను ఏకపక్షం చేసిన ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

బ్యాటర్లు బోల్తా.. : టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా ఛేదనకు మొగ్గు చూపించింది. దీంతో భారత్ తొలుత బ్యాటింగ్‌కు వచ్చింది. విశాఖలో తిరుగులేని రికార్డున్న భారత్ ఫేవరేట్‌గా బరిలో నిలిచినా.. లెఫ్ట్ ఆర్మ్ సీమర్ మిచెల్ స్టార్క్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఎడమ చేతి వాటం పేసర్లను ఎదుర్కొవటంలో ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్న టీమ్ ఇండియా విశాఖలో మరోసారి ఆ బలహీనత బయటపెట్టుకుంది. ఇన్నింగ్స్ మూడో బంతికే యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (0)ను అవుట్ చేసిన స్టార్క్.. ఐదో ఓవర్లో కెప్టెన్ రోహిత్ శర్మ (13) కథ ముగించాడు. సూర్య కుమార్ యాదవ్ (0), కెఎల్ రాహుల్ (9)లను సైతం పది ఓవర్లలోపే అవుట్ చేసిన స్టార్క్ భారత్‌ను 5/49తో పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. విరాట్ కోహ్లి (31) సావధానంగా బ్యాటింగ్ చేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. హార్దిక్ పాండ్య (1) చేతులెత్తేయగా.. రవీంద్ర జడేజా (16) వాంఖడే ఫామ్ కొనసాగించలేదు. టెయిలెండర్లలో అక్షర్ పటేల్ (29 నాటౌట్) మరోసారి జట్టును ఆదుకున్నాడు. రెండు సిక్సర్లు, ఓ బౌండరీతో భారత్‌కు మూడంకెల స్కోరు అందించాడు. మహ్మద్ సిరాజ్ (0) వికెట్‌తో స్టార్క్ వన్డేల్లో ఏకంగా తొమ్మిదో సారి ఐదు వికెట్ల ప్రదర్శన పూర్తి చేశాడు. భారత ఇన్నింగ్స్‌లో నలుగురు బ్యాటర్లు సున్నా పరుగులకే వికెట్ కోల్పోయారు. 26 ఓవర్లలోనే భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆసీస్ బౌలర్లలో సీన్ అబాట్ (3/23), నాథన్ ఎలిస్ (2/13) సైతం రాణించారు.

ఓపెనర్లే కొట్టేశారు : 118 పరుగుల ఛేదనలో ఆసీస్‌కు భారత బౌలర్లు సవాల్ విసురుతారనే అంచనాలు కనిపించాయి. కానీ, పిచ్ నుంచి పేసర్లకు అదనపు సహకారం ఏమీ దక్కలేదు. దీంతో ఆసీస్ ఓపెనర్లు వీర విహారం చేశారు. ఓపెనర్లు రెండు ఎండ్‌ల నుంచి దంచి కొట్టారు. మిచెల్ మార్ష్ 28 బంతుల్లో అర్థ సెంచరీ చేయగా.. ట్రావిశ్ హెడ్ 29 బంతుల్లో అర్థ శతకం పూర్తి చేశాడు. తొలి వికెట్‌కు అజేయంగా 121 పరుగులు జోడించిన ఓపెనర్లు 11 ఓవర్లలోనే లాంఛనం ముగించారు. భారత బౌలర్లలో ఎవరూ ఆసీస్ ఓపెనర్లను ఇబ్బంది పెట్టలేకపోయారు. 100 ఓవర్ల మ్యాచ్ 37 ఓవర్లలోనే ముగియటంతో అభిమానులు సైతం తీవ్ర నిరాశకు లోనయ్యారు!.

స్కోరు వివరాలు :

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ (సి) స్మిత్ (బి) స్టార్క్ 13, గిల్ (సి) లబుషేన్ (బి) స్టార్క్ 0, విరాట్ కోహ్లి (ఎల్బీ) ఎలిస్ 31, సూర్యకుమార్ యాదవ్ (ఎల్బీ) స్టార్క్ 0, కెఎల్ రాహుల్ (ఎల్బీ) స్టార్క్ 9, హార్దిక్ పాండ్య (సి) స్మిత్ (బి) అబాట్ 1, రవీంద్ర జడేజా (సి) అలెక్స్ (బి) ఎలిస్ 16, అక్షర్ పటేల్ నాటౌట్ 29, కుల్దీప్ యాదవ్ (సి) హెడ్ (బి) అబాట్ 4, షమి (సి) అలెక్స్ (బి) అబాట్ 0, సిరాజ్ (బి) స్టార్క్ 0, ఎక్స్‌ట్రాలు : 14, మొత్తం : (26 ఓవర్లలో ఆలౌట్) 117.

వికెట్ల పతనం : 1-3, 2-32, 3-32, 4-48, 5-49, 6-71, 7-91, 8-103, 9-103, 10-117.

బౌలింగ్ : మిచెల్ స్టార్క్ 8-1-53-5, కామెరూన్ గ్రీన్ 5-0-20-0, సీన్ అబాట్ 6-0-23-3, నాథన్ ఎలిస్ 5-0-13-2, ఆడం జంపా 2-0-6-0.

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ : ట్రావిశ్ హెడ్ నాటౌట్ 51, మిచెల్ మార్ష్ నాటౌట్ 66, ఎక్స్‌ట్రాలు : 4, మొత్తం : (11 ఓవర్లలో) 121.

బౌలింగ్ : మహ్మద్ షమి 3-0-29-0, మహ్మద్ సిరాజ్ 3-0-37-0, అక్షర్ పటేల్ 3-0-25-0, హార్దిక్ పాండ్య 1-0-18-0, కుల్దీప్ యాదవ్ 1-0-12-0.

ప్రీ క్వార్టర్స్‌లో నిఖత్



న్యూఢిల్లీ : ఐబీఏ మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ దూసుకుపోతుంది. ఏకపక్ష విజయాలతో ప్రత్యర్థులపై తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తోంది. మహిళల 50 కేజీల విభాగంలో ఆదివారం జరిగిన రెండో రౌండ్ బౌట్‌లో నిఖత్ జరీన్ 5-0తో ఏకపక్ష విజయం నమోదు చేసింది. అల్జీరియ బాక్సర్ బౌలామ్ రౌమయిసను చిత్తు చేసిన నిఖత్ జరీన్ ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో ప్రీ క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకుంది. ఆఫ్రికా డిఫెండింగ్ చాంపియన్‌పై పదునైన పంచ్‌లు సంధించిన నిఖత్ జరీన్ ఐదుగురు న్యాయమూర్తుల ఏకగ్రీవ విజేతగా నిలిచింది. 29-27, 30-26, 29-27, 30-26, 29-27తో (5-0) ఐదుగురు జడ్జీలు నిఖత్ జరీన్‌కు తిరుగులేని ఆధిపత్యం కట్టబెట్టారు.

డబుల్స్ చాంప్ బోపన్న జోడీ



ఇండియన్‌వెల్స్ : 43 ఏండ్ల రోహన్ బోపన్న ఏటీపీ టోర్నీల చరిత్రలో ఓ రికార్డు సాధించాడు. ఏటీపీ మాస్టర్స్ 1000 టైటిల్ సాధించిన అత్యంత పెద్ద వయస్కుడిగా నిలిచాడు. ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో రోహన్ బోపన్న జోడీ ఏటీపీ 1000 ఇండియన్ వెల్స్ మాస్టర్స్ చాంపియన్‌గా అవతరించింది. టైటిల్ పోరులో 6-3, 2-6, 10-8తో ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్ భాగస్వామిగా రోహన్ బోపన్న ఈ ఘనత సాధించాడు. నెదర్లాండ్స్, గ్రేట్ బ్రిటన్ జోడీ వెస్లీ, నీల్ జంట ఫైనల్లో టైబ్రేకర్‌లో పోరాడి ఓటమి పాలైంది. బోపన్న కెరీర్‌లో ఇది ఐదో మాస్టర్స్ టైటిల్ కావటం విశేషం.

ఎ.ఆర్ రావుకు టెన్నిస్ టైటిల్




హైదరాబాద్: మాస్టర్ అథ్లెట్ ఎ.ఆర్ రావు టెన్నిస్‌లో సత్తా చాటుతున్నారు. 70 ఏండ్ల వయసులో వరుస టోర్నీల్లో పతకాలు సాధించారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 400కె ఐటీఎఫ్, నాసిక్‌లో జరిగిన 100కె ఐటిఎఫ్ టోర్నమెంట్లలో సూరిబాబు రాజు భాగస్వామిగా ఎ.ఆర్ రావు డబుల్స్‌లో టైటిల్స్ కొట్టారు. నాసిక్ ఐటిఎఫ్ పురుషుల 70 ప్లస్ విభాగం ఫైనల్లో 6-2, 4-6, 10-4తో డి.ఎస్ రామారావు, సుశీల్ గుజరాతీలపై గెలుపొందారు. వరుస టోర్నీల్లో పతకాలు సాధించిన ఎ.ఆర్ రావును నార్త్ జోన్ ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి, సూర్య టెన్నిస్ అకాడమీ క్రీడాకారులు సత్కరించారు.

ఎయిర్‌పోర్టు ఏమాయె..!

కొత్తగూడెం విమానాశ్రయం లేనట్టేనా..?

2008లో ఎయిర్‌పోర్టు సర్వే మొదలు

- కేంద్రం చుట్టూ రాష్ట్ర ప్రభుత్వం చక్కర్లు
- ఏదో ఒక అభ్యంతరం తెలుపుతున్న కేంద్రం
- కేంద్రం చెప్పినట్టు స్థలం మార్చినా నిరాకరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపంలో ఎయిర్‌పోర్టు కలగానే మిగిలింది. కేంద్రప్రభుత్వం చెప్పిన ప్రకారంగా స్థలం మార్చినా.. మోడీ సర్కారు మొండిగానే వ్యవహరిస్తోంది. 2015 నుంచి 2017 వరకు కాస్త సానుకూలంగా వ్యవహరించడంతో ఎయిర్‌పోర్టు కలనెరవేరినట్టేనని అందరూ భావించినా.. ఆతర్వాత అడుగు ముందుకు పడలేదు.

నవతెలంగాణ - ఖమ్మంప్రాంతీయప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక మెట్రోపాలిటిన్ నగరాల నుంచి జిల్లా ప్రధాన కార్యాలయాలకు ఎయిర్ కనెక్టివిటీని విస్తరించడంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం విమానాశ్రయం నిర్మించడానికి భూసేకరణ చేపట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపంలో విమానాశ్రయం ఏర్పాటు కోసం 2008 ఉంచి సర్వే మొదలైంది. కొత్తగూడెం పట్టణానికి సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయడానికి అధికారులు స్థలాన్ని ప్రతిపాదించారు. 2021న జనవరి 6న విమానాశ్రయ అధికారులు ప్రతిపాదిత భూమిని సందర్శించారు.

2015 నుంచి ప్రయత్నించినా.. ఫలితం శూన్యం

2015 నుంచి విమానాశ్రయ ఏర్పాటుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం మాత్రం దీని ఏర్పాటుపై స్పష్టత ఇవ్వడం లేదు. 2015 జనవరిలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు నాటి భారత పౌరవిమానయాన శాఖ మంత్రి అశోకగజపతిరాజును కలిసి కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు సహకరించాల్సిందిగా కోరారు. ఫిబ్రవరిలో స్థల తనిఖీ బృందాన్ని పంపనున్నట్టు పౌర విమానయాన మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఆగస్టులో కొత్తగూడెంకు 20కి.మీ దూరం పునుకుడు చెల్కలలో విమానాశ్రయం కోసం 1600 హెక్టార్ల స్థలాన్ని గుర్తించారు. 2016 సెప్టెంబర్‌లో విమానాశ్రయం ప్రాజెక్టు కోసం సైట్ క్లియరెన్స్ సిపార్సు చేశారు. మరో రెండు నెలలకు ఘజియాబాద్ గ్రీనిండియా కన్సల్టింగ్ ప్రయివేట్ లిమిటెడ్ 'వన్యప్రాణుల అభయారణ్యంలో సాధారణంగా ఎలాంటి అనుమతులు మంజూరు చేయబడవని స్పష్టం చేసింది. 2017 మార్చిలో కొత్తగూడెం-పాల్వంచ మధ్య సుమారు 1600 ఎకరాల్లో భూసేకరణపై విమానాశ్రయ అభివృద్ధి ఆధారపడి ఉందని పౌరవిమానయాన సంస్థ తెలపడంతో 2021లో విమానాశ్రయ అధికారులు కొత్తగూడెం- పాల్వంచ మధ్య ప్రతిపాదిత భూమిని సందర్శించారు.

2021లో ఆశలు... అంతలోనే ఆవిరి...

2021మార్చిలో విమానాశ్రయ అధికారులు ప్రతిపాదిత భూమిని సందర్శించడంతో ఆశలు చిగురించాయి. అదే ఏడాది ఆగస్టు నాటికి ఆరు దేశీయ విమానాశ్రయాలను ఏర్పాటు చేసే ప్రక్రియపై తెలంగాణ ప్రభుత్వం, భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థల మధ్య కీలక సమావేశం జరిగింది. ప్రతిపాదిత విమానాశ్రయాలలో 18 నుంచి 20 సిట్టింగ్ సామర్థ్యంతో మినీ విమానాల నిర్వహణకు అనుమతించాలని కేంద్రాన్ని అభ్యర్థించినా ఫలితం శూన్యమే అయింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విజ్ఞప్తులు వెళ్లడం తప్పితే కేంద్రం నుంచి స్పందన కరువైంది. నిబంధనలు అడ్డురాని విధంగా కొత్త స్థలం కోసం జిల్లా యంత్రాంగం సర్వే నిర్వహించింది. 2021 జనవరిలో గుడిపాడు వద్ద అనువైన స్థలాన్ని ఎంపిక చేసింది. మారుమూల ప్రాంతాలకు సైతం ఆకాశయాన సౌకర్యం కల్పించేందుకు కేంద్రం ఉడే దేశ్‌కి ఆమ్ నాగరిక్ (ఉడాన్) పథకాన్ని ప్రవేశపెట్టింది.

ఉడాన్‌లోనూ ఉత్తిదే..

ఉడాన్‌లో భాగంగా విమాన సౌకర్యం కల్పించేందుకు దేశవ్యాప్తంగా 948 కొత్త రూట్లను గుర్తించింది. వీటిలో 405 రూట్లలో ఇప్పటికే సర్వీసులు మొదలయ్యాయి. అయినప్పటికీ కొత్తగూడెం ఎయిర్‌పోర్టు ఊసులేకపోవడంతో ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఈ అంశాన్ని 2021లో పార్లమెంట్‌లో లేవనెత్తారు. దీనిపై కేంద్రం స్పందిస్తూ ఉడాన్‌లో కొత్తగూడెం విమానాశ్రయం లేదని స్పష్టం చేసింది. కొద్దిరోజుల క్రితం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాసిన లేఖలోనూ కొత్తగూడెంకు చోటు దక్కకపోవడం గమనార్హం.



కేంద్రం హామీలే తప్ప ఆచరణ లేదు

బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దఫదఫాలుగా ఎయిర్‌పోర్టుపై హామీలిస్తూ వస్తోంది. గిరిజన యూనివర్సిటీపైనా ఇలాంటి హామీనే ఇచ్చింది. ఇటు ఎయిర్‌పోర్టు, అటు గిరిజన యూనివర్శిటీల్లో ఏ ఒక్కహామీ నెరవేరలేదు. ఆశలు రేకెత్తించడం.. ఆపై నీరుగార్చడమే కేంద్రం తీరుగా మారింది.

మచ్చా వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, కొత్తగూడెం

మానవాళి విముక్తి కి మార్క్సిజమే దిక్సూచి

- మార్క్స్ విగ్రహాన్ని ఆవిష్కరించిన డాక్టర్ స్వామి అల్వాల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచంలో మానవాళి దోపిడీ విముక్తి కి ఏకైక పరిష్కారం మార్క్సిజం మాత్రమేనని ప్రముఖ అంబేద్కర్‌వాది ప్రజావైద్యులు డాక్టర్ స్వామి అల్వాల్ అపరాజిత్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని తిలక్ నగర్ సంజీవయ్య నగర్‌లో ప్రపంచ తత్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త కారల్ మార్క్స్ విగ్రహాన్ని శతాబ్ది భవన్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్మనీలోని ట్రయర్ పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో 1818 మే5న మార్క్స్ జన్మించారని చెప్పారు. 1848 లో కమ్యూనిస్టు ప్రణాళిక రాశారని తెలిపారు. దోపిడీ లేని సమసమాజ స్వాప్నికుడిగా ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. మనువాదులు ఆయన్ను విదేశీయుడంటూ విమర్శించటం విచారకరమన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ డాక్టర్ స్వామి అంబేద్కర్ శతాబ్ది భవనంలో తన సొంత ఖర్చులతో కారల్ మార్క్స్ విగ్రహం నెలకొల్పడం అభినందనీయమన్నారు.

దేశానికి బీజేపీ ప్రమాదకరం

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

- ప్రతిపక్షాలను ఈడీ, సీబీఐ, ఇన్ కంటాక్స్ సంస్థలతో బెదిరింపులు
- అకాలవర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి : సీపీఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశానికి ప్రమాదకారిగా మారిందని, దీని నియంత్రణకు ప్రతిపక్షాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమవర్థంతి సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లాలోని రాయనిగూడెం గ్రామంలో జరిగిన వర్థంతి సభ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు ఫెడరిలజాన్ని పూర్తిగా నాశనం చేయడానికి పూనుకుందని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రాల హక్కులను హరిస్తూ వాటిపై ఉక్కుపాదం మోపుతుందని ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేయలనే ఉద్దేశంతో వారిపై అవినీతి ఆరోపణలు రుద్దుతూ ఈడీ, సీబీఐ, ఇన్‌కంటాక్స్ సంస్థలతో కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి లేదా.. మరి అక్కడ ఎందుకు ఈడీ, సీబీఐ స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రాల ఫెడరల్ హక్కుల పరిరక్షణకు శక్తులన్ని ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అప్ నేతలపై కేంద్ర వైఖరి పట్ల ఇతర రాష్ట్రాల ప్రతిపక్ష ముఖ్యమంత్రులు స్పందించడం శుభపరిణామమన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో వేలు పెట్టడానికి కేంద్రం ప్రయత్నం చేస్తుందని, ఇందులో భాగంగానే అనేక సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి చేస్తుందన్నారు. లేకపోతే అప్పులు తెచ్చుకునే అవకాశం లేకుండా కేంద్రం కొర్రీలు పెడుతుందని ఆరోపించారు. తెలంగాణలో విద్యుత్ మీటర్లు పెట్టమని కేంద్రం ఒత్తిడి చేసినప్పటికీ సీఎం కేసీఆర్ దాన్ని అమలు చేయనని ఖరాఖండిగా చెప్పడం అభినందనీయమన్నారు. అసెంబ్లీలో పాస్ అయిన బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తొక్కి పెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిదని విమర్శించారు. రాష్ట్రంలో ఇటీవలే కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తెలంగాణలో టీఎస్‌పీఎస్సీ పేపరులీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తిరిగి వెంటనే పరీక్షలు నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామపంచాయతీ జేఏసీ చైర్మెన్‌గా పాలడుగు భాస్కర్

సలహాదారులుగా ఎమ్‌డీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శిగా యజ్ఞ సత్యనారాయణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామపంచాయతీ జేఏసీ చైర్మెన్‌గా పాలడుగు భాస్కర్(సీఐటీయూ), సలహాదారులుగా ఎమ్‌డీ యూసుఫ్ (ఏఐటీయూసీ), ప్రధాన కార్యదర్శిగా యజ్ఞ సత్యనారాయణ(బీఆర్ఎస్), కోశాధికారిగా సదానందం(బీఆర్ఎస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామపంచాయతీ యూనియన్లు, అసోసియేషన్ల సంయుక్త సమావేశం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, కారోబార్ల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఏర్పడింది. దశలవారీగా పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించింది. అనంతరం జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్లుగా పి.అరుణ్‌కుమార్(ఐఎఫ్‌టీయూ), జయచంద్ర(ఏఐటీయూసీ), కో-కన్వీనర్లుగా చాగంటి వెంకటయ్య(సీఐటీయూ), వెంకటరాజ్యం(ఏఐటీయూసీ), ఆర్కేనాయుడు(బీఆర్ఎస్), మధుసూదన్‌రెడ్డి (ఐఎఫ్‌టీయూ), పి.శివబాబు(ఐఎఫ్‌టీయూ), జేఏసీ సభ్యులుగా జి.పాండు, గణపతిరెడ్డి, పాలడుగు సుధాకర్, పి.వినోద్‌కుమార్, పి.యాదమ్మ(సీఐటీయూ), వడ్డేబోయిన వెంకటేశం, సాదుల శ్రీకాంత్, అశోక్, యాదగిరి(బీఆర్ఎస్), పి.మలయ్య యండీ యూసుఫ్, ఏ.రామచంద్రయ్య బి.దాస్, ఉస్మాన్(ఏఐటీయూసీ), వెంకట్రాములు, కో-ఆప్షన్(ఐఎఫ్‌టీయూ), స్వామి, యాదయ్య(ఐఎఫ్‌టీయూ) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్, యూసుఫ్, సత్యనారాయణ మాట్లాడుతూ..గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, వాటర్ వర్కర్స్, ఎలక్ట్రిషియన్లు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు ఐక్య ఉద్యమాలు చేయాలని నిర్ణయించామన్నారు.

జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నట్టుగానే పంచాయతీ కార్మికులకూ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారోబారు, బిల్‌కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలనీ, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. భవిష్యత్తు కార్యాచరణ డిమాండ్ల రూపకల్పన కోసం ఈ నెల 31న స్టీరింగ్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్ 11న భారీ రాష్ట్ర సదస్సు నిర్వహించి ఆందోళన కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలి

- డ్రగ్స్, గంజాయిని నిర్మూలిద్దాం.. యువత ప్రాణాలను కాపాడుకుందాం : డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 2కె రన్ జెండా ఊపి ప్రారంభించిన హైకోర్టు సీనియర్ అడ్వకేట్ విద్యాసాగర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశ స్వాతంత్ర్యం కోసం అతిచిన్న వయస్సులో ప్రాణాలర్పించిన వీర కిషోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో విద్యార్థి, యువత ముందుకెళ్లాలని హైకోర్టు సీనియర్ అడ్వకేట్ విద్యాసాగర్ అన్నారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీల అధ్వర్యంలో నిర్వహించనున్న భగత్‌సింగ్ స్మారక యువజనోత్సవాల సందర్భంగా ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో 'డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం, యువతను కాపాడుకుందాం' అంటూ ఎన్‌సీసీ గేట్ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు 2కే రన్ నిర్వహించారు. సీనియర్ అడ్వకేట్ విద్యాసాగర్ ఈ 2కే రన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత, విద్యార్థి డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు సేవించడంతో అనారోగ్యం బారిన పడుతున్నారని, చెడు వ్యసనాలకు బానిసలవుతారన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను, యువతను చైతన్యవంతం చేసేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కోరారు. భగత్‌సింగ్ ఆలోచనలు, ఆశయాల స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రోద్యమ వీరుల చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. నేడు సమాజంలో సామ్రాజ్యవాద దోపిడి మరో కోణంలో జరుగుతుందని, విద్యా, వైద్యం వంటి అంశాలు పేదలకు అందని ద్రాక్షలా మారుతున్నాయన్నారు. మతోన్మాదం పెచ్చరిల్లుతూ భారత చారిత్రక లౌకిక వారసత్వాన్ని దెబ్బతీస్తున్నదని తెలిపారు. అంటరానితనం, అసమానతలు తీవ్రమవుతున్నాయని, మహిళలు, చిన్నారులపై దాడులు పెరుగుతున్నాయని ఈ తరుణంలో వీటన్నింటిపై ఉద్యమించడమే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లకు మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగించడం సిగ్గుచేటన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయికి బానిసై విద్యార్థి, యువత చెడు వ్యసనాలబారిన పడుతున్నారని, వాటిని ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని, నిరంతర నిఘా పెట్టి యువత ప్రాణాలను కాపాడాలని కోరారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా, డ్రగ్స్ నిర్మూలన, అవినీతి అంతం కోసం, రాజ్యాంగ పరిరక్షణకు విద్యార్థి, యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా భగత్ సింగ్ వర్థంతి సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలను డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎండీ.జావెద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, అశోక్ రెడ్డి, నాయకులు రవినాయక్, శ్రీను, నాగేందర్, శ్రీమన్ స్టాలిన్, డీవైఎఫ్ఐ నాయకులు రవి, హస్మిబాబు, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పార్థసారథి, శ్రీనివాసరావు, ఎం.మహేందర్, జేకే శ్రీనివాస్, దశరథ్, టి.మహేందర్, కుమార్, విజయ్ కుమార్, పాషా, కిరణ్, వాణి, నర్సింగరావు పాల్గొన్నారు.

నిర్నిద్ర

ఒకానొక రోజు
పురాతన ఆకాశం నుండి
నవీన కాంతి కిరణాలు
నగరం మీద పడి వ్యర్థంగా గడిపేశాయ్

ఎవరు ఓడిపోయారో
తెలియడం లేదు
వీస్తున్న గాలి నుండి
సిమెంట్ వాసన
మరణించిన ఋతువుల నుండి
బూడిదైన జ్ఞాపకాలు

నగరంలో అక్కడక్కడ
తీసిపారేసిన అరటి తొక్కలా
మాంస శరీరాలతో రోడ్డు పక్క
నిద్రపోతున్న మనుషులు

హంతకులు తిరుగుతున్నారు
దొంగలు వెతుకుతున్నారు
వేడెక్కిన ఇంజన్లతో
ప్రయాణం చేసే వాహనాలు

ఇక్కడ
అగ్ని పర్వతాలు ఉండవు
అడవులు ఉండవు
వెలుగుతున్న వీధి గుండెల్లో
యథేచ్ఛగా మకాం వేసిన భయం
బంగాళాఖాతంలో
వేటకెళ్లిన మత్స్యకారుని వలలో
అలవికానన్ని చేపలు పట్టుబడ్డాయి

నొప్పులతో విలవిల లాడుతున్న స్త్రీకి
కంటి ముందు చీకటి పొడుగ్గా ఉంది
ఒక్కోసారి
కాలం పూలపొదల నీడ
ఇంకోసారి
దగ్ధం చేసే నిప్పుపొదల జాడ

- డాక్టర్ గోపాల్ సుంకర
9492638547

21న ఉగాది కవి సమ్మేళనం

తెలంగాణ సాహితీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21న కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాయంత్రం 5గం॥లకు నిర్వహించ నున్నారు. వివరాలకు 9490099083, 9393804472 నంబర్ల నందు సంప్రదించవచ్చు.

సాహితీ వార్తలు

డా॥ ఎన్. గోపికి భారతీయ భాషా పరిషద్ పురస్కారం

కోల్‌కతాలోని భారతీయ భాషా పరిషద్ తెలుగులో ప్రముఖ కవి డా॥ ఎన్. గోపికి ప్రతిష్టాత్మకమైన "కృతిత్వ సమగ్ర సమ్మాన్" పురస్కారాన్ని ప్రకటించింది. అవార్డు ప్రదానోత్సవం (అలంకరణ్ సమారోహ్) ఏప్రిల్ 8, 2023 సాయంత్రం 4 గం॥కు కోల్‌కతా లోని పరిషద్ సభాగారంలో జరగనున్నట్టు పరిషద్ అధ్యక్షురాలు డా॥ కుసుమ్ ఖేమాని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'కలుంకూరిగుట్ట'కు రజనీశ్రీ పురస్కారం

జాతీయ సాహిత్య పరిషత్ కరీంనగర్ జిల్లా శాఖ అందించే రజనీశ్రీ పురస్కారానికి చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన కె.వి. మేఘనాథ్ రెడ్డి రచించిన కలుంకూరిగుట్ట ఎంపికైనట్టు నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వచన కవితలకు ఆహ్వానం

తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వచన కవితలను ఆహ్వానిస్తున్నారు. ఇందులో త్వరలో ప్రారంభించబోయే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, కొత్తగా ఏర్పాటవుతున్న తెలంగాణ సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి అంశాలపై పోటీలను నిర్వహించనున్నారు. ఎంపికైన కవితలతో సంకలనం తీసుకురానున్నారు. ఆసక్తి కలిగిన కవులు, విద్యార్థులు ఈ మూడు అంశాలకు సంబంధించి లేదా ఏదైనా ఒకదాని గురించి 25 లైన్లకు మించకుండా రాసి ఈ నెల 31లోగా tsakademi.2017@gmail.com మెయిల్ ఐడీకి గాని, 9440233261 నంబరు వాట్సాప్‌కు గాని పంపవచ్చునని అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'దేశభక్తి'పై కథల పోటీ

వాసా ఫౌండేషన్ సాహితీ కిరణం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో డా॥ వాసా ప్రభావతి స్మారక కథల పోటీలు 'దేశభక్తి' అంశంపై నిర్వహిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.5000/-, రూ. 2500/- లతో పాటు రూ.1000/- ఐదు ప్రత్యేక బహుమతులు అందించనున్నారు. ఆసక్తి కలిగిన వారు కథ రాత ప్రతిలో ఎ4లో నాలుగు పేజీలు, డిటిపిలో మూడు పేజీలు మించకుండా ఏప్రిల్ 30 లోగా ఎడిటర్, సాహితీ కిరణం, ఇం.నెం. 11-13-154, రోడ్ నెం. 3, అలకాపురి, హైదరాబాద్ - 500102 చిరునామాకు పంపవచ్చు. లేదా వాట్సాప్ నెంబరు 9490751681 కు పంపవచ్చు.

జరగబోయేది

జరగబోయేది చెప్తావా నువ్వు?
రాబోయే పదేళ్లలో నీ భవిష్యత్తు
ఎలా ఉండబోతోందో చెప్పు

నా భవిష్యత్తు గురించి చెప్పకు
దాన్ని తెలుసుకోవడం
ఇష్టం లేదు నాకు

ఇక్కడ నది ఎకాయెకిన
మలుపు తిరగడం
సంతోషకరంగానే వుంది నాకు
అపరిశుభ్రమైన ఈ గది
పగులువారిన పాత అద్దం
కూడా బాగానే వున్నాయి

ఇక్కడ పచ్చని ఆకులు నాతో
దోబూచులాడి వదలిపోతాయి
భూమిలో, మాలో
యవ్వనం నిండి వుంది
భవిష్యత్కాలపు సమాచారంతో
జ్యోతిషపు లెక్కలతో
మా మీద వల విసరకు

భవిష్యత్తు చీకటిగా వుండనీ
ఫరవా లేదు

ఆంగ్లమూలం : అనీక్ చటర్జీ
అనువాదం : ఎలనాగ

నియంత

నియంత సమాజ సారధికాదు
సమాజ పీడకుడు హంతకుడు
కుర్చీలు సాధించామని మిడిసిపడినా
మట్టిలో కలిసిండు కానీ
మనసుల్లో నిలిచిపోలేదు
చరిత్రలో పేరుంది కానీ
చరిత్ర సృష్టించలేదు
సమాజ ప్రవాహ నిర్దేతా కాడు
ఆధిపత్య హింసకు కొత్త మార్గాలు శోధించి
తిరస్కార పురస్కారాలకు పాదులేస్తడు
చరిత్ర అద్దంలా నియంత అంతిమయాత్రను
గుర్తు చేస్తున్నా దాన్ని పట్టించుకోడు
తానే ఏకఛ్ఛత్రాధిపత్యంగా సమాజాన్ని
ఏలుతున్నాననుకుంటడు
నేనే మొదటివాణ్ణి
చివరివాణ్ణి కూడా నేనే అనుకుంటాడు
డప్పు కొట్టి దబాయిస్తడు
చరిత్రలో చీకటి మచ్చగా మిగిలిపోతడు
వెలుగంటే వాడికి భయం
ప్రజా చైతన్యమంటే లోలోపల మరీ భయం
పైకి లెక్కలేనట్లు నటిస్తడు
చరిత్ర తిరగరాసే కుంభకోణముద్రకు
ప్రామాణిక ముద్రవేస్తున్నాననుకుంటడు
కానీ వాడు వేసిన ముద్రలు
ప్రజల చైతన్య ప్రవాహంలో
జాడా జవాబు లేకుండా మునిగిపోతయి

- వల్లభాపురం జనార్దన, 9440163687

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తెలంగాణ సాహితీ ఉమెన్ ఫెస్ట్‌లో

ఉద్వేగపూరిత 'అంతరంగ ఆవిష్కరణ'

ఆమె హృదయం ద్రవిస్తే ఆనకట్టలు అడ్డుకట్ట వేయగలవా..? ఆమె అంతరంగం ఆవిష్కరిస్తే రాయి సైతం మంచులా కరగాల్సిందే కదా..! మనసు పొరలను చీల్చుకొచ్చే ఒక్కో అక్షరం ఒక్కొక్క నీటి బిందువై సముద్రాలనే సృష్టించగలదు. అందులో చెలరేగే అలల తాకిడికి వివక్ష కొట్టుకు పోవాల్సిందే. ఎన్ని అడ్డంకులను ఎదుర్కుంటేనో ఆమె ఆమెగా నిలబడింది. ఎన్ని ఆంక్షలను ఎదిరిస్తేనో ఆమె విజయపతాకాన్ని ఎగరవేసింది. వాటి వెనక దాగిన విస్ఫోటనాలను వినాలంటే గుండె దిటవు చేసుకోవాలి. ఈ వలపోతలను, కలపోతలను ఓ దగ్గరకు చేర్చింది తెలంగాణ సాహితి 'అంతరంగ ఆవిష్కరణ'. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భైరి ఇందిర ప్రాంగణంలో రచయిత్రుల కోసం ఏర్పాటు చేసిన అంతరంగ ఆవిష్కరణలో ఒక్కో హృదయం విప్పుతుంటే రోమాలు నిక్కబొడుచుకున్నాయి. ఇన్నేండ్లు లోలోపల దాచుకున్న బాధ ఒక్కసారిగా ఏరులై ప్రవహించింది. ప్రసిద్ధులైన కవయిత్రులు, రచయిత్రుల నుండి కొత్తగా రాస్తున్న కవయిత్రులందరూ వారి వారి నేపథ్యాలను, ఎదుర్కొన్న సవాళ్ళను వివరిస్తూ ఉద్వేగానికి గురయ్యారు. అందులోని కొన్ని నేటి దర్వాజాలో ఆవిష్కరించుకుందాం...



అంతరంగ ఆవిష్కరణలో సుమారు 54 మంది రచయిత్రులు, కవయిత్రులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు ఇటీవల కాలంలో మరణించిన ప్రముఖ రచయిత్రులు భైరి ఇందిర, ఆరుద్ర రామలక్ష్మి, కందాళ శోభారాణీలకు మహిళా ఫెస్ట్ నివాళులర్పించింది. అనంతరం రోజంతా ఐదు సెషన్లుగా సాగింది సభ. అంతరంగ ఆవిష్కరణ ప్రారంభ సభకు తెలంగాణ సాహితి రాష్ట్ర సహాయకార్యదర్శి సలీమ అధ్యక్షత వహించగా డా.సూర్యాధనంజయ్, ఆత్మీయ నిర్మల తమ అంతరంగాలను ఆవిష్కరిస్తూ కన్నీటి పర్యాంతమయ్యారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి ప్రసంగిస్తూ ప్రస్తుతం మన దేశంలో మహిళలను మళ్ళీ వంటింటికే పరిమితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనుసంస్కృతిని ముందుకు తీసుకొస్తున్నారు. వీటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం జరిగిన సెషన్‌కు తెలంగాణ సాహితి రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి యాకమ్మ అధ్యక్షత వహించగా సీనియర్ రచయిత్రులు తిరునగరి దేవకీ దేవి, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి అతిథులుగా పాల్గొన్నారు. ఈ సెషన్‌లో సుమారు 15 మంది రచయిత్రులు తమ అంతరంగాన్ని ఆవిష్కరించారు. తదుపరి తెలంగాణ సాహితి నాయకులు రూపరుక్మిణి అధ్యక్షతన జరిగిన సెషన్‌లో శిలాలోలిత, జూపాక సుభద్ర, కొప్పిసెట్టి ఝాన్సీలు అతిథులుగా హాజరయ్యారు. ఇందులో 12 మంది రచయిత్రులు తమ అంతరంగాలను ఆవిష్కరించారు. ఆ తర్వాత తెలంగాణ సాహితి రాష్ట్ర కమిటి సభ్యులు సునంద అధ్యక్షతన జరిగిన సెషన్‌లో డా. షహనాజ్‌బేగం, సమ్మెట ఉమాదేవి, జ్వలిత, సుమిత్ర ఆనంద్ అతిథులుగా హాజరుగాక మరో 14 మంది రచయిత్రులు, కవయిత్రులు తమ మనసులోని భావాలను పంచుకున్నారు. చివరగా తెలంగాణ సాహితి నగర ఉపాధ్యక్షులు మేరెడ్డి రేఖ అధ్యక్షతన జరిగిన సెషన్‌లో 12 మంది రచయిత్రులు తమ అంతరంగాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో పాల్గొన్న ప్రతి రచయిత్రికి తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారితో పాటు నగర నాయకులు ఏభూషి నరసింహ, రామకృష్ణ చంద్రమౌళి, శరత్ సుదర్శి జ్ఞాపికతో పాటు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.

ఒక్కొక్కరిదీ ఒక్కో గాధ

వాస్తవానికి ఈ భూమిపై పుట్టిన ప్రతి మహిళ జీవితం ఓ ప్రత్యేకమైన చరిత్రను చాటిచెబుతుంది. అందులోనూ ఆమె అట్టడుగు వర్గానికి చెందిన మహిళైతే. ఆ జీవితం మరింత కఠినం. అడవులు, కొండలు, కోనలు దాటుకుంటూ తమ కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకునేందుకు అలవికాని పోరాటాలు చేసింది ఒకరైతే... అంటరాని తనాన్నే కాదు మరణాన్ని సైతం జయించించిన ఘనత మరికొందరిది. ఆడపిల్ల పుడితే అరిష్టమనో, ఆర్థికభారమనో కడుపులపోనే కడతేర్చాలని చూసే చూపుల కత్తులను దాటుకుని బతికి బట్టకట్టినవారు ఉన్నారు. ఆడతనాన్ని, అమ్మ తనాన్ని ప్రశ్నిస్తూ ఎగతాళి చేసినా భరించి తమ చరిత్రను తాము లిఖించుకున్న స్త్రీ మూర్తులున్నారు. పుట్టింది ఏ వర్గమైనా స్త్రీగా, ద్వితియ శ్రేణి పౌరురాలిగా అనుభవించిన బాధలను, ఎదుర్కొన్న సమస్యలను, తమ జీవితాలను తామే ఆవిష్కరించుకోవడం ఓ ప్రత్యేకం.

సమాజ మార్పు కోసం రాస్తున్నారు

సమస్యలు వేరైనా, కన్నీటి గాథలు వేరైనా, అనుభవించిన బాధలు వేరైనా అందరిలో ఓ సారుప్యత ఉంది. అదే సాహిత్యం. అదే అందరినీ ఓ దగ్గరకు గుదిగుచ్చింది. చదివారు... విరివిగా చదివారు.. చదువుతూనే ఉన్నారు. రాసారు... రాస్తూనే ఉన్నారు. రాస్తారు కూడా. వివక్షలేని సమాజం వచ్చే వరకు రాస్తూనే ఉంటారు. సమస్యలని ఎదుర్కోడానికి, సమాజంలో తమని తాముగా నిలబెట్టుకోవడానికి సాహిత్యాన్ని దన్నుగా చేసుకున్నారు. చదువుతూ, రాస్తూ తమ సమస్యలను మరిచారు. సమాజంలో తనలాగే ఇతర స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏనాడో అన్వేషణ మొదలుపెట్టారు. తమ ప్రతి అక్షరాన్ని సమాజ మార్పు కోసం నిలబెడుతున్నారు.

- సలీమ

ఓ సామూహిక దుఖం



ఈ అంతరంగ ఆవిష్కరణ కార్యక్రమం చూస్తుంటే స్త్రీలకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేసినట్టుగా ఉంది. కొంత మంది ఇప్పటి వరకు ముడుచుకుపోయి ఉన్నారు. కొందరు భయంతో ఉన్నారు. వారంతా ఇప్పుడు మనసు విప్పి మాట్లాడినట్టు అనిపించింది. ఎదుర్కొంటున్న సమస్యలు వేరైనా ఓ సామూహిక దుఖం అందరిలో కనిపించింది. ఒక్కొక్కరిది ఒక్కో దుఖం. నాకు యాకుబ్ పరిచయమయ్యే నాటికి ముస్లిం అని తెలియదు. ఏ కులం అయితే ఏంటి ఏ మతం అయితే ఏంటి ఆయన మనిషి. నాకు నచ్చిన మనిషి కాబట్టి పెండ్లి చేసుకున్నాను. మాకు ఇద్దరు అబ్బాయిలు. సమాజంలో మనుషులు మనుషులుగా ఉంటే సమాజంలో మార్పు దానంతట అదే వస్తుంది అని నా నమ్మకం.

- శిలాలోలిత

గాయాలు పచ్చిగానే ఉన్నాయి



తండా నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రావడాని ఎన్నో సంఘర్షణలు పడ్డాను. నేను ఇంట్లో తొమ్మిదో దాన్ని. మా అమ్మ నేను పుట్టిన తర్వాత చాలా ఏడ్చేదంట. మళ్ళీ ఆడపిల్లనే పుట్టిందని నన్ను చంపి పాతి పెట్టాలని అనుకున్నారంట. అది కూడా మా అమ్మనే చెప్పింది. అయితే ఈ విషయం నాన్నకు తెలిసి నన్ను చంపనీయలేదు. అలా నేను బతికి బట్ట కట్టి మీ ముందు ఇలా నిలబడగలిగాను. మా నాన్న నా ఐదేండ్లపుడు చనిపోయాడు. తర్వాత మా అందర్ని మా అమ్మనే పెంచి పెద్ద చేసింది. మంది సూటి పోటి మాటలు భరించింది. ఆడపిల్లలు చదువుకోవడం ఏంటి, బయటకు వెళ్లడం ఏంటి అని అందరూ అనేవారు. అందరికంటే ప్రత్యేకంగా ఉండాలి, ఏదో చేయాలి అనే తపన మాత్రం నాలోనో ఉండేది. మొత్తానికి పై చదువులకు వెళ్ళాను. కానీ భాష సమస్య. లంబడోళ్ళ పిల్ల అని ఎగతాళి చేశారు. ఇలా ఎన్నో గాయాలు ఉన్నాయి. ఆ గాయలు ఇప్పటికీ పచ్చిపిచ్చిగానే ఉన్నాయి. అవన్నీ నన్ను ఏం చేయలేదు. అక్కడే ఆగిపోలేదు. కాబట్టే ఈ స్థాయికి రాగలిగాను.

- డా.సూర్యధనంజయ్

గిరిజన జీవితాలను దగ్గరగా చూశాను



నా చిన్ననాట ఇంట్లో మంచి సాహిత్య వాతావరణం ఉండేది. అమ్మానాన్న మా మేనమామలు బోలెడన్ని పత్రికలు, నవలలు తెచ్చే వాళ్ళు. రచనలు చదువుతూ ఆనందించడమే తప్ప రచయితల మీద దృష్టి ఉండేది కాదు. తర్వాత కాలంలో అనారోగ్యం కారణంగా రెండు సంవత్సరాలు స్కూలుకు వెళ్ళలేదు. అప్పుడు సాహిత్యం బాగా చదివాను. పై చదువులు చదువుకుని ఉద్యోగం వచ్చిన తర్వాత గిరిజన జీవితాలు దగ్గరగా చూశాను. అందుకే నా రచనల్లో వారి జీవితాలే ఎక్కువగా కనిపిస్తాయి. పిల్లల కోసం పుస్తకాలు ముద్రించాను. ఉపాధ్యాయినిగా పిల్లలతో గడిపిన క్షణాలు ఎంతో ఆనందంగా గడిచిపోయాయి.

- సమ్మెట ఉమాదేవి

ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది



మహిళా సాధికారతను నేను నా చిన్నతనంలో మా అమ్మలోనే చూశాను. అమ్మ పెద్దగా చదువుకోలేదు. దాంతో మమ్మల్ని బాగా చదివించాలని కష్టపడింది. అమ్మ స్పూర్తితోనే 'అనాచ్ఛాదిత' నవల రాశాను. దానికి మంచి పేరు వచ్చింది. మా అమ్మాయి డాక్టర్‌గా ఉండి బాగా సంపాదిస్తూ తన భర్త నుండి సమస్యలు భరించింది. చివరకు విడాకులు తీసుకుంది. తన జీవితాధారంగానే వినోభాభాస అనే మరో నవల రాశాను. ఆడపిల్ల చదువుకూ, మగవారి ఆధిపత్యానికి సంబంధం లేదని మా అమ్మాయిని చూసిన తర్వాతనే తెలిసింది.

- ఝాన్సీ కొప్పిసెట్టి

నిత్య సంఘర్షణ



మహిళలు రాయడమే పెద్ద పోరాటం. ఇంటి గడప దాటుకొని బయట సమాజంలో నిలబడడం నిత్య సంఘర్షణ. ఏడో తరగతిలోనే పెండ్లి ప్రయత్నాలు మొదలు పెట్టినా అమ్మను చూసి ఎనిమిదో తరగతిలో విజ్జమ్మ పెళ్ళి పేరుతో రాసిన కథ మొదటి రచన. పదో తరగతిలో పెళ్ళి అంటే బాల్య వివాహంతోనే లెక్క. ఆ దశ నుండి స్త్రీ వాదం వైపు కొనసాగడం ఒక సుదీర్ఘ ప్రయాణం. ఈ దశలో కూడా మహిళలు ఏం రాస్తున్నారు, అసలు ఏం కోరుకుంటున్నారు అనే ప్రశ్నలు ఎదురైతున్నాయంటే నిజంగా మహిళలకు ఏం కావాలో ఈ సమాజానికి నిజంగా అర్థం కావట్లేదు అనుకోవాలా..? వివక్ష లేని, ఎటువంటి హింసలేని గౌరవ ప్రధమైన జీవితాన్ని నేటి మహిళలు కోరుకుంటున్నారు. స్త్రీలంతా ఐక్యంగా నిలబడటానికి ప్రయత్నిస్తున్నారు.

- జ్వలిత

నన్ను నేను మలుచుకుంటూ...



మా నాన్న చదువుకోలేదు. అమ్మ ఎనిమిదో తరగతి వరకు చదువుకుంది. పదో తరగతి తర్వాత వేసవి సెలవల్లో ఓ కవిత రాశాను. అది కవిత అని అప్పట్లో నాకు తెలియదు. అప్పటి నుండి ఇప్పటి వరకు రాయడంలో నాకు ఎవరి గైడెన్స్ లేదు. ఎవరి సహకారం లేదు. అలాంటి సమయంలో గుంటూరు శేషేంద్ర శర్మ కవిత్వ చదివి నాకేం అనిపించిందో ఓ వ్యాసం రాసుకున్నాను. ఆయన అది ఆయన పుస్తకంలో వేసుకున్నారు. అది నాకు చాలా ప్రోత్సాహంగా అనిపించింది. తర్వాత చదువుకుని ఉపాధ్యాయురాలిగా పని చేశాను. పిల్లలతో గడిపాను, వాళ్ళకు ఏం కావాలో తెలుసుకున్నాను. కాబట్టి బాలసాహిత్యం ఎక్కువగా రాశాను. అనేక పత్రికల్లో వ్యాసాలు రాశాను. నన్ను నేను మలుచుకుంటూ, ప్రోత్సహించుకుంటూ నా సాహిత్యాన్ని కొనసాగించాను.

- రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి

ఒంటరిగానే కష్టపడ్డాను



అంతరంగాన్ని తలచుకున్నప్పుడల్లా మిగిలేది కన్నీరే. అయితే వాటి వెనక కొన్ని కావ్యాలు ఉద్భవిస్తున్నాయి. మహబూబ్‌నగర్‌లో పుట్టి పెరిగాను. చిన్నప్పటి నుండి వివక్ష. మాది జమిందారి కుటుంబం. దాంతో ఆడపిల్లల్ని బయటకు పంపించే వారు కాదు. మా నాన్న తెలుగు పండితుడు. ప్రతి పుస్తకం, పత్రికలు మా ఇంటికి వచ్చేవి. వాటన్నింటినీ చదువుతూ చిన్నతనంలోనే కవిత్వం రాయడం మొదలుపెట్టాను. అయితే అప్పట్లో ఆడపిల్లకు చిన్నప్పుడే పెళ్ళి చేసి పంపించేవారు. కానీ నేను పెద్దమనిషిని కాలేదు. దాంతో కాలేజీకి వెళ్ళి చదువుకున్నాను. ఏవో ఇంజక్షన్లు చేసిన తర్వాత పెద్దమనిషిని అయ్యాను. పెండ్లి చేసిన తర్వాత అత్తగారింట్లో కట్నం కోసం చంపాలనుకున్నారు. కోట్లు డబ్బులు ఉన్నా మా నాన్న ఆడపిల్లల కోసం ఖర్చు చేసేవాడు కాదు. నా కాళ్ళపై నేను బతకాలని టీచర్ ఉద్యోగంలో చేరాను. ఇలా ఎన్నో కష్టాలు భరించి ఈ స్థాయికి వచ్చాను.

- లక్కరాజు నిర్మల

కష్టాన్ని ఇష్టంగా భరించాను



మా బాపుది హుజూరాబాద్. మా అమ్మ అక్కడ ఉండలేక తల్లిగారి ఊరైన హన్మకొండకు వచ్చింది. మా స్కూలు ఫీజు కట్టడానికి కూడా నాన్న దగ్గర డబ్బులు ఉండేవి కాదు. స్కూల్లో బతిమలాడుకొని చదువుకునే వాళ్ళం. కాలేజీకి వచ్చిన తర్వాత సాయంత్రం ట్యూషన్లు చెప్పి ఆ డబ్బుతో చదువుకున్నాను. పీయూసీకి వెళ్ళే సరికి భాష సమస్య అయింది. దాంతో ఫేలయ్యాను. సప్లిమెంటరీ చదివి పాసయ్యాను. అప్పుడే తెలంగాణ ఉద్యమం వచ్చింది. అందులో మమేకమై పని చేశా. అయినా చదువును నిర్లక్ష్యం చేయలేదు. పై చదువులు చదివి ఉద్యోగం సంపా దించుకున్నాను. నాతో పాటు ఉద్యోగం చేసే అభ్యుదయవాది శంకరయ్యతో పరిచయమై పెండ్లి చేసుకున్నాను. అప్పుడే సమస్యలు మొదలయ్యాయి. ఆయన ఎప్పుడూ ప్రజాసేవలోనే ఉండేవారు. ఆయనన్నా, అభ్యుదయమన్నా ఇష్టం కాబట్టి కష్టాన్ని కూడా ఇష్టంగా భరించాను.

- తిరునగరి దేవకీ దేవి

అత్తగారి ప్రోత్సాహంతో...



నేను కర్నాటక మ్యూజిక్ నేర్చుకున్నాను. పెండ్లి తర్వాత నా గొంతు పోయింది. మాట కూడా పడిపోయింది. మా అత్తయ్య అమ్మ స్థానంలో ఉండి నన్ను చూసుకున్నారు. మళ్ళీ నన్ను మామూలు మనిషిని చేశారు. అయితే ఒకరి కూతురుగానో, భార్యగానో, తల్లిగానో ఉండిపోవాలనే మనస్తత్వం కాదు నాది. మా అత్తగారు ప్రోత్సహించి సాహిత్యం నీ చేతుల్లో ఉంది కదా దాన్ని కొనసాగించు అన్నారు. అలా మూడు కథా సపుటాలు, ఐదు నవలలు రాశాను. ఎన్నో సమీక్షలు చేశాను. 12 పుస్తకాలు తెలుగు నుండి ఇంగ్లీషులోకి అనువాదం చేశాను. ఎన్ని చేసినా ఇంకా ఏదో చేయాలని ఉంటుంది.

- శైలజ మిత్ర

కనిపించని సాహిత్యం పరిచయం చేయాలని



నేను ఇంట్లో పదకొండే సంతానం. అప్పటికే అమ్మ పది మందిని కన్నది. నన్ను కడుపులోనే చంపాలని పసరు తాగింది. అయినా పోలేదు. కానీ చాలా వీక్‌గా పుట్టాను. ఇంట్లో శ్రమ తప్ప చదువు అనే మాట లేని మాదిగ కుటుంబం మాది. నాకు మాత్రం చదువుకుంటే ఉద్యోగం చేసి పేదోళ్ళకు సాయం చేయొచ్చు అనే ఆలోచన ఉండేది. మొదట్లో సైంటిస్టు కావాలనుకున్నాను. తర్వాత డాక్టర్ కావాలనుకున్నాను. చివరకు సెక్రటేరియట్‌లో జాబ్ వచ్చింది. విద్యార్థి దశలో ఉద్యమంలో పాల్గొన్నాను. విపరీతంగా చదవడం కూడా అప్పుడే మొదలుపెట్టాను. శ్రమ చేసే వారి సాహిత్యం నాకు అందులో దొరకలేదు. అందులో కనిపించని సాహిత్యాన్ని పరిచయం చేయాలనే ఆలోచనతో నేను రాయడం మొదలుపెట్టాను.

- జూపాక సుభద్ర

అవకాశాలు పెరిగాయి



సంప్రదాయ ముస్లిం కుటుంబంలో పుట్టినా మా ఇంట్లో అందరూ చదువుకున్న వారే కావడంతో నేనూ చదువుకోగలిగాను. చిన్నప్పటి నుండి పుస్తకాలంటే ఇష్టం. ఎక్కడికి వెళ్ళినా పుస్తకాల కోసం వెదుక్కుంటూ ఉండేదాన్ని. 1981లో నా మొదటి కథ 'త్యాగం' అచ్చయింది. అప్పటి నుండి అనేక కథలు రాశాను. పుస్తకాలు, నవల ప్రచురించాను. కొన్ని అనువాద కథలు కూడా ఉన్నాయి. అయితే 40 ఏండ్ల కిందట నేను రాసిన పరిస్థితులు వేరు. ఇప్పటి పరిస్థితి వేరు. అప్పట్లో స్త్రీలు ఇంతగా రాయడం లేదు. అప్పట్లో స్త్రీల జీవితాలు కూడా వేరుగా ఉండేవి. ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. అవకాశాలు పెరిగాయి. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.

- షహనాజ్ బేగం





హాని చేయని కొయ్యబొమ్మలు

ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలలో దసరా, సంక్రాంతి పండుగలకు బొమ్మల కొలువులు పెట్టి పేరంటాలు చేసేవారు. ఈ నాటికీ కొంతమంది వాటిని పాటిస్తున్నప్పటికీ ఈ స్పీడు యుగంలో ఎన్నో కనుమరుగై పోయాయి. చిన్నతనంలో చెక్క బొమ్మలకు పెళ్ళిళ్ళు చేయటం వంటి ఆటలు ఆడుకొని ఆడపిల్లలు ఒక తరం వారు ఉండరు. గ్రామ గ్రామానా జరిగే తిరునాళ్ళలో ఎన్నో కొయ్య బొమ్మలు దొరికేవి. తలమీద తడితే తల ఊపే ఆడవాళ్ళ బొమ్మలు దాదాపు అందరిళ్ళలో ఉండేవి. లక్కపిడతలు చెక్కతో చేసినవే ఉండేవి. ఆడపిల్లలు ఎక్కువగా బొమ్మల పెళ్ళిళ్ళు వంట సామాగ్రితోనే ఆటలు ఆడుకునేవారు. రోలు, రోకలి, తిరగలి గిన్నెలు, గరిటలు, బకెట్లు, చెంబులు వంటివన్నీ చెక్కతో చేసినవే మా ఇంట్లో ఉన్నాయి. ఈనాటి పిల్లలకివి అందడం లేదు. విష రసాయనాలతో తయారయ్యే ఈ నాటి చైనా బొమ్మలు పిల్లలకు హాని చేస్తున్నాయి. పాత తరపు కొయ్య బొమ్మలే పిల్లలకు హాని చేయని చక్కని బొమ్మలు.

కొండపల్లి కొయ్య బొమ్మలకు ప్రసిద్ధి. నిర్మల్‌లో సైతం పెయింటింగులతో పాటు కొయ్యబొమ్మల్ని చేస్తారు. ఈ కొయ్య బొమ్మలకు నాలుగు వందల ఏళ్ళ చరిత్ర ఉన్నది. రాజస్థాన్ నుంచి పదహారో శతాబ్దంలో వలస వచ్చిన ఆర్య క్షత్రియులనే కళాకారులు ఈ బొమ్మలను తయారు చేస్తూ జీవనం గడుపుకున్నారు. అన్నీ చేతివృత్తులకు వచ్చిన ఇబ్బందులే ఈ బొమ్మల కళాకారులకూ వచ్చి పనులు దొరకడం లేదు. కృత్రిమమైన ప్లాస్టిక్ బొమ్మలు మార్కెట్లోకి రావడంతో కొయ్యబొమ్మలకు ఆదరణ లేదు. అందువల్ల మనమే ఇళ్ళను అలంకరించుకోవడానికి కొయ్య బొమ్మల్ని వాడదాం. దీనికి కొద్దిగా కార్పెంటర్స్ సహాయం అవసరం. ఇంట్లో ఉన్న పనికి రాని చెక్కల నుంచి ఒక పులి బొమ్మను ముందుగా చెక్కమీద పులి ఆకారంలో పెన్సిల్ తో గీయాలి. ఈ గీసిన ఆకారంలో కత్తిరించడానికి కార్పెంటర్ సహాయం కావాలి. తర్వాత చెక్కమీద రంగులు వేసుకోవాలి. పిల్లలకు హాని చేయని రంగుల్ని వాడుకోవాలి. పిల్లలు నోట్లో పెట్టుకున్నా ఇబ్బంది ఉండదు. పులి కన్నును చక్కగా కనిపించేలా వేసుకుంటే బాగుంటుంది. ఇలా ఏనుగు సింహం, ఒంటె వంటి జంతువులను తయారు చేసుకోవచ్చు.



బొమ్మలకు ఉయ్యాలలు, డైనింగ్ టేబుళ్ళు, మంచాలు, డ్రెస్సింగ్ టేబుళ్ళు తయారు చేయబడుతున్నాయి. మనమీరోజు మంచం తయారు చేద్దామా! మంచమంటే డబుల్ కాట్ బెడ్ లాంటిది చేద్దాం. నవారు మంచం లాంటివి కూడా చేయవచ్చు కానీ మొదట కట్టెతో చేద్దాం. దీనికి గాను దీర్ఘ చతురస్రాకారంలో ఒక పలుచని చెక్కముక్కను తీసుకోవాలి. కాళ్ళు పెట్టటానికి నాలుగు చెక్క ముక్కల్ని తీసుకోవాలి. కరెంటు పని చేసేవాళ్ళ దగ్గర స్క్రూలు వేసేటప్పుడు గోడ లోపలకు కొట్టడానికి వేలెడంత చెక్కముక్కలు ఒకే ఆకారంలో ఉంటాయి. నేను వాటిని సేకరించి మంచానికి కాళ్ళుగా వాడుకున్నాను. ఇంట్లో ఏదో రిపేర్లు ఇరుగుతున్నపుడు చెక్క ముక్కలు వస్తాయి. MDF కంపెనీ వారు మోడల్‌గా చూపించడానికి దీర్ఘచతురస్రాకార ముక్కల్ని ఇచ్చారు. నేను ఆ చెక్కను మంచానికి వేసే చెక్కగా వాడుకున్నాను. తల వైపు పెట్టే హెడ్ బోర్డు కోసం అట్ట ముక్కను పెట్టాను. ఒక అట్టముక్కను డిజైన్‌గా కత్తిరించి మంచం తల వైపు అమర్చాను. దీనికి వార్నిష్ రంగును పూస్తే అందంగా తయారయింది. చెట్టు ఎండు పుల్లలతో నులక మంచం కూడా చేసుకోవచ్చు.

మా ఇంట్లో మొన్ననే వేపచెట్టును కొట్టేసినపుడు దాని కాండం పలకలను కోయించి దాచి పెట్టుకున్నాను. పలుచని చెక్కలుగా కోయించి వాటితో బొమ్మలు చేస్తున్నాను. అలాగే పాత ఇళ్ళకు మొగురాలు అని ఉంటాయి. ఇంకా కొన్ని ఇళ్ళకు డిజైనులో ఉన్న చెక్కలు ఉంటాయి. పాత ఇళ్ళను కూల్చేసినపుడు ఇలాంటి వాటిని దాచుకుని ఏదైనా బొమ్మలో ఉపయోగించుకుంటే జ్ఞాపకంగా ఉంటాయి. చెక్క మొద్దు పలకలను కేవలం వార్నీష్ వేసి టీపాయ్ మీద అలంకరించుకోవచ్చు. దేవాలయాలలో నంది, సింహం, ఎలుక వంటి వాహనాలను చెక్కతోనే చేస్తారు. ఈ మధ్య కాలంలో శిల్పారామంలో గమనిస్తే ఎన్నో చెక్క ఆట వస్తువులు, కొయ్య బొమ్మలు కనిపిస్తున్నాయి. ఆవకాయల వంటి పచ్చళ్ళలో పూర్వకాలం చెక్క స్పూన్లనే వాడేవారు. ఇప్పుడు కొన్ని డిజైనర్ పీస్‌లు కూడా దొరుకుతున్నాయి.



బొమ్మల కళాకారులు తెల్ల పొణికి అనే చెట్టు కాండాన్ని బొమ్మల తయారీలో వాడతారు. వారు దశావతారులు, రామాయణ ఘట్టాలు, మహా భారత దృశ్యాలు, భగవద్గీతను బోధించే దృశ్యం లాంటి ఎన్నో అందమైన బొమ్మలను సంఘటనల ఆధారంగా రూపొందిస్తారు . ఇలాంటి బొమ్మలనే మహిళలు తమ బొమ్మల కొలువుల్లో పెట్టుకుంటారు. ఒక్కో లైనులో ఒక్కో ఘట్టానికి సంబంధించిన బొమ్మయి పెడతారు. చిన్నతనంలో మా అమ్మ దసరా పండుగకు పెట్టేది. ఇప్పుడు నేను పెడుతున్నాను కానీ హాస్పిటల్ వేస్ట్‌తో తయారైన బొమ్మలు పెడతాను. బస్సులు రారీలు లాంటి మోడ్రన్ రవాణా వాహనాలు చేసుకోవచ్చు. జెసిబిని చేద్దాం. తలుపులు కిటికీలు చేసేటప్పుడు మిగిలిన చిన్న చిన్న చెక్కముక్కలతో ఈ జెసిబిని రూపొందించాను చూడండి ఎలా ఉన్నదో.

చక్రాలతో నడిచే కుందేలను చేద్దామా! దీని కోసం కాస్త కార్పెంటర్ సహాయం తీసుకోవాల్సి వస్తుంది. చెద పురుగులు తినేయడంతో గత నెలలో మా ఇంటి ప్రధాన ద్వారం మరల చేయించుకోవాల్సి వచ్చింది. అప్పుడు మిగిలిన ముక్కల్ని ఇలా కుందేలుగా ముర్చాలనుకున్నాను. అందుకే కార్పెంటర్‌కు నా ఐడియా వివరిస్తే కొద్దిగా ఆకారంలో కత్తిరించి ఇచ్చాడు. నేను వార్నిష్ వేశాను. శాండ్ పేపర్‌తో రుద్దటం, వార్నిష్ వేయటం చిన్న ముక్కల్ని రంపంతో కోయటం లాంటి పనులన్నీ కార్పెంటర్‌ని పక్కనుంచుకుని చేశాను. చిన్నప్పుడు మా రైస్ మిల్ కట్టేటపుడు మిగిలిన ముక్కలతో మా అన్నయ్య పెద్ద ఓడను తయారు చేశాడు. అది మా రైస్ మిల్లు అద్దాల షెల్పులో ఉండేది. ఆ ఓడ మీద వరసగా విమానాలను పెట్టాడు. నాకప్పటికి విమానాలను మోసేంత పెద్దది ఓడ అని తెలియదు. కొయ్య బొమ్మలు చేసుకుందాం ఆ కళాకారులను ఆదరిద్దాం.

- డా।। కందేపి రాణీప్రసాద్







పాదాల పగుళ్ళకు...

వేసవిలో చాలా మందికి పాదాలు పగిలిపోతుంటాయి. ఫలితంగా ఓపెన్ టోడ్ బూట్లు, చెప్పులు ధరించడానికి ఇబ్బంది పడుతారు. అయితే పగిలిన మడమలను నివారించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ముఖ్యంగా వంటింటి చిట్కాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం..



మాయిశ్చరైజ్ చేయాలి : మడమల పగుళ్లకు ప్రధాన కారణం పొడి చర్మం. అందుకే పాదాలను క్రమం తప్పకుండా మాయిశ్చరైజ్ చేయాలి. పడుకునే ముందు మడమలు, పాదాలకు క్రీమ్ లేదా పెట్రోలియం జెల్లీ వంటి క్రీమ్స్ అప్లై చేయాలి. ఇది తేమను లాక్ చేయడంలో సహాయపడుతుంది. మడమలు పొడిగా, పగుళ్ల రాకుండా చేస్తుంది.

పుష్కలంగా నీరు తాగాలి : డీహైడ్రేషన్ వల్ల చర్మం పొడిబారుతుంది. ఇది మడమల పగుళ్లకు దారితీస్తుంది. అందువల్ల, మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి పుష్కలంగా నీరు తాగటం చాలా అవసరం.


సౌకర్యవంతమైన బూట్లు ధరించాలి : అసౌకర్యమైన బూట్లు ధరించడం వల్ల మడమల మీద ఒత్తిడి ఉంటుంది. దీని వల్ల పగుళ్ల ఏర్పడతాయి. అందువల్ల సౌకర్యవంతమైన బూట్లు ధరించడం చాలా అవసరం. చాలా బిగుతుగా ఉన్న లేదా హైహీల్స్ ఉన్న బూట్లు వేసుకోవడం మానుకోవాలి. అవి మీ మడమల మీద ఒత్తిడిని కలిగిస్తాయి.

చెప్పులు లేకుండా నడవొద్దు : పాదరక్షలు లేకుండా నడవడం వల్ల పాదాలు ధూళి, బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇది ఇన్ఫెక్షన్లు, పొడి చర్మానికి దారితీస్తుంది. అందుకే సాధ్యమైనప్పుడల్లా సాక్స్ లేదా బూట్లు ధరించడం చాలా అవసరం. ముఖ్యంగా స్విమ్మింగ్ పూల్స్, లాకర్ రూమ్‌లు వంటి బహిరంగ ప్రదేశాలలో పాదరక్షలు వేసుకునే నడవాలి.

గోరువెచ్చని నీటితో : పాదాలను గోరువెచ్చని నీటిలో నానబెట్టడం వల్ల మడమలను మృదువుగా చేసుకోవచ్చు. వేడి నీటిలో నానబెట్టడం వల్ల పాదాలను ఎక్స్‌ఫోలియేట్ చేయడం సులభం అవుతుంది. అదనపు ప్రయోజనాల కోసం నీటిలో ఎప్సమ్ ఉప్పు లేదా ముఖ్యమైన నూనెలను యాడ్ చేసుకోవచ్చు.

మొలకలు తినండి

శరీరానికి సమతులంగా పోషకాలు అందకపోతే ఎన్నో అనారోగ్యాలు. పోషకాలు పుష్కలంగా అందాలన్నా, మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు చేకూరాలన్నా.. రోజు కాసిన్ని మొలకలు తినండి అంటున్నారు ఆరోగ్య నిపుణులు.



- ఆహారపుటలవాట్లు, జీవనశైలి కారణాలే వైతేనేం... మహిళలందరూ హార్మోన్ల అసమతుల్యతతో బాధపడుతున్నారు. అధికబరువు, నెలసరి క్రమం తప్పడం...లాంటి ఎన్నో సమస్యలకు మూలం. ఈ పరిస్థితిని అదుపులోకి తేవాలంటే రోజూ గుప్పెడు మొలకల్ని తినాలి. పెసర్లు, రాగులూ, బబ్బర్లు, రాజ్మా వంటివన్నీ కలగలిపి వాటితో పాటూ ఒక ఖర్జూరం కలిపి తీసుకుంటే సరి. ఇవి విటమిన్లూ, ఖనిజాలూ, ప్రొటీన్ వంటి పోషకాలన్నింటినీ సమతులంగా శరీరానికి అందిస్తాయి.
- మెదడుకు రక్తం చక్కగా సరఫరా చేయడంలోనూ మొలకల్లోని పోషకాలు కీలకపాత్ర పోషిస్తాయి. ఒత్తిడి, కుంగుబాటుతో బాధపడేవారు మొలకల్ని తీసుకోవడం మంచిది. వీటిల్లో దొరికే మెగ్నీషియం, క్యాల్షియం వంటివి నరాల వ్యవస్థను బలోపేతం చేస్తాయి. మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తాయి.
- బరువు తగ్గాలనుకునేవారు వీటిని ఎంత తీసుకుంటే అంత మేలు. వీటిలో లభించే పీచు జీర్ణవ్యవస్థ పని తీరును పెంచుతుంది. మొలకల్లో జింక్, ఇనుము, క్యాల్షియం ఎక్కువగా లభిస్తాయి. ఇవన్నీ శరీరంలోని అన్ని అవయవాలకూ సక్రమంగా ఆక్సిజన్‌ను సరఫరా చేస్తాయి. ముఖ్యంగా జింక్ సంతాన సాఫల్య సమస్యల్ని దూరం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

పరీక్షలు కాదు.. ప్రభుత్వాన్నే రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కలిగిస్తుందని అన్నారు. కస్టడీకి ముందే ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి ఇద్దరే ప్రధాన నిందితులు, నేరానికి పాల్పడ్డారని కేటీఆర్ ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా విచారణ అధికారా అని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీలో పనిచేసే ఉద్యోగులు గ్రూప్ పరీక్షలు రాయడానికి అర్హత లేదు కానీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా 20 మందికి పైగా ఎన్‌ఓసీ ఇవ్వడంతో పరీక్షలు రాశారని తెలిపారు. మాధురి అనే ఆవిడ అమెరికా నుంచి వచ్చి గ్రూప్-1 రాస్తే మొదటి ర్యాంక్ వచ్చిందని, టీఎస్పీఎస్సీలో జూనియర్ అసిస్టెంట్ రజినీకాంత్‌కి 4వ ర్యాంక్ వచ్చిందని, ఇందులో లీకేజీ ప్రధాన పాత్ర పోషించిందని ఆరోపించారు. లీకేజీలో కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అధికారి శంకర్ లక్ష్మి పాత్ర పై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు ఎమ్మెల్యేల కొనుగోలు, ఇప్పుడు ప్రశ్నపత్రాల కొనుగోలు జరిగిందని ఆరోపించారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై హైకోర్టులో వాదనలు వినిపిస్తామని, అలాగే 21వ తేదీన దీనిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుదామని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. నిరుద్యోగ నిరసన దీక్ష విజయవంతం చేసినందుకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సీతక్క, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్, అంజనీకుమార్ యాదవ్, సుభాష్ రెడ్డి, మదన్ మోహన్, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు చేయూత వాహనాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికలాంగుల కోసం చేయూత వాహనాలను అందించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్టు రాష్ట్ర వికలాంగులు, వయోవద్ధులు, ట్రాన్స్‌జెండర్ శాఖ డైరెక్టర్ బి.శైలజ తెలిపారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని మలక్ పేటలోని వికలాంగుల సంక్షేమభవన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి బ్యాటరీతో కూడిన వీల్ చైర్స్, 4జీ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ఆ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేస్తారని తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా క్వాల్‌కామ్ కంపెనీ వీటిని అందజేస్తున్నదని తెలిపారు. వీటితో పాటు వికలాంగుల హెల్ప్‌లైన్‌ను ప్రారంభిస్తారని వివరించారు.

దేశ స్వాతంత్ర్యానికి ప్రతిబింబం మల్లు స్వరాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్లు స్వరాజ్యం ఈ తరానికి ఒక స్ఫూర్తి అని, ఆమె పోరాటం అందరికీ ఆదర్శం అని, తుపాకీ పట్టి నిజాంను గడగడలాడించిన వీరవనిత అని కొనియాడారు. ఆడవాళ్ళు అబలలు కాదు సభలలు అని నిరూపించిన యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. కాగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ మాత్రం దుర్మార్గంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మత పోరాటంగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. ఇది ఆనాటి అమర వీరుల త్యాగానికి ద్రోహం చేసినట్టేనని బీజేపీపై మండిపడ్డారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం అయిన లౌకితత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ మత సామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్న శక్తులను అడ్డుకోవడానికి లౌకికవాద శక్తులు, రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని కోరారు.

విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి బీజేపీ ప్రమాదకరమైతే అత్యంత ప్రమాదకరం ఆర్ఎస్ఎస్ భావజాలమన్నారు. నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజ్యం అని, ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలను, అరాచకాలను ఎదిరించడంలో ఆమె చూపిన తెగువ ఎనలేనిదని కొనియాడారు. నేటి యువతరానికి ఆమె లాంటి యోధుల జీవితాలు స్ఫూర్తి అన్నారు. కానీ నేటి తరం యువతను చూస్తే బాధ అనిపిస్తుందన్న మంత్రి అనవసరమైన టెక్నాలజీ మోజులో పడి రాజకీయాలకు దూరమవ్వడమే కాకుండా ప్రశ్నించే మనస్తత్వాన్ని కూడా కోల్పోతున్నారని వాపోయారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రధాని అయ్యాక అభివృద్ధి సూచిలో దేశం మరింతగా దిగజారిందని తెలిపారు. కేవలం అదానీ, అంబానీల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ.. మల్లు స్వరాజ్యం తెలంగాణ సమాజానికి స్ఫూర్తి దాయకమైన వ్యక్తి అన్నారు. తమలాంటి వారికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణలో తుపాకీ పట్టిన మొట్టమొదటి మహిళగా కీర్తి గడించారని, మల్లు స్వరాజ్యంను పట్టిస్తే రూ.10 వేలు బహుమతి ఇస్తామని ఆనాడు ప్రకటించడమంటే ఎంత గొప్పగా పోరాడారో అర్థమవుతోందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, చెరుపల్లి సీతారాములు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, స్వరాజ్యం కూతురు పాదురి కరుణ, పార్టీ జిల్లా నాయకులు, మల్లు స్వరాజ్యం కుటుంబసభ్యులు మల్లు అరుణ్, మల్లు ఆధిత్య, పాదూరి శశి తదితరులు పాల్గొన్నారు.



దిగొచ్చిన యోగి...

(మొదటిపేజీ తరువాయి)

సానుకూలంగా స్పందించారని, దాదాపు 72గంటలుగా సాగిన సమ్మెను విరమిస్తున్నామని 'విద్యుత్ కర్మాచారి సంయుక్త సంఘర్ష సమితి' కన్వీనర్ శైలేంద్ర దూబే ప్రకటించారు. "హైకోర్టు ఆదేశాల్ని, ముఖ్యమంత్రి యోగి, ఇతర మంత్రుల విజ్ఞప్తులను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నాం. ప్రజల ఇక్కట్లను దృష్టిలో పెట్టుకొని ఒక రోజు ముందుగానే సమ్మెను ముగించాం. మా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది" అని శైలేంద్ర దూబే చెప్పారు. విద్యుత్ సమ్మెకు అన్ని ఉద్యోగ సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. కేంద్రం, యూపీ ప్రభుత్వాలు విద్యుత్ ప్రయివేటీకరణ చర్యలను నిలిపివేయకపోతే దేశవ్యాప్త సమ్మెగా మారుతుందని శైలేంద్ర దూబే హెచ్చరించారు. యూపీ విద్యుత్ యాజమాన్యాలు తమ ఉద్యోగులతో చేసుకున్న ఒప్పందాలను అమలుచేయకుండా, నియంతృత్వంతో వ్యవహరిస్తే పరిస్థితి మరింత క్లిష్టతరమవుతుందని అన్నారు.

విద్యుత్ సమ్మెను దెబ్బతీయడానికి యోగి ప్రభుత్వం 'ఎస్మా'ను కూడా ప్రయోగించింది. ఉద్యోగులు విధుల్లోకి రాకపోతే 'జాతీయ భద్రతా చట్టా'న్ని ప్రయోగిస్తామని బెదిరించింది. ఈ సమ్మె ప్రకటించిన తర్వాత యోగి ప్రభుత్వం 1332 మంది కాంట్రాక్ట్ వర్కర్లను విధుల నుంచి తొలగించింది. విద్యుత్ సరఫరా కట్ చేయటంతో గ్రేటర్ నోయిడాలో ఇద్దరు మంత్రులు హాజరైన కార్యక్రమాలు..చీకట్లోనే కొనసాగించాల్సి వచ్చింది.

పది డిమాండ్ల కోసం పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

సాధన కోసం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరగనున్న కిసాన్ మహాపంచాయత్‌కు హాజరయ్యేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి లక్షలాది మంది రైతులు ఢిల్లీకి చేరుకున్నారని తెలిపారు. మూడేండ్ల తరువాత ఢిల్లీ లోపల తమ గొంతును ప్రతిధ్వనిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ ఆదాయం తగ్గడం, కార్పొరేట్ లాభం కోసం అభివృద్ధి పేరుతో వ్యవసాయ భూములు, అటవీ భూములు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం లాక్కోవడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతులు, ఆదివాసీ రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ, వలస కార్మికులు, గ్రామీణ కార్మికులు, నిరుద్యోగం, పెరుగుతున్న జీవన వ్యయం, క్షీణిస్తున్న కొనుగోలు శక్తి అంశాలపై కిసాన్ మహా పంచాయత్‌లో లేవనెత్తుతామని తెలిపారు. 2021 డిసెంబర్ 9న ఎస్‌కెఎంకి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నేరవేర్చాలని ఎస్కేఎం నేతలు పునరుద్ఘాటించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, నానాటికీ పెరుగుతున్న వ్యవసాయ సంక్షోభాన్ని తగ్గించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

వ్యవసాయ రంగంలో పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, రైతులు తమ పంటలకు లాభదాయకమైన ధరల పొందకపోవడం కారణంగా, దేశంలో 80 శాతం కంటే ఎక్కువ మంది రైతులు భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు బలవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై ఎస్కేఎం అనేకసార్లు అనుమానాలను ఎత్తిచూపిందనీ, ఎంఎస్పీ, దాని పేర్కొన్న ఎజెండా రైతుల డిమాండ్లకు విరుద్ధంగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎస్కేఎంతో చర్చించిన తరువాతనే విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని ఎస్కేఎంకి రాతపూర్వక హామీ ఇచ్చిందనీ, అయితే ఎటువంటి చర్చ లేకుండానే ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అవసరాల కోసం ఉచిత విద్యుత్, గ్రామీణ గృహాలకు 300 యూనిట్ల డిమాండ్‌ను ఎస్కేఎం పునరుద్ఘాటిస్తుందని స్పష్టం చేశారు. కరువు, వరదలు, వడగండ్ల వాన, అకాల వర్షాలు, పంట సంబంధిత చీడలు, అటవీ జంతువులు, విచ్చలవిడి పశువులు కారణంగా రైతులు నిరంతరం ఎదుర్కొంటున్న నష్టాలను భర్తీ చేయడానికి, అన్ని పంటలకు సార్వత్రిక, సమగ్ర, సమర్థవంతమైన పంట బీమా, పరిహారం ప్యాకేజీని అమలు చేయడానికి పీఎంఎఫ్‌బీవైని పునరుద్ధరించాలని కోరారు.

డిమాండ్లు

1. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా సీ2+50 శాతం ఫార్ములాను ఉపయోగించి అన్ని పంటలకు ఎంఎస్పీ హామీ ఇచ్చే చట్టం రూపొందించి అమలు చేయాలి. హామీ ఇచ్చిన పంట సేకరణ వెంటనే చేయాలి.
2. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ రద్దు చేయాలి. కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా ఎస్కేఎం ప్రతినిధులను ఆ కమిటీలో చేర్చడంతో పాటు రైతులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. ఎంఎస్పీపై మాత్రమే కొత్త కమిటీని తిరిగి ఏర్పాటు చేయాలి.
3. రైతులందరి రుణాలన్నింటినీ తక్షణమే మాఫీ చేయాలి. ఎరువులతో సహా ఇన్‌పుట్ ధరలను తగ్గించాలి.
4. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి సూచించిన విద్యుత్ సవరణ బిల్లు-2022ను ఉపసంహరించుకోవాలి.
5. లఖింపూర్ ఖేరీ జిల్లాలోని టికోనియాలో నలుగురు రైతులు, జర్నలిస్టు హత్యకేసులో ప్రధాన సూత్రధారి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాని మంత్రివర్గం నుంచి తొలగించి, అరెస్టు చేసి జైలుకు పంపాలి.
6. రైతు ఉద్యమంలో అమరులైన రైతుల కుటుంబాలతో పాటు లఖింపూర్ ఖేరీలో అమరులైన, గాయపడిన రైతుల కుటుంబాలకు పరిహారం, పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి.
7. పంట బీమా, పరిహారం ప్యాకేజీని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిన పీఎంఎఫ్‌బీవైని పునరుద్ధరించాలి. నష్టాన్ని వ్యక్తిగత ప్లాట్ల ఆధారంగా అంచనా వేయాలి.
8. రైతులు, వ్యవసాయ కూలీలందరికీ నెలకు రూ.5,000 రైతు పెన్షన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి.
9. రైతు ఉద్యమం సందర్భంగా బీజేపీ పాలిత రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో రైతులపై నమోదు చేసిన నకిలీ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి.
10. సింఘూ సరిహద్దు వద్ద అమరులైన రైతుల స్మారక చిహ్నం నిర్మాణానికి భూ కేటాయింపులు చేయాలి.

రాహుల్ ఇంటికి పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు తాజా చర్యకు ఉపక్రమించారు. ఈ విషయంలో ఢిల్లీ పోలీసు బృందం రాహుల్‌ను ఆయన ఇంటికి వెళ్లి మరీ ప్రశ్నించింది. బాధితురాళ్ల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు, వారికి రక్షణ కల్పించేందుకు గానూ వారి వివరాలను అందించాలని రాహుల్‌ను అడిగినట్టు అధికారులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఢిల్లీ పోలీసుల చర్యపై స్పందించిన రాహుల్.. గతంలో ఇలా ఎన్నడూ జరగలేదనీ తెలిపారు. శ్రీనగర్‌లో జనవరి 30న చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు ఢిల్లీ పోలీసుల ఆకస్మిక ఆవశ్యకతను ఆయన ప్రశ్నించారు. సమగ్ర స్పందనను తెలియజేసేందుకు 8 నుంచి 10 రోజుల సమయాన్ని రాహుల్ కోరారు. సాయంత్రం నాలుగు గంటల లోపు ఢిల్లీ పోలీసులకు నాలుగు పేజీలతో కూడిన ప్రాథమిక స్పందనను రాహుల్ పంపారు. అదానీ అంశంపై పార్లమెంటులో లోపల, వెలుపల తీసుకున్న వైఖరికి దీనికి ఏమైనా సంబంధం ఉన్నదా? అని ఆయన అందులో అడిగారు. బీజేపీ, ఇతర రాజకీయ పార్టీల విషయంలోనూ ఇలాగే ప్రశ్నించారా? అని పేర్కొన్నారు.

రాహుల్ ఇంటికి మూడోసారి

శాంతి భద్రతల విభాగం ప్రత్యేక పోలీసు కమిషనర్ సాగర్ ప్రీత్ హుడా నేతృత్వంలోని ప్రత్యేక పోలీసు బృందం అత్యంత పటిష్టమైన భద్రతా ప్రాంతమైన తుగ్లక్‌లేన్‌లోని ఆయన ఇంటికి ఉదయం పది గంటలకు చేరుకున్నది. దాదాపు రెండు గంటల తర్వాత రాహుల్‌ను పోలీసు బృందం చేరగలిగింది. మధ్యాహ్నం 1 గంటలకు రాహుల్ ఇంటి నుంచి పోలీసు బృందం బయటకు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ దగ్గరకు పోలీసులు రావడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

పోలీసు బృందం రాహుల్ ఇంటిలోపలికి వెళ్లిన సమయంలో కాంగ్రెస్ నాయకులు పవన్ ఖేరా, అభిషేక్ మను సింఘ్వీ, జైరామ్ రమేశ్, ఇతర ముఖ్య నాయకులు అక్కడికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాహుల్ ఇంటి బయట నిరసనకు దిగి, పోలీసు చర్యకు వ్యతిరేకంగా నినాదాలు వినిపించారు. ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసి తర్వాత విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు.

రాహుల్‌కు వ్యతిరేక వాతావరణాన్ని సృష్టించేందుకే : కాంగ్రెస్

ఐదు రోజుల వ్యవధిలోనే పోలీసులు మూడు సార్లు రాహుల్ గాంధీ ఇంటి తలుపు తట్టడంపై కాంగ్రెస్ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఢిల్లీ పోలీసుల చర్యను ఖండించింది. ఈ మేరకు ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్, పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్, జాతీయ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీలు పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. రాహుల్‌కు వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టించాలన్న రాజకీయ దురుద్దేశంతో మోడీ సర్కారు బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్నదంటూ వారు ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలన్నిటినీ బీజేపీ తోసిపుచ్చింది. పోలీసులు వారి న్యాయపరమైన విధిని నిర్వర్తిస్తున్నారని ఉద్ఘాటించింది. రాజకీయ ప్రత్యర్థులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేపిస్తూ కేంద్రం వాటిని దుర్వినియోగం చేస్తున్నదని కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం విదితమే. ఇటు రాహుల్ యూకేలో చేసిన ప్రసంగంపై క్షమాపణలు చెప్పాలంటూ బీజేపీ డిమాండ్ చేస్తున్నది. ఈ తరుణంలోనే ఢిల్లీ పోలీసు బృందం రాహుల్ ఇంటికి వెళ్లి మరీ ప్రశ్నించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

ఢిల్లీలో కవిత

(మొదటిపేజీ తరువాయి)

ఇదివరకే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ నిమిత్తం మహిళనైన తనకు ఈడీ కార్యాలయానికి పిలవడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన నోటీసుల్లో ఇతరులతో కలిపి విచారిస్తామని చెప్పారనీ, కానీ వాస్తవంలో అలా చేయలేదని కవిత పేర్కొన్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు, తక్షణమే విచారించేందుకు నిరాకరించింది. ఈనెల 24న వాదనలు వింటామంటూ స్పష్టం చేసింది. సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండటంతో ఈ నెల 16న ఈడీ విచారణకు కవిత హాజరు కాలేదు. దీంతో సుప్రీం తీర్పునకు ముందే మరోసారి వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని కవితకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందిస్తుంది



అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం అశోక్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం
విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యతని వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శన దోహదపడుతుందని అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం అశోక్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యాధికారి పాల్గొనటం ఆనందదాయకమన్నారు. విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి విద్యార్థులు తల్లిదండ్రులని ఆకట్టుకున్నారని తెలిపారు. విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయటానికి వైజ్ఞానిక ప్రదర్శనలు మూలకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జిలు సాగర్ బాయ్, నాగలక్ష్మి, సత్యవాణి, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింధుజను అభినందించిన ఉప్పల శ్రీనివాసగుప్త

నవతెలంగాణ-నాగోల్
జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో 633వ ర్యాంకును సాధించిన సూర్యాపేట జిల్లాకు చెందిన తల్లాడ సింధూజను ఆదివారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్త అభినందించారు. నాగోల్ లోని శ్రీనివాసగుప్త క్యాంపు కార్యాలయంలో సింధుజను ఆమె తల్లిదండ్రులు తల్లాడ సోమయ్య, రాధాలను అభినందిస్తూ సింధుజను శాలువాలతో సన్మానించారు. ఇంకా మునుముందు మరెన్నో విజయాలు సాధించాలని శ్రీనివాస్‌గుప్త ఆమెకు సూచించారు.



నాడు రిజిస్ట్రేషన్ ప్లాట్లు - నేడు నిషేధిత జాబితాలోకి ఎలా ?

- సర్కారు అనాలోచిత నిర్ణయాలతో ఏడు వేల కుటుంబాలు రోడ్డు మీదకు ..
- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ వక్ఫ్ బాధితుల ఆమరణ దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-బోడుప్పల్
గత నలభై సంవత్సరాల క్రితమే పట్టా భూములను లే అవుట్లు చేసి, ప్లాట్లుగా మార్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్లు చేసుకొని, అన్ని రకాల అనుమతులతో ఇంటి నిర్మాణాలు చేపట్టి వాటికి బ్యాంకు లోన్లు పొంది, ప్రతి ఏటా పన్నులు చెల్లిస్తూ వస్తున్న తమ భూములపై ఎవరో ఒకరు ఫిర్యాదు చేశారనే నెపంతో రాత్రికి రాత్రే సర్కారు అనాలోచిత నిర్ణయాలు తీసుకుని, కేవలం బోడుప్పల్‌లోనే ఏడువేల కుటుంబాలను రోడ్డు మీదకు తెచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లిందని టీ.పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి శాసనసభ్యుడు తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వక్ఫ్ బోర్డు బాధితుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలకు మద్దతు తెలిపేందుకు ఆదివారంనాడు దీక్షా శిబిరం వద్దకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి శాసనసభ్యుడు తూర్పు జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత ముప్పై, నలభై సంవత్సరాల క్రితమే లే అవుట్లు చేసి, ఇండ్లు నిర్మించిన స్థలాలను నేడు నిషేధిత జాబితాలో పెట్టడం వలన కేవలం బోడుప్పల్‌లోనే 7వేల కుటుంబాలు రోడ్డు మీదకు వచ్చాయని అన్నారు. కేసీఆర్ సర్కారు అనాలోచిత నిర్ణయాలకు పేద, మధ్యతరగతి ప్రజలు ఎందుకు నష్టపోవాలని ప్రశ్నించారు.



వక్ఫ్ బాధితుల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే వరకు కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హన్మంతరావు మాట్లాడుతూ చట్టబద్ధమైన డిమాండ్ పరిష్కారం కోసం బోడుప్పల్ ప్రజలు చేస్తున్న పోరాటం ఫలించే వరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధంగా ఉంటానని, త్వరలోనే సీసీఎల్ఏ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరిస్తామని అన్నారు. మాజీ శాసన సభ్యులు, రైతు విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి మాట్లాడుతూ బాధితులు ఎవ్వరూ కూడా ఆందోళనచెందవద్దని, అన్నీ చట్టపరంగా ఉన్నాయని, కేవలం ఎంఐఎం పార్టీ మెప్పు కోసమే వక్ఫ్ స్థలాలంటూ చీకటి జీవోలను తెచ్చిందని మండిపడ్డాడు.

సమస్య పరిష్కారం అయ్యే వరకు మల్లారెడ్డిని బోడుప్పల్లో తిరగనియ్యం
- టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రెష్ యాదవ్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల ఓట్లతో గద్దెనెక్కి ప్రజల సమస్యలను విస్మరిస్తున్న మంత్రి మల్లారెడ్డి వక్ఫ్ భూముల సమస్యకు పరిష్కారం చూపేవరకు బోడుప్పల్‌లో అడుగుపెట్ట నియ్యమని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గ కోఆర్డినేటర్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. నలభై సంవత్సరాల నుండి ఇళ్ళు కట్టుకుని నివాసం ఉంటూ అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు నేడు అవి మీ స్థలాలు కావాంటూ నిషేధిత జాబితాలో చేర్చడంతో అనేకమంది అవస్థలు పడుతున్నారని వాపోయారు. పిల్లల చదువుల కోసమో, పెండ్లి కోసమే కనిపెట్టిన స్థలాలు నేడు నిషేధిత జాబితాలో పెట్టడంతో దిక్కుతోచని స్థితిలో ప్రజులున్నారని అవేదన వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల కంటే నా ప్రాణాలు గొప్ప కాదు
కొత్త దుర్గమ్మ, కార్పొరేటర్ (ఆమరణ దీక్షలో కూర్చున్న వ్యక్తి)

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ ప్రజలు ఎంతో నమ్మకంతో నాకు ఓట్లేసి గెలిపించారని, అలాంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే నేను పోరాటం చెయ్యాలనే నిర్ణయానికి వచ్చానని, సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆమరణ దీక్షను ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించే పరిస్థితే లేదని, అరవై సంవత్సరాలకు పై బడిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ తెలిపారు. ప్రజా సమస్యల కంటే నా ప్రాణాలు ఏం గొప్ప కాదని, అక్కడ దీక్షలో కూర్చున్న వారికి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి, గోనె శ్రీనివాస్, జేఏసీ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, శ్రీధర్ రెడ్డిలతో పాటు వివిధ కాలనీలకు చెందిన అనేక మంది బాధితులు పాల్గొన్నారు.

మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి కిన్నెర శోభకృత్ ఉగాది పురస్కారం

నవతెలంగాణ-సిటీబ్యూరో
ఇంజినీరింగ్ రంగంలో విశేష కృషి చేసినందుకు కిన్నెర- శోభకృత్ ఉగాది పురస్కారాన్ని ఆదివారం మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి అందజేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయనకు ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు ప్రముఖ ఇంజినీర్, అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారి 'రావుబహదూర్' బహుమతి గ్రహీత భావరాజు సత్యనారాయణ జ్ఞాపకార్థం అందిస్తున్నారు.
ఇదిలావుంటే పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్(పీపీపీ) పద్ధతిలో ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలు ప్రాజెక్టును నిర్మించడంలో ఎన్వీఎస్ రెడ్డి చేసిన అపార కృషిని ప్రశంసిస్తూ.. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఇంజినీరింగ్, ఆర్థిక నవకల్పనను అనేక విధాలుగా ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. అనేక ఆందోళనలు, ఇతర అవరోధాల నేపథ్యంలో ఈ ప్రాజెక్టును అమలు చేయడంలో ఆయన ఎదుర్కొన్న అసంఖ్యాక సవాళ్లను గుర్తించిన జ్యూరీ, అడ్డంకులను పరిష్కరించడంలో.. ఈ ప్రజా ప్రయోజన ప్రాజెక్ట్‌ను నిజం చేయడంలో ఆయన చూపిన సాహసం, పట్టుదల, చాకచక్యాలను ప్రశంసించింది. ఇతర రంగాల



అవార్డు గ్రహీతలలో పోలీస్ రంగంలో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏపీఎస్ఆర్టీసీ ఎండీ సీ.హెచ్ ద్వారకా తిరుమల రావు, న్యాయరంగంలో జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు, పరిపాలనా రంగంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దేశ మాజీ ఐటీ అండ్ టెలికాం కార్యదర్శి రెంటాల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి అధ్యక్షత వహించారు.

క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి

- కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం
- ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఈ దాడులు : తీన్మార్ మల్లన్న
- పోలీసుల అదుపులో దాడిచేసిన వ్యక్తి
- మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-బోడుప్పల్
రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగడుతున్నందుకే తమ కార్యాలయంపై బీఆర్ఎస్ పార్టీ గూండాలు మారణాయుధాలతో వచ్చి దాడి చేసి కార్యాలయంలోని ఫర్నిచర్, కంప్యూటర్లు, ఇతర సామగ్రిని ధ్వంసం చేసి, సిబ్బందిపై దాడికి పాల్పడ్డారని క్యూ న్యూస్ నిర్వాహకుడు తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం నాడు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్యూ న్యూస్ కార్యాలయంపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కార్యాలయంలోకి చొచ్చుకు వచ్చి సిబ్బందిపై దాడిచేసి కార్యాలయంలోని కంప్యూటర్లు, అద్దాలు, ఫర్నిచర్ ను పూర్తిగా ధ్వంసం చేశారని తెలిపారు. ఈ దాడి వెనుక బీఆర్ఎస్ మంత్రుల హస్తం ఉందని మల్లన్న ఆరోపించారు. పోటీ పరీక్షల నిర్వహణలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్తి స్థాయిలో వైఫల్యం చెందడం,పేపర్ లీకేజ్ వెనక ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందనే విషయాన్ని క్యూ న్యూస్‌లో ప్రసారం చేయడం, లిక్కర్ స్కామ్ లాంటి కథనాలను ప్రసారం చేయడం ఇష్టంలేకనే ఇలా దాడులకు పాల్పడినట్లు మల్లన్న తెలిపారు. దాడికి వచ్చిన వారిలో ఒకరిని పట్టుకున్నామని, అతడిని విచారిస్తే



అసలు విషయాలు బయటకు వస్తాయని పేర్కొన్నారు. అనంతరం మల్లన్న టీం సభ్యులు మేడిపల్లి పీఎస్ వరకు ర్యాలీగా వెళ్ళి మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు.

క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
సీపీఐ (ఎంఎల్)ఆర్ఐ సిటీ కార్యదర్శి ఆర్.సంతోష్

నవతెలంగాణ-హయత్‌నగర్
క్యూ న్యూస్ ఆఫీస్‌పై అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి చేయడం, ఆఫీసులోని అద్దాలు, కంప్యూటర్లను ధ్వంసం చేయడం, ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బందిని బెదిరించడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ (ఎంఎల్) ఆర్ఐ సిటీ కార్యదర్శి ఆర్.సంతోష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తన గళం వినిపిస్తు హక్కుల కోసం పోరాటం చేస్తున్న న్యూస్ ఆఫీస్ పై దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్నటువంటి అక్రమాల అవినీతిపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తు, ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సేవా శ్రేష్ట 2023 ఉగాది పురస్కార గ్రహీతగా దోసపాటి రాము



నవతెలంగాణ - ఎల్బీనగర్
రైస్ ఏటీఎం సెంటర్ అధినేత దోసపాటి రాము సేవ శ్రేష్ఠ పురస్కారం అందుకున్నారు. రైస్ ఏటీఎం ద్వారా గత మూడు సంవత్సరాలుగా పేదలకు ఉచితంగా దోసపాటి రాము బియ్యం పంపిణీ చేస్తున్నారు. కరోనా కష్ట కాలంలో రైలు, బస్ సౌకర్యం లేక నడుచుకుంటూ వెళుతున్న వలస కార్మికులకు భోజనం, బట్టలు, చెప్పులు అందించారు. యువ ఇంజినీర్‌గా తనకు వచ్చిన జీతం పేదలకు పంచిపెట్టి మానవత్వం చాటుకున్నారు. కరోనా సమయంలో పేదలకు ఉచితంగా కూరగాయలు పంచిపెట్టారు. ఎల్బీనగర్‌లో వరదలు వచ్చినప్పుడు పాలు, కూరగాయలు, బియ్యం పంపిణీ చేశారు. ఎల్బీనగర్‌లోని రాక్ టౌన్‌లో రైస్ ఏటీఎం సెంటర్‌ను ఏర్పాటు చేసి వేలాది మంది పేదలకు ఉచితంగా బియ్యం, పంపిణీ చేశారు. నిరుద్యోగులకు బియ్యం అందించారు. మూడు సంవత్సరాల నుండి పేదలకు కుట్టు మిషన్స్, తోపుడు బండ్లు, టిఫిన్ సెంటర్స్‌కు కావలసిన పాత్రలు ఉచితంగా ఇచ్చి పేదలకు ఉపాధి కల్పించారు. విశిష్ట సేవలు అందించిన దోసపాటి రాముకు 2023 ఉగాది పురస్కారాన్ని అందించారు.
సేవా శ్రేష్ఠగా ప్రముఖ సామాజిక కార్యకర్త దోసపాటి రాముకు త్యాగరాయ గాన సభలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ యమునా పాఠక్ అందించారు. ఈ సందర్భంగా దోసపాటి రాము మాట్లాడుతూ ఈ సత్కారం మా బాధ్యతను మరింత పెంచుతుంది అన్నారు. రైస్ ఏటీఎంకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కరోనా కష్ట కాలంలో నాకు ఎవరు దిక్కు అని ఎదురుచూస్తున్న వాళ్ళను ఆదుకునే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

మహాత్మా గాంధీ న్యాయ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-ఎల్బీనగర్
మహాత్మా గాంధీ లా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. న్యాయ కళాశాల విద్యార్థుల ఫ్రేషర్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షులు నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో న్యాయవాదుల పాత్ర మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. న్యాయవాద వృత్తిలో కష్టపడి పనిచేస్తే న్యాయవాదులకు మంచి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. పేదలకు న్యాయం అందించడం సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ లోకేష్ కుమార్, కళాశాల సెక్రెటరీ గంగుల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. గంగుల గోవర్ధన్ రెడ్డి సతీమణి స్వర్గీయ గంగుల అరుణ పేరు మీద పరీక్షలో ప్రథమ శ్రేణి, ద్వితీయ, స్థానం పొందిన విద్యార్థులకు బంగారు బహుమతులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేటీఆర్ రాజీనామా చేయాలి

డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్
టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. మందమల్లమ్మ చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కోసం ఉమ్మడి రాష్ట్రంలో సరైన న్యాయం జరగడం లేదని, దశాబ్దాలపాటు యువత పోరాటం చేశారని, జీవితాలను త్యాగం చేసి ఎందరో యువకులు ప్రాణ త్యాగం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని కేసీఆర్ మాయమాటలు చెప్పి తాను చెప్పిన మాటలన్నీ గాలికి వదిలేశాడని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ పాలనలో



ఉద్యోగ నియామకాలు అపహాస్యంగా పరిణమించాయని, ఉద్యోగ నియామకాల్లో అడ్డగోలు అవినీతి, డబ్బులకు ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కాంగ్రెస్ నాయకులు చల్లా బాల్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ కీసర యాదగిరిరెడ్డి, గెల్లా సుభాష్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, సారిలాల్, బాలు పాల్గొన్నారు.

బండ్లగూడ చెరువును సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగోల్
నాగోల్ డివిజన్లోని బండ్లగూడ చెరువును ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించి అయ్యప్ప కాలనీ వైపున జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల్లోకి వెళ్లే మార్గంలో మట్టి పేరుకుపోయిందని, దీంతో చుట్టుపక్కల ఉన్న కాలనీలోని డ్రైనేజీలు పొంగి మురికి నీరు రోడ్లపై పొంగిపొర్లుతున్నాయని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ పొంగిపొర్లిపోవడమే కాకుండా ఓపెన్ డ్రైనేజీలలోని మురికి నీరు కూడా చెరువులోకి వెళ్లడంలేదని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతోనే చెరువు ముందు భాగంలో పేరుకుపోయిన సిల్ట్ మట్టిని తొలగించడానికి నీటిలో పనిచేసే (నీటిలో తేలియాడే) జేసీబీ యంత్రాన్ని వినియోగిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. డ్రైనేజీ నీరు సాఫీగా చెరువులోకి వెళ్లడానికి పేరుకుపోయిన మట్టిని తొలగించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతోపాటు జీహెచ్ఎంసి ఏఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ కృషి



కార్మిక సంఘం నాయకులు జే.పెంటయ్య

నవతెలంగాణ-బడంగ్‌పేట్
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ కార్మిక సంఘం నిరంతరం ఎంతో కృషి చేస్తుందని కార్మిక సంఘం నాయకులు జే. పెంటయ్య అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న బాలాపూర్, కొత్తపేట్, పహాడి షరీఫ్ గ్రామాల పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో షాహిన్ నగర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం నూతనంగా మున్సిపల్ కార్మిక సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. నూతన అధ్యక్షులుగా మస్కు బామ్మ, ఉపాధ్యక్షులు ఖాజాపాషా, ప్రధాన కార్యదర్శిగా డి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దండు శ్రీనివాస్, కోశాధికారిగా ఎ.శ్రీదేవి, కమిటీ సభ్యులుగా భారతమ్మ, భాగ్య, స్వరూప, లక్ష్మి గౌస్ పాషా, ఎస్.లక్ష్మమ్మ ఎస్.రమేష్, భాగ్యమ్మ, బుజ్జి, సుమత, వినోదలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్మికులకు ప్రత్యేక ఇవ్వవలసిన బట్టలు, చెప్పులు, బ్లౌజులు, తదితర సామాగ్రిని సమయానికి ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు ఉన్నారు.

మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి కృషి

మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రూ.13.80లక్షల నిధులతో రోడ్ల అభివృద్ధి

నవతెలంగాణ-బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని, ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లలో రోడ్ల నిర్మాణానికి రూ.13 కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ చూపి హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేశారని ఆయా కార్పొరేషన్ల ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందులో బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మారుతినగర్ నుండి ఆల్మాస్‌గూడ మెయిన్ రోడ్డు వరకు రెండు కోట్లతో బీటీ రోడ్డు, గుర్రంగూడ మెయిన్ రోడ్డు నుండి ఆదిత్యనగర్, సాయి బాబా టెంపుల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 50లక్షలు, బడంగ్‌పేట్ మెయిన్ రోడ్డు నుంచి శ్రీనిలయం కాలనీ వరకు ఒక కోటి 20లక్షలు, ఏజీఆర్ కాలనీ నుండి సుబ్రమణ్య కాలనీ వయా మౌంట్ కార్మెల్ స్కూల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణా నికి ఒక కోటి 50 లక్షలు, ఆల్మాస్ గూడ సబ్ స్టేషన్ (ఎర్ర కుంట) నుండి శ్రీ హిల్స్ వయా మధుర నగర్ బీటీ రోడ్డుకు ఒక కోటి 30లక్షల నిధులు విడుదల చేయించి నట్లు తెలిపారు. అదేవిధంగా మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో రూ.1 కోటి 20లక్షల రూపాయలతో ఆర్‌సీఐ రోడ్డు నుంచి వయా డిఎన్ఆర్ కాలనీ, లలిత నగర్, నందనవనం వరకు రోడ్డు వెడల్పు పనులకు 65 లక్షలతో రాఘవేంద్ర నగర్ నుంచి న్యూ గాయత్రినగర్ వరకు రోడ్డు వెడల్పు పనులకు, 60 లక్షలు అంబేడ్కర్ విగ్రహం నుండి గాయత్రి నగర్ వరకు రోడ్డు వెడల్పు పనులకు, 85 లక్షలు ఆటో స్టాండ్, పోస్ట్ బాక్స్ నుంచి మీర్‌పేట్ లైబ్రరీ వరకు రోడ్డు పనులకు, జల్‌పల్లి మునిసిపాలిటీలో 11/0 నుండి 11/4 శ్రీశైలం హైవై (ఎన్‌హెచ్ 765) వయా పహాడి షరీఫ్ దర్గా రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరు అయ్యాయని మంత్రి తెలిపారు.



ఘనంగా ముజీబ్ కుమారుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో
టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఏకైక కుమారుడు సయ్యద్ అసద్‌ఉద్దీన్ 24వ జన్మదినం పురస్కరించుకుని ఆదివారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో రోగుల బంధువులు 1000 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్, ఆయన కుమారుడు సయ్యద్ అసద్‌ఉద్దీన్, కె.ఆర్.రాజ్‌కుమార్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక్ శస్త్ర, బి.శంకర్, ఎం.ఏ.ముజీబ్, ముహమ్మద్ వహీద్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. తన కుమారుడి జన్మదినం సందర్భంగా ఎంఎన్‌జే ఆస్పత్రిలో రోగుల బంధువులకు అన్నదానం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, రానున్న రోజుల్లో తన కుమారుడు అన్ని రంగంలో ముందుండాలని ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాల్లో తనకి చేదోడువాదోడుగా ఉండాలని డాక్టర్ ముజీబ్ కోరుకున్నారు.



అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్యను అందించాలి



కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్

నవతెలంగాణ - మీర్‌పేట్
అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్యను అందించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలో ఆర్ఎన్ రెడ్డి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ మైండ్స్ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి విలువలతో కూడిన విద్యను అందరికీ అందుబాటులో విద్యను బోధించాలని పాఠశాల యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మెన్ సంగాని రాజు, అకాడమిక్ డైరెక్టర్ విజయ్ సారథి, డైరెక్టర్ నాగరాజు, సీఓఓ రంజిత్ కుమార్, మేనేజర్ లావణ్య, జోనల్ మేనేజర్ శ్యామల సోని, ప్రిన్సిపల్ రమ్య పాల్గొన్నారు.

రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత మల్లుస్వరాజ్యం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
కామ్రేడ్ బి.మధుసూధన్ రెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్
రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత మల్లుస్వరాజ్యం అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బి.మధుసూదన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఉక్కు మహిళా సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని రాగన్నగూడలోని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బి.మధుసూదన్‌రెడ్డి బి.సామేల్‌లు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ నాటి నైజాం రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన మహత్తర వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి నైజాం రజాకార్ల, దేశముకుల పటేల్ పట్వారి వ్యవస్థను నేల కూల్చిన వీర వనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జి.కవిత, జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్, సి.హెచ్ జంగయ్య అలంపల్లి నర్సింహ, పి.అంజయ్య, ప్రకాష్ కారత్,



మల్లేష్, శారద, రామకృష్ణారెడ్డి, ముసలయ్య, సత్యనారాయణ, పంది జంగయ్య, కొండిగారి.శంకర్, ఎన్.యాదగిరి, ఇల్లూరి భాస్కర్, కుమార్, మాల్యాద్రి, రాజు, గణేష్, విజయ్, రవీందర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.
ఎల్బీనగర్ : మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ సరూరునగర్ సర్కిల్ చైతన్యపురి మున్సిపల్ కాలనీ సీపీఐ(ఎం) కార్యాలయంలో సరూరునగర్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ క్షవర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయన మాట్లాడుతూ పీడిత ప్రజల గొంతుకు, హక్కుల గళం పోరాట స్పూర్తి భూమి, భుక్తి, విముక్తి కోసం చేసిన



పోరాటం మహత్తరమైనది అని అన్నారు. తెలంగాణలో వెట్టి చాకిరిని రద్దు చేయాలని, దున్నేవాడికే భూమి కావాలని, నైజాం నవాబు గద్దె దిగాలనే నినాదాలతో సాగిన మహత్తర సాయుధ పోరాటం, ప్రపంచం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినది. అందులో మల్లు స్వరాజ్యం బందుకు చేతపట్టి ముందు వరుసలోనే నిలిచి మన అందరికీ స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపీఐ(ఎం) సర్కిల్ కమిటీ సభ్యులు మల్లెపాక వీరయ్య, ఎం.గోపి నాయక్, ఎం.కృష్ణ, సిహెచ్ మల్లేష్, సిహెచ్.నవీన్, వి.వెంకన్న, ఎల్బీనగర్ సర్కిల్ సీపీఐ(ఎం) కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ఆర్.పాండు న్యాయక్, లక్ష్మణ్, యాకన్న శ్రీను, నరసింహ, శోభన్ పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

నవతెలంగాణ-జవహర్ నగర్

ఇంటి నుంచి బయటకు వెళ్ళిన విద్యార్థిని అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జవహర్ నగర్ సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కార్పొరేషన్ లోని ఈస్ట్ నందమూరినగర్ లో కొనుసోతు మురళి, భార్య సోనీ, కుమార్తె, కుమారుడుతో కలిసి నివాసముంటున్నారు. మురళి ఎలక్ట్రిసిటీలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతని 14 ఏండ్ల కుమార్తె కావ్య ఓ ప్రయివేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. శనివారం పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చిన విద్యార్థిని ఇంట్లో ఎవరికీ చెప్పకుండ బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దాంతో ఆమె ఆచూకి కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహనీయుల ఆలోచన విధానాన్ని కొనసాగిద్దాం..

నవతెలంగాణ-నాచారం



మహనీయుల ఆలోచన విధానాన్ని యువత కొనసాగించాలని నాచారం 6వ డివిజన్ ఎర్రకుంట మహనీయుల విగ్రహాల కమిటీ ప్రతినిధులు అన్నారు. ఆదివారం మహనీయులు అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ మాలాధారణ 117వ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రావ్ మహనీయుల స్పూర్తిని నేటితరం యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఆదివారం మాలధారణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాల కమిటీ ప్రతినిధులు గద్ద క్రాంతి కిషోర్, జంగం అశోక్ స్థానికులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- సనత్‌నగర్‌లోని అల్లా ఉద్దిన్ కోటిలో పర్యటించిన మంత్రి



నవతెలంగాణ-బేగంపేట్

తాను ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వచ్చే నాయకుడిని కాదని.. నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారించడమే తన లక్ష్యమనిమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. ఆదివారం సనత్ నగర్‌లోని అల్లా ఉద్దిన్ కోటిలో పర్యటించిన ఆయన.. అనంతరం బస్తీ అభివృద్ధి నూతన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రికి బస్తీ ప్రజలు బాణసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 30, 40 సంవత్సరాల నుంచి జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో వందల కోట్ల రూపాయల విలువైన అనేక అభివృద్ధి పనులు చేపట్టి దీర్ఘకాలిక సమస్యలు అనేకం పరిష్క రించినట్లు వివరించారు. ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా పని చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో అభివద్ధి జరగ లేదని పేర్కొన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపా యల విలువైన పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. తాను ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత అల్లా ఉద్దిన్ కోటి ప్రజలు ఎదుర్కొంటున్న డ్రయినేజీ, తాగునీరు, రోడ్లు వంటి అనేక సమ స్యలను పరిష్కరించినట్టు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ హై టెన్షన్ లైన్‌ను తొలగించే పనులు కూడా త్వరలోనే చేపట్టనున్నట్టు చెప్పారు. బస్తీ ప్రజలకు అల్లా ఉద్దిన్ కోటి లోనే రేషన్ పంపిణీ చేసే లా చర్యలు తీసుకున్నామని, అందుకు సంబంధించిన ఆర్డర్ కాపీని బస్తీ నూతన అధ్యక్షుడు అబ్దుల్ కరీం లాలకు మంత్రి అందజేశారు. అదేవిధంగా బస్తీవాసులు అంగన్ వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఇక్కడే ఉంటున్న వారిలో అత్యధిక శాతం మందికి ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశామని గుర్తుచేశారు. బస్తీలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు.

సమస్యలు పరిష్కరిస్తారని నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో మర్రి శశిధర్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపిస్తే అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని, గెలిపించిన ప్రజలకు కనీసం అందుబాటులో కూడా ఉండేవారు కాదన్నారు. నేడు మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలలో ఎంతో చైతన్యం వచ్చిందని, మరల మోసపోయే పరిస్థితిలో ప్రజలు లేరని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్తీ నూతన కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ కరీం లాలా, సయ్యద్ అష్రఫ్ అలీలకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, నాయకులు ఖలీల్, సురేష్ గౌడ్, పురుషోత్తం, షభాన, ఇర్ఫాన్, ఆసిఫ్ ఖాన్, యాసీన్, పాజల్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా చర్యలేవి..?

- మల్కాజిగిరిలో జోరుగా అక్రమ నిర్మాణాలు
- బిల్డర్లతో అధికారులు కుమ్మక్కవుతున్నారని ఆరోపణలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి జీహెచ్ఎంసీ పరిధిలోని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా కమర్షియల్ ఆపైన పెంట్ హౌస్ లు చేపడుతున్నా చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, బిల్డర్‌లతో కుమ్మక్కై లక్షల్లో దండుకోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడు తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి నిదర్శనంగా మౌలాలి, వినాయక్ నగర్ డివిజన్ సూర్య నగర్ కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. కమర్షియల్ ఆ పైన పెంట్ హౌస్ లు చేపడుతున్నా చర్యలు తీసుకోవలసిన అధికారులు ఎవరు ఎన్ని అంతస్థులు కట్టుకసంటే మాకేంటి అనుకుంటూ కాలక్షేపం చేస్తూ గడిపే స్తున్నారని విమర్శలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

పేదవాడు ఒక చిన్న షెటర్ వేసుకుంటే లక్షల్లో కావాలంటూ టౌన్ ప్లానింగ్ సిబ్బంది వేధిస్తున్నారని ఓ ఇంటి యజమానిని ఆరోపించారు. తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆ ఇంటి యజమాని కన్నీరు పెట్టుకున్నారని ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గదులు ఇల్లు కట్టుకుంటే అక్కడికి వచ్చి అనుమతి లేదంటూ గతంలో పలు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకున్న అధికారులు, కొన్ని అక్రమ కట్టడాలను చూసి చూడనట్లు గా వదలి వేయడమేంటని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో, గల్లీలో ఇటీవల ఇబ్బడిముబ్బడిగా జీ ప్లస్ టు పర్మిషన్ ఉండగా జీ ప్లస్ త్రీ అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. అయినా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదని తెలుస్తోంది. చాలా వరకూ ఇక్కడ జీ ప్లస్ వన్ , జీ ప్లస్ 2 టు అనుమతి తీసుకుని, అధికారుల అండతో బిల్డర్లు ఏకంగా నాలుగు ఆపైన పెంట్ హౌజ్ లతో బహుళ అంతస్తుల అక్రమ కట్టడాలు కడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికా రులు ప్రత్యేకించి కొన్ని కట్టడాలపై ప్రేమ చూపుతూ తగిన చర్యలు తీసుకోకపోవడంతో వాటి నిర్మాణదారులతో అధికా రులకు లాలూచీ బాగా ఉందా అని పలువురు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందిం చి మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పని తీరుపై ఓ కన్నేసి, ఇక్కడ జరిగే అక్రమ కట్టడాలను నేలమ ట్టం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. జీహెచ్ ఎంసీ ఆదాయానికి గండి కొట్టే అధికారులను గుర్తించి వారిపై సస్పెండ్ వేటు వేయాలని పలువురు కోరుతున్నారు.

కాగా ఈ అక్రమ నిర్మాణాల పై సెక్షన్ ఆఫీసర్‌ను వివరణ కోరగా ఇప్పుడు తమ చేతుల్లో ఏమీ లేదని.. మొత్తం న్యాక్ ఇంజనీర్స్ ఎన్‌ఫోర్స్మెంట్ వాళ్ల చూసుకుంటున్నారని తెలిపారు.

కిడ్నీ మార్పిడి..శస్త్ర చికిత్సపై అవగాహన సదస్సు

- సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పటల్, హైదరాబాద్ నెఫ్రాలజీ ఫోరమ్ సహకారం..

నవతెలంగాణ-సిటీబ్యూరో



కిడ్నీ మార్పిడిలో వస్తున్న విప్లవాత్మక మార్పులు.. అందుబాటులోకి వచ్చిన వైద్య విధానాలతో కిడ్నీ మార్పిడి నేడు సులభతరం అయిందని ప్రముఖ నెఫ్రోలజీ వైద్యులు పేర్కొన్నారు. సిటిజెన్ స్పెషాలిటీ ఆస్పత్రి - హైదరాబాద్ నిఫ్రోలజీ ఫోరం ఆధ్వర్యంలో ఆదవారం నగరంలోగల శెరిటన్ హెటల్‌లో కిడ్నీ మార్పిడి.. వైద్య విధానంలో పద్ధతులు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సదస్సు నిర్వహించారు. సిటిజెన్ ఆస్పత్రి ప్రముఖ డాక్టర్ గోపాలుని సీరాపాని, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో జీవందన్ డైరెక్టర్ , నిమ్స్ ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగ డాక్టర్ స్వర్ణలత పాల్గొని మాట్లాడుతూ... కిడ్నీ మార్పిడికి, శస్త్ర చికిత్స అత్యంత ఆధునిక పద్దతులు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సదస్సులు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. సిటిజన్స్ హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ డా. సీరపని మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదసులు ద్వారా వైద్యులకు మరింత పరిజ్ఞానం కలగాలనే ఉద్దేశం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నూతన పద్ధతి ద్వారా ఇన్ఫెక్షన్ రాకుండా రోగి, దాత వేగంగా కోలుకుంటున్నారని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోబోటిక్ శస్త్ర చికిత్స పద్ధతి ద్వారా తక్కువ సమయంలో రోగి, దాత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని సిటిజన్స్ హాస్పిటల్ ఉరాలజిస్ట్, రోబోటిక్స్ సర్జన్ డా. మల్లికార్జున రెడ్డి తెలిపారు. దాతలకు కిడ్నీ మార్పిడి కి నూతన్ రోబోటిక్స్ టెక్నాలజీ గురించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత నెఫ్రాలజీ ఫోరంపై ఉందని పేర్కొన్నారు. నగరంలోని ప్రముఖ నెఫ్రాలజీ డాక్టర్లతో పాటు దాదాపు 150 మంది వైద్యులు ఈ సదస్సుకు హాజరయ్యారు

కార్లపై కూలిన చెట్టు..

నవతెలంగాణ-నాచారం



అకాల వర్షం మల్లాపూర్‌లో బీభత్సం సృష్టించింది. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మై ఫ్లవర్ పార్కులో పార్కింగ్ చేసిన కార్లపై చెట్లు కూలి కార్లు ధ్వంసం అయ్యాయి. శనివారం రాత్రి కురిసిన కుండపోత వర్షం ఈదురుగాలులతో ఇరుచుకుపడిన చెట్లు తీవ్ర అంతరాయాన్ని సృష్టించాయి. మై ఫ్లవర్ పార్కులు గ్రీనరీ కోసం ఏర్పాటుచేసిన భారీ వృక్షాలు ఈదురుగాలకు కూలిపోయి కార్లపై పడడంతో పలు కార్లు ధ్వంసం అయినట్టు స్థానికులు వాపోతున్నారు. వర్షం బీభత్సంతో జనజీవన స్రవంతి స్తంభించడమే కాకుండా విలువైన కారులు ధ్వం సానికి గురై తీవ్ర నష్టం వాటిల్లిందని స్థానికులు పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అకాల వర్షం సంభవించడంతో విద్యుత్తు అంతరాయం రహదా రులు డ్రయినేజీలు పొంగిపొర్లి ప్రజలకు తీవ్ర అంతరాయం కలిగింది. జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం అత్యవసర సేవల విభాగ అధికారులు అప్రమత్తంగా ఉండి అకాల వర్షాంతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నేరేడ్‌మెట్‌లో పడిపోయిన చెట్టు, కరెంటు పోల్స్



నేరేడ్‌మెట్ : శనివారం రాత్రి కురిసిన వర్షానికి నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ గార్డెన్స్ కాలనీలో ఒక పెద్ద చెట్టు, 3 కరెంట్ పోల్స్ పడిపోయాయి. దీంతో కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. వెంటనే డీఆర్ఎఫ్, ట్రాన్స్ కో విభాగం అధికారులు, సిబ్బంది తో వచ్చి సహాయ చర్యలు చేపట్టారు. డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో నేల రాలిన చెట్టుని తొలగించారు. అనంతరం కాలనీలో కరెంట్ పునరుద్ధ రించారు.ఈ కార్య క్రమంలో మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి,చెన్నారెడ్డి, శివ, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు సదానంద్, విజయ్, నాగరాజు, రామ చంద్రారెడ్డి, నవీన్ మరియు ఇతర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగం ద్వారానే స్వేచ్ఛగా జీవిస్తున్నాం

- దమ్మాయిగూడా కౌన్సిలర్ గరువెళ్లి వెంకటరమణ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మనం నేడు సమాజంలో స్వేచ్ఛగా జీవిస్తున్నామని దమ్మాయిగూడా కౌన్సిలర్ గరువెళ్లి వెంకటరమణ అన్నారు. ఆదివారం దమ్మాయిగూడా మున్సిపాల్టీలోని రాజీవ్ గహ కల్ప కాలనీలో అంబేద్కర్ ,బాబు జగ్జివన్ రాం విగ్రహాలకు జ్ఞానమాల కార్యక్రమం లో భాగంగా పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో సమానత్వం, స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నామంటే అది అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానేనన్నారు. దేశంలో కులాలు, మతాలు అనే భేదం లేకుండా, ప్రతి ఒక్కరూ సమానత్వంతో బతికేలాగా, ప్రతీ ఒక్కరికి రాజ్యాంగం ద్వారా ఉద్యోగాలు, పదవులు లభించేలా కృషి చేశారని, వారి రాజ్యాంగం ద్వారానే భారతదేశం నేడు లౌకిక రాజ్యంగా వర్ధిల్లుతుందని తెలిపారు. నేటి యువత కూడా వారి ఆశయాలను కొనసాగించి దేశాన్ని అగ్రపధంలో నిలపడం కోసం తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. నేటి యువత రాజకీయాల్లోకి వచ్చి కుల, మత, ధన రాజకీయాలను పారద్రోలాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ దమ్మా యిగూడ మున్సి పాల్టీ అధికార ప్రతినిధి నాగ య్య పల్లి, శ్రీనివాస్, రెండో వార్డు అధ్యక్షులు కన్నయ్య, గొల్లూరి రాజు, ఎండీ మొయి నుద్దీన్, నరేష్ కుమార్, రవి నరసింహ పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థి చదువుకు బీఎల్ఆర్ ట్రస్ట్ చేయూత



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం కాలనీకి చెందిన పెరపు నర్సింహం - దేవమని దంపతుల కుమారుడు ప్రశాంత్ మెడిసిన్‌లో స్టేట్ 69వ ర్యాంక్‌తో ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. అయితే అతను మెడిసిన్ చదువు చదివే స్తోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి తమ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడిసిన్ సీటు సాధించిన వారికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం తామే చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ, చర్లపల్లి డివిజన్ పరిధిలోని కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మొగిలి రాఘవరెడ్డి, సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కొలను రామచంద్రారెడ్డి, శ్రీకాంత్, మహేందర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, జగన్ నాయక్, కృష్ణ, లక్ష్మీనారాయణ, తాళ్ల వెంకటేష్ గౌడ్, కట్యూరి బుచ్చిరెడ్డి, గంగిరెడ్డి, కొండారెడ్డి, యాదిరెడ్డి, మురళి, వెంకటేష్, ఆలేటి మైపాల్ రెడ్డి, ప్రసాద్, కరుణాకర్, నవీన్, రెడ్డి నాయక్, రాజేష్ నాయక్, వెంకటేష్, వినయ్, లోక్నాథ్, అర్జున్, సాయికిరణ్, రమణ, ముఖేష్, ప్రవీణ్, సాయి, భరత్, కిరణ్, షఫీ, నయీం, సిద్ధు, పవన్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జవహర్ నగర్



కురుమలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కురుమ సంఘం జవహర్ నగర్ అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని బీరప్ప దేవాలయంలో కురుమ సంఘం జవహర్‌నగర్ పూర్తిస్థాయి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ సమాజాభివద్ధిలో కురుమల పాత్ర ఎనలేనిదన్నారు. ప్రతీ ఒక్కరు విద్యను అభ్యసించాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం గౌరవ అధ్యక్షునిగా మేకల అయ్యప్ప, అధ్యక్షునిగా మండల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా దయ్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా బెల్లం శ్రీనివాస్, కేశపురం వెంకటేష్, నోముల యాదగిరి, కోషాధికారిగా అన్న శ్రీనివాస్, గుత్తెదారు సాయి, ప్రచార కార్యదర్శులుగా జంగిడి శ్రీనివాస్, చెట్కూరి లింగం, ఎనుగుల్ల నవీన్, కొలుపుల వెంకన్నలను ఎన్నుకున్నారు.

మాజీ మేయర్ గృహ ప్రవేశం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్‌ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. హెూమం నిర్వహించారు. అనంతరం విశాఖ స్వరూపానందేంద్ర స్వామి వారి శిష్య బృందంతో రాజ శ్యామల యాగం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు , ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని యాగం నిర్వహించినట్టు బొంతు దంపతులు తెలిపారు.ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి,శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, మాధవరం కష్ణారావు, ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు,ఎం ఎస్ ప్రభాకర్, బీఆర్ ఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్ర శేఖర్, బీజేపీ నాయకులు రామచంద్ర రావు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి , రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్లు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆధికారులు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, నాయకులు, ఇన్‌చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు నెలలుగా ఏరులై పారుతున్న తాగు నీరు

నవతెలంగాణ- నేరేడ్ మెట్



నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్ పైన పైప్ లైన్ లీకేజీల కారణంగా మంచి నీరు వృధాగా పోతున్నా పట్టించుకునే నాధుడే లేడు. దాదాపు గత మూడు నెలల నుంచి తాగునీరు రోడ్ల పైన చేరుతున్నా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ దారిలో తమ పనుల నిమిత్తం అనునిత్యం పయనిస్తున్న వాటర్ వర్క్స్ సిబ్బంది గానీ, జీ హెచ్ఎంసీ సిబ్బంది గాని పట్టించుకోవడం లేదని ఆరోప ణలు వస్తున్నాయి. అసలే ఎండాకాలం ఎండలు అధికంగా ఉన్నాయి. విలువైన తాగు నీరు వృధాగా మురికి గుంతల పాలవుతుంటే అధికారులు, సిబ్బంది చూసుకుంటూ వెళ్ళిపోతున్నారే తప్ప సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని, నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై. జల మండలి డీజీఎంను వివరణ కోరగా రోడ్డు అనుమతులు లేక పోవడంతో పనిలో ఆలస్యం జరుగుతున్నదని తెలిపారు.

భూస్వాముల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన మల్లు స్వరాజ్యం

- మల్లు స్వరాజ్యం, నంభూద్రిపాద్‌ల వర్ధంతి కార్యక్రమంలో వక్తలు

నవతెలంగాణ-కాప్రా



భూస్వాముల దుర్మార్గాలకు వ్యతిరేకంగా వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పోరాడారని వక్తలు అన్నారు. ఈసీఐఎల్‌లోని కమలా నగర్‌లో సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి, సీపీఐ(ఎం) వ్యవస్థాపకులలో ఒకరు కామ్రేడ్ ఈఎంఎస్ నంభూద్రిపాద్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళి కార్యక్రమం ఆదివారం జరిగింది. ప్రారంభ సూచికగా సీనియర్ నాయకులు కేసిఆర్ దాసు, సీనియర్ నాయకులు వీరస్వామి , సిహెచ్ ప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. విప్లవ యోధురాలు మల్లు స్వరాజ్యం అతి పిన్న వయసులోనే నిజాం సర్కార్‌కు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూస్వాముల దుర్మార్గాలకు వ్యతిరేకంగా తుపాకీపట్టి పోరాడారని అన్నారు. ఆ పోరాట ఫలితంగా నిజాం లొంగిపోయాడని తెలిపారు. అనేక వేల ఎకరాలు భూస్వాములు నుంచి భూమిని పేదలకు పంపిణీ జరిగిందని చెప్పారు. తర్వాత కాలంలో ప్రజా ఉద్యమాలలోనూ, శాసనసభలోను వారు పోరాటాలు చేయడమే కాకుండా గళం విప్పి పాలకులను గడగడ లాడించారని చెప్పారు. జీవితకాలమంతా ప్రజా ఉద్యమాలతోనే మమేకమై పోరాట పదంలో జీవించారని వారి అడుగుజాడలు మనకందరికీ ఆదర్శమని చెప్పారు. ట్రేడ్ యూనియన్ నాయకులు ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ ఈఎంఎస్ నంబూద్రిపాద్ స్వాతంత్ర పోరాటంలో ముందు కాంగ్రెస్ పార్టీలో పని చేశారని ఆ తర్వాత కాలంలో సోషలిస్టుగా మారి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్యతో సంబంధం ఏర్పడి కమ్యూనిస్టు భావాలతో ఉత్తేజితుడై కేరళ సోషలిస్టులను పూర్తిగా కమ్యూనిస్టు పార్టీలో చేర్చారని చెప్పారు. స్వాతంత్రానంతరం 1957లో మొట్టమొదటి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కేరళ రాష్ట్రంలో స్థాపించి దానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా నిలిచారని చెప్పారు. భూసంస్కరణలు అమలు పరచడం, స్థానిక సంస్థలకు స్వయం పరిపాలన అధికారాలను బదలాయించడం లాంటి గొప్ప ప్రజాస్వామ్య పద్ధతులు ఆచరణలో పెట్టారని చెప్పారు. అయితే ఆనాడు కాంగ్రెస్ పాలకులు నిరంకుశంగా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోసారని అన్నారు. తర్వాత అక్కడ కమ్యూనిస్టు ఉద్యమం గట్టి పునాదులతో నిలబడటానికి ఈఎంఎస్ చేసిన కషి శ్లాఘనీయమని చెప్పారు. అనంతరం చిత్రపటాలకు సభికులు పూలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏ కే దుర్గాచారి , ప్రభాకర్ , బసవ పున్నయ్య , నాగరాజు , నరసింహ , సత్యనారాయణ , రామ్మోహన్ రావు శ్రీమన్నారాయణ తదితరులు హాజరయ్యారు.

బండా ప్రకాష్ ముదిరాజ్‌కు తెలంగాణ మేధావుల ఫోరం సన్మానం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇటీవల రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ గా ఎన్నికైన డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్‌ను తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పక్షరం రాష్ట్ర శాఖ చైర్మెన్ డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ జ్ఞాపిక అందజేస్తూ పూలమాలలు, శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కాకి సదానంద స్వామి ముదిరాజ్, జి.యాదగిరి, గోపాల్, నరసింహ ముదిరాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి గుడి అభివృద్ధి చేసే వారికి సహకరించండి

- ఎమ్మెల్యేను కోరిన మోర శ్రీ రాములు ముదిరాజ్



నవతెలంగాణ-అంబర్ పేట

మహంకాళి గుడి అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి సహకరించాలని మోర శ్రీరాములు ముదిరాజ్ అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు విజ్ఞప్తి చేశారు. అంబర్ పేట మహంకాళి ఎన్నికల నేపథ్యంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను ఆదివారం ఆయన కలిశారు. నిరంతరం దేవాలయం అభివృద్ధికి సహకరించే వారికి ఓటు వేసి గెలిపించాలని, జనగం సత్తిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముదిరాజు ప్యానల్ కి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

రాజ్యాంగ రక్షణకు ఏప్రిల్‌లో ఫూలే, అంబేద్కర్ జాతరలు

- మహనీయుల లక్ష్యాల సాధనకు పోరాడాలి
- కేవీపీఎస్ నగర మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఏప్రిల్ మాసంలో ఫూలే, అంబేద్కర్ జాతరలు నిర్వహించనున్నట్టు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ తెలిపారు. మహనీయుల లక్ష్యాల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 11న మహాత్మ జోతిబాఫూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించి ఏప్రిల్ 1-14 వరకు బైక్ యాత్రలు, ఏప్రిల్ 14-30 వరకు ఫూలే, అంబేద్కర్ జాతరలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆదివారం గోల్కొండ క్రాస్‌రోడ్‌లోని ప్రజాసంఘాల కార్యాలయంలో కేవీపీఎస్ గ్రేటర్ హైదరాబాద్ నగర 3వ మహాసభల సందర్భంగా కేవీపీఎస్ జెండాను జాన్‌వెస్లీ ఆవిష్కరించారు. ఈ మహాసభలకు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు టి.సుబ్బారావు, బి.అనూష, సీహెచ్.భిక్షపతిలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ మాట్లాడుతూ రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకుంటామని ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని అన్నారు. దేశంలో మూడు వేల సంవత్సరాల మనుస్మృతికి 73 ఏండ్ల భారత రాజ్యానికి మధ్య అంతర్యుద్ధం కొనసాగుతుందన్నారు. స్వాతంత్రం ఉద్యమంతో ఏ మాత్రం సంబంధంలేని, జాతీయ జెండాను వ్యతిరేకించి, భారతదేశ రాజ్యాంగం ఈ దేశానికి పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్నదన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెనెక్కిన మోడీ సర్కార్ ఆ రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. లాభాలు వచ్చే పాడియావు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నదని, ఇప్పటికే 16 కీలక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసిందన్నారు. ప్రభుత్వ రంగం మొత్తం ప్రయివేటుపరం చేయడం ద్వారా దళిత, గిరిజన, బలహీన వర్గాల రిజర్వేషన్లకు గండి కొడుతున్నదన్నారు. నూతన విద్యా విధానం ముసుగు ధరించి పక్కా మనువాద విద్యా విధానాన్ని అమలు చేస్తుందన్నారు. దీంతో పేదలకు ఉన్నత విద్యను దూరం చేస్తుందన్నారు. ప్రశ్నిస్తే దేశద్రోహం, భిన్నిస్తే భౌతిక దాడి వంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. కేవీపీఎస్ గ్రేటర్ హైదరాబాద్ నగర ఉపాధ్యక్షులు ఎం.దశరథ్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ దళితులపై దాడులకు పాల్పడు తున్నవి ఆర్ఎస్ఎస్, బీజేపీ శ్రేణులేనని, రామోజీపేట, అల్మాస్ పూర్, గువ్వలేగికనిపెట్ట, పొట్టిపల్లి సింగాయపల్లి వంటి గ్రామాలలో ఆర్ఎస్ఎస్ శ్రేణులే దాడులకు పాల్పడ్డాయని విమర్శించారు. నేడు రాజ్యాంగం తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నదని, ఈ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన బీజేపీ నేతలు దాన్ని రద్దు చేయడం కోసం కుట్రలు చేస్తున్నారని చెప్పారు. ఆ రాజ్యాంగంలో ఒక్కొక్క పేజీ చింపేస్తున్నారని విమర్శించారు.



20మందితో నూతన కమిటీ

మహాసభల్లో కేవీపీఎస్ గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీని 20మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎం. దశరథ్, ఉపాధ్యక్షులుగా సీహెచ్.అజయ్ బాబు, జి.రాజు, ప్రధాన కార్యదర్శిగా టి.సుబ్బారావు, సహాయ కార్యదర్శులుగా బి.అనూష, ఏ.శ్రీనివాస్, విష్ణుమూర్తి, కె.కపాకర్, కమిటీ సభ్యులుగా యాదయ్య, స్వప్న, నర్సిహ్మా, సత్యనారాయణ, చబ్రదమౌళి, దశరథ్, సురేష్, సోమేశ్, అంజయ్య, లక్ష్మణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మరమ్మతులు చేపట్టిన మూన్నాళ్లకే కురుస్తున్న స్టేడియం

- లాలాపేట్‌లోని జయశంకర్ స్టేడియంలో మరమ్మతు పనులపై స్థానికుల అసంతృప్తి





నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పనితీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తార్నాక డివిజన్ పరిధిలోని లాలపెట్ ప్రో.జయ శంకర్ స్టేడియంలో గతేడాది వర్షాలకు నీరు లీక్ కావడంతో మరమ్మతులు చేపట్టారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గతంలో లీక్ అయిన రెండు చోట్ల మళ్లీ నీరు లీక్ అవుతూ వర్షం కురవడం గమనార్హం. దీనితో పలువురు స్థానికులు, వాకర్స్ ఇది చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టేడియం " రూఫ్ " మరమ్మతులు సుమారు రూ. 25 లక్షలు వెచ్చిం చి చేపట్టినా ఏడాది కాక ముందే ఇలా మళ్లీ లీక్ కావడం పని జరిగిన తీరు నాణ్యతకు అద్దం పడుతోందని వారు అంటున్నారు. మరోక వైపు ఆదివారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి స్టేడియం ఒక వైపు మినీ కుంటను తలపి స్తోన్నది. ప్రజాధనం దుర్వినియోగం చేసి నాసి రకమైన మరమ్మతులు చేపట్టిన సంబంధిత అధికారులు, గుత్తేదారుని పై చర్యలు చేపట్టాలని స్థానికులు, క్రీడాకారులు, వాకర్స్ కోరుతున్నారు.

సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ నాయకులు ముందుండాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-హైదరాబాద్

ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ నాయకులు ముందు వరుసలో ఉండాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్ పరిధిలోని వైయస్సార్ పార్క్ కాలనీలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ ఆలయం చైర్మెన్ శ్రీధర్ చారి, బీఆర్ఎస్ స్థానిక ఉపాధ్యక్షులు అహ్మద్‌తో పాటు కాలనీవాసులు పి శ్రీధర్ గౌడ్, ప్రేమలతా రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో సఫలమైనప్పుడే ప్రజాదరణ లభిస్తుందన్నారు. ఆత్మీయ సమ్మేళనం ద్వారా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని సూచించారు. నియోజకవర్గం లో వాడవాడల సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జై సింహ, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, మాజీ కార్పొరేటర్ నూట పద్మ నరేష్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు శివ ముదిరాజ్, లక్ష్మణ్ గౌడ్, రజిని గోరఖ్నాథ్, డివిజన్ మాజీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సదా శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

అత్యున్నత ర్యాంకులు సాధించిన 'అఛీవర్స్' విద్యార్థులు

- అఛీవర్స్ క్యాంపస్‌లో శిక్షణ పొంది విజయం సాధించిన విద్యార్థులు



జీషన్ అహ్మద్ జబీబీ,
ఉస్మానియా మెడికల్ కాలేజ్ స్కోర్: 657, ఆల్ ఇండియా ర్యాంక్: 284

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నగరంలోని డా. భాటియా మెడికల్ కోచింగ్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన అఛీవర్స్ క్యాంపస్ నుంచి 600 పైగా రాంకులతో విద్యార్థులు మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లను సాధించారు. ఈ సందర్భంగా అఛీవర్స్ క్యాంపస్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్స్ డాక్టర్ సాయి ఇంద్రసేన, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డిలు మాట్లాడుతూ.. ఎంతో మంది విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్ది వారి మద్దతుతో భారతదేశంలోనే అత్యుత్తమ క్యాంపస్‌గా నిలిచింది అఛీవర్స్ అన్నారు. ఈ క్యాంపస్ ద్వారా విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకోవడానికి రీడింగ్ రూమ్‌లు, ఫైనల్ ఎగ్జామ్‌లో ఎలాంటి పరీక్ష భయం లేకుండా ఉండడానికి ఆన్ లైన్ ఎగ్జామినేషన్ ల్యాబ్‌లను వారికి అందుబాటులో ఉంచామన్నారు. విద్యార్థుల సందేహాలకు ఎప్పటికప్పుడు ఫ్యాకల్టీ సంభాషించడం, రెగ్యులర్ మెంటార్ షిప్ అందించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు. విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ వారిని తమ కుటుంబంగా భావించి ప్రతీ విషయంలోనూ వారికి కోచింగ్ ద్వారా మద్దతు అందిస్తున్నామన్నారు. ఇక నీట్ పీజీ వచ్చాక 50 శాతం (ఆల్ ఇండియా కోటా) కోటాలో దేశ వ్యాప్తంగా ఏ రాష్టంలోనైనా సీటు సాధించే అవకాశం ఉందన్నారు. ఈ అచీవర్స్ క్యాంపస్ గురించి అతి ముఖ్య మైన విషయం ఏమిటంటే తెలుగు రాష్ట్రాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ కారణంగా వారు జాతీయ కోటాలో ఎక్కువ సీట్లను సాధిస్తున్నారని తెలిపారు. ఈ ఫలితంతో దేశవ్యాప్తంగా ఈ క్యాంపస్ అందరి దష్టిని ఆకర్షిస్తోం దన్నారు. హైదరాబాద్‌లోని అచీవర్స్ క్యాంపస్ కోసం భారతదేశం నలుమూలల నుంచి అనేక మంది విద్యా ర్థులు హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు.



ఆశ్రిత,
ఉస్మానియా మెడికల్ కాలేజ్, స్కోర్: 657, ఆల్ ఇండియా ర్యాంక్: 291



ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో కార్మికుల ధర్నా

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఏ కారణం లేకుండా సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ యూనియన్ సెక్రెటరీ ఎస్ శ్రీనివాస్‌ను విధుల నుంచి తొలగించిన ఎస్ఎస్‌సీ సెక్యూరిటీ సర్వీస్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని చెస్ట్ హాస్పిటల్ కార్మికులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపర్తి అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో ఎస్ఎస్‌సీ అనే సెక్యూరిటీ కాంట్రాక్టు వచ్చిన వారం రోజుల్లోనే, కార్మికులను, యూనియన్ నాయకులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. ఏ కారణం లేకుండా యూనియన్ సెక్రటరీ శ్రీనివాసులును విధుల నుంచి తొలగించారని తెలిపారు. సీనియర్ వర్కర్లను తొలగిస్తామని భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాలుగా ఈ హాస్పిటల్‌లో పనిచేసినటువంటి కార్మికులను ఇబ్బంది పెడుతున్నటువంటి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జీవో 60 ప్రకారం వేతనం రూ. 15,600 ఇవ్వాలని, ప్రతి నెలా 7వ తేదీన వేతనం ఇవ్వాలని, పండగ, జాతీయ సెలవులు, ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఏ ఒక్క కార్మికునికి అన్యాయం చేసినా హాస్పిటల్లో పనిచేసే వర్కర్లు అందరు కలిసి కార్మికులకు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, యూనియన్ నాయకులందరూ ధర్నాలో పాల్గొన్నారు .

బాలికలు సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలి

- సినీ హీరో మన్యం కృష్ణ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఆశ్రిత రెయిన్ బో బాలికల ఆశ్రమాన్ని హీరో మన్యం కష్ణ ఆదివారం సందర్శించారు. ఆశ్రిత రెయిన్ బో హోంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అమ్మాయిలు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకొని సమాజంలో పోటీని ఎదుర్కొని ధైర్యంగా అభివధి చెందాలని సూచించారు. సమాజంలో రుగ్మతలు తొలగి, హింసలను రూపు మాపలంటే, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసము ద్వారా నే సాధ్యమని చెప్పారు. తాను కూడా మీ లాగా నే చిన్నతనంలో నాన్నను కోల్పోయి ఆదరణ కరువై ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని హీరో అయ్యానని తెలిపారు. విద్యార్థులు అధైర్యపడవద్దని చెప్పారు. జర్నలిస్ట్ క్రాంతి కిరణ్, రెయిన్‌బో కమ్యూనిటీ బెస్ట్ కేర్ ప్రోగ్రామ్ కో- ఆర్డినేటర్ పర్వతాలు మాట్లాడుతూ.. కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ , కరాటే,యోగ లాంటి విషయాలలో. శ్రద్ధ వహించి దిన చర్యగా అలవాటు చేసుకోవాలన్నారు. మన్యం కష్ణ , క్రాంతి కిరణ్ హోంను సందర్శించి పిల్లలను మోటివేషన్ చేసి వారికి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. వి. పర్వతాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆశ్రిత సిబ్బంది రామస్వామి, నాగమణి, అనిత,సుజాత, సరసమ్మ ,పాల్గొన్నారు.

ప్రతీ పండుగకు ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం

- డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ప్రతి పండుగకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ముస్లీం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకొనే రంజాన్ పండుగకు ప్రభుత్వ పరంగా అందించే అవసమైన అన్ని ఏర్పాట్లు అందిస్తామని తెలిపారు. తార్నాక లోని తమ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, అధికారులు, మాజిద్ కమిటీ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం రంజాన్‌కు ముస్లీం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. రంజాన్ నేపథ్యంలో నెల రోజులపాటు చేసే ఉపవాసదీక్షల నేపథ్యంలో మసీదుల వద్ద రోడ్ల మరవ్మతులు, పరిసరాల పరిశుభ్రత, లైట్ ల ఏర్పాటు వంటి అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆటంకాలు లేకుండా నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్‌ను ఆదేశించారు. కొన్ని మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉందని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి కుక్కలను తరలించి సమస్యను పరిష్కరించాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. రంజాన్ ముగిసే వరకు ప్రతీ రోజు మసీదులలో ఇఫ్తార్ విందులు నిర్వహిస్తారని, వ్యర్థాలను వేసేందుకు ప్రత్యేక డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేసి ప్రతినిత్యం ఆ వ్యర్థాలను తరలించే విధంగా జరపాలని శానిటేషన్ అధికారులను డిప్యూటీ మేయర్ ఆదేశించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లో లెస్ పెటిట్స్ స్టోర్ ప్రారంభం

నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 2లోని లెస్ పెటిట్స్ స్టోర్‌ను రచయిత్రి అంజు పొద్దార్, ఔత్సాహిక ఆర్ట్ క్యూరేటర్ పింకీ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే గొడుగు కిందకు అన్ని రకాల పిల్లల దుస్తులు అందుబాటులో తీసుకురావటం గొప్ప విషయమని అభినందించారు. నగరంలో ఫ్యాషన్ భావాన్ని అభివృద్ధి చెందటం వలన వినియోగదారులు కొత్త స్టైల్స్‌తో తక్షణమే ప్రయోగాలు చేస్తున్నారని వారు తెలిపారు. లెస్ పెటిట్స్ అధ్యక్షురాలు స్వాతి సరాఫ్ మాట్లా డుతూ.. "బ్రాండ్ అనూహ్యంగా అభివృద్ధి చెందటం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పటికే ఢిల్లీ, ముంబైలలో ఉనికిని కలిగి ఉంది, 4వ స్టోర్‌ను హైదరాబాద్ లో ప్రారంభించడం మరో మైలురాయిని సాధించినట్టు అయ్యింది. ఇటీవలి సంవత్సరాలలో, ఢిల్లీ ముంబై తర్వాత, హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న ఫ్యాషన్ డెస్టినేషన్‌గా గుర్తింపు పొందింది. నగరంలో ఫ్యాషన్ భావాన్ని అభివృద్ధి చెందటం వలన వినియోగదారులు కొత్త స్టైల్స్‌తో తక్షణమే ప్రయోగాలు చేస్తున్నారు, ఇవి చివరికి పిల్లల దుస్తులలో కూడా విస్తరించాయి. అదేవిధంగా, ప్రీమియం కిడ్స్‌వేర్ సెగ్మెంట్‌కు ఊతమివ్వడంలో నగరం అంతర్లీన సంభావ్యత, పిల్లల కోసం ఎండ్-టు-ఎండ్ లగ్జరీ ఫ్యాషన్ ఉత్పత్తులను అందించాలనే మా బ్రాండ్ ప్రతిపాదనకు మంచి సూచన" అన్నారు.

పేపర్ లీకేజ్ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్ మెట్

25 లక్షల మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుకు విఘాతం కలుగుతున్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం అయిన చిత్తశుద్ధి ఉన్నా టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజ్ వ్యవహారంపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ నిరుద్యోగ సంఘాల చైర్మెన్ నీల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడారు. టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన గ్రూప్ 1, గ్రూప్ 2 తదితర పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీ అయ్యి పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, ఈ పేపర్ లీకేజీ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల పైన ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వం పైన నిందలు వేసుకుంటున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో దీనికి ఎవరు బాధ్యులు అన్న విషయం తేల్చాలన్నా రాష్ట్ర సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై త్వరలోనే ప్రధానమంత్రికి ఫిర్యాదు చేయాలనుకుంటున్నట్టు కృష్ణయ్య తెలిపారు. పోటీ పరీక్షల పేపర్ లీకేజీ లాంటి అవకతవకలు జరగడం వల్ల ఏబీసీడీలు రాని వ్యక్తులు డిప్యూటీ కలెక్టర్లైతే ఈ వ్యవస్థ ఏమవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ టీఎస్‌పీఎస్‌సీపై విద్యార్థులకు నమ్మకం కలగాలంటే ఈ వ్యవహారంపై ఎంతటి పెద్దవారు ఉన్నా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జసత్యం, బీసీ సంఘాల విద్యార్థి నాయకుడు వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికి తెలుగుదేశం'కు అపూర్వమైన స్పందన

- టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు గరిగే ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం అంబానగర్, న్యూ అశోక్ నగర్, సంజీవపురం, అల్లాడి రాజ్ కుమార్ నగర్‌లో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ పాల్గొని బస్తిలలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలు, స్కూల్ బిల్డింగులు, సీసీ రోడ్లు, మంచినీటి ట్యాంకులు, బోరింగులు, డ్వాక్రా గ్రూపులు, ఇండ్ల పట్టాలు తదితర ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంచుతూ తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వమైన స్పందన వచ్చిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈ సారి సికింద్రాబాద్ లో తెలుగు దేశం పార్టీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్ యాదవ్, నాయకులు మంద వెంకటస్వామి , పొట్టి శ్రీను, చంద్రమోహన్, రాజు , మంద మురళి , దేవేందర్, ప్రవీణ్ , టెంట్ హౌజ్ శంకర్ , సుధాకర్, అనిత , శశిరేఖ , వివిధ డివిజన్ల అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ , కాత విజయ్ కుమార్, .కష్ణ , తడక వినోద్ కుమార్ , నాయకులు విజయ్ , తరుణ్ కుమార్ , మురళికృష్ణ , లక్ష్మన్ ముదిరాజ్ , చందర్ ముదిరాజ్ , జియం.రమేష్ , చిరంజీవి రాజు , విక్రమ్ , సాయి , రవికాంత్, గణేష్ ,జేపీ. ప్రకాష్ నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులకు పట్టం కట్టారని ఇది శుభసూచకం అనిటీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ అన్నారు. అక్కడ ప్రజలు సీఎం జగన్ పాలన లో విసుగెత్తిపోయారని అందుకే తెలుగుదేశం పార్టీని ఆదరించినట్టు పేర్కొన్నారు.



క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు

- ఎస్ఆర్‌కే గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ శివరామక్రిష్ణ

నవతెలంగాణ-హైదరాబాద్

క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ఆర్‌కే గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ శివరామక్రిష్ణ విద్యార్థులకు సూచించారు. ఆదివారం బోలకూర్ డివిజన్ దేవునితోటలో ఎస్ఆర్ కె గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అనుబంధ సంస్థ సురభి బాలవిహార్ స్కూల్ స్వర్ణోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. సైనిక విన్యాసాలు, శ్రీకృష్ణుడి చరిత్ర తది తర సామాజిక దక్పథాల వేషధారణతో నిర్వహించిన కార్యక్ర మాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సంద ర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివరామ క్రిష్ణ మాట్లా డుతూ విద్యతోనే ప్రపంచాన్ని జయించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానో పాధ్యా యురాలు సుజాత, సురభి బాలవిహార్ స్కూల్ కో-ఫౌండర్ ఉపావల్లి, సభ్యులు మూర్తి, ట్రాస్మా అధ్య క్షుడు యాదగిరి శేఖర్రావు, ప్రధాన కార్యదర్శి మధు సూదన్, బీజేపి మహంకాళి జిల్లా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, భారతి వికాస్ సంపత్ తెలంగాణ అధ్యక్షుడు నరేందర్, బీజేవైఎం జాతీయ రోశాధికారి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'సుందరయ్య పార్క్ పనులను త్వరగా పూర్తి చేయాలి'



నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్‌లోని అతిపెద్ద పార్కుల్లో ఒకటైన సుందరయ్య పార్కు అభివృద్ధి కోసం 40 లక్షల నిధులు కేటాయించగా.. గత రెండు నెలలుగా పార్కులో గ్రీనరీ, వాకింగ్ ట్రాక్ అభివద్ధి పనుల పేరుతో మూసివేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఆదివారం బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జై సింహ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పది రోజుల్లో త్వరలో పూర్తిచేసి పార్క్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. సుందరయ్య పార్క్ వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సెంట్రల్ అధ్యక్షులు సలిపెల రమేష్ రెడ్డి, కార్యదర్శి నిరంజన్, బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు మోజెస్, దామోదర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటకష్ణ (బబ్లు) కిషన్ రావు, అహ్మద్ రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

చిన్నారులు, ఆడపిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

పసిపిల్లలు చిన్నారులు ఆడపిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం బంజారాహిల్స్ లోని బంజారా ఫంక్షన్ హాల్లో అటల్ బిహారీ వాజ్‌పెయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్తీ బేబీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చిన్నారులకు హెల్తీ కిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశానికి ప్రపంచానికి మహిళలు చిన్నారులు ఆడపిల్లలు పునాది లాంటివారని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ప్రతి పేదవాడికి ఐదు లక్షల ఆరోగ్య బీమా అందిస్తుందని తెలిపారు. ఇప్పటికీ కొందరు ఆడపిల్లలు వద్దని భావజా లంతో ఆస్పత్రులకు వెళ్లి మగ పిల్లా, ఆడపిల్లా అని అడగ డం శోచనీయమన్నారు. కొన్ని దేశాల్లో ఆడపిల్లలు మహిళలు లేకపోవడంతో వారు ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు తెలుసుకోవాలన్నారు. మనదేశంలో అవగాహన లేమితోనే అక్కడక్కడ జరుగుతున్న ఈ తప్పి దాలను తిప్పికొట్టాలని సూచించారు. బీజేపీ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, ఖైరతాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కేబీఆర్ పార్క్‌కు శిల్పి అందం చేకూర్చారు

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని కేబీఆర్ పార్కుకు శిల్పి అందాన్ని తెస్తున్నారని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. నగరానికి చెందిన ప్రముఖ దాతృత్వవేత్త పింకీరెడ్డి, ఫిక్కీ ఎఫ్ఎల్ఓ చైర్‌పర్సన్ శుభ్రా మహేశ్వరి ప్రధాన జంక్షన్‌లోని కేబీఆర్ పార్కులో ఆదివారం మహిళాశక్తికి గుర్తుగా స్మారక శిల్పం ఫైట్‌ను మేయర్ ప్రారంభించారు. స్మారక శిల్పం ఫైట్‌ను ఆవిష్కరించిన వెంటనే బెలూన్‌లను గాలిలోకి వదిలారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కేబీఆర్ పార్కుకు శిల్పి అందం తెస్తున్నారని, ఫైట్‌ను రూపొందించిన ఎఫ్ఎల్ఓ మంచి సంస్థ, దానితో చాలా కాలంగా అనుబంధం ఉన్నదన్నారు. ఎఫ్ఎల్ఓ వారి కార్యకలాపాల గురించి మరింత తెలుసుకుంటున్నానని తెలిపారు. కొన్ని సమయాల్లో, ఎఫ్ఎల్ఓ సంస్థలో చేరాలని భావిస్తున్నానని, మేయర్‌గా సమయం దొరకడం లేదని అన్నారు. భవిష్యత్తులో సంస్థలో చేరడానికి, వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి సహాయం చేస్తానని తెలిపారు. సామాజిక సేవ ద్వారా రాజకీయాల్లోకి వచ్చానని, అది తన హదయానికి దగ్గరగా ఉందని అన్నారు. ఎఫ్ఎల్ఓ టోపీలో ఈ ప్రాజెక్ట్ మరో రెక్క అని.. సుందరమైన కేబీఆర్ పార్క్ ముందు శిల్పం అందంగా కనిపిస్తుందన్నారు. ఫైట్ మహిళా సంరక్షక దేవదూతకు ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు. శిల్పం రూపాంతరం చెందుతుందని, ముందు నుంచి శిల్పం స్త్రీ శరీరానికి కవచాన్ని వర్ధిస్తుందని, మహిళా యోధుని రూపాన్ని సూచిస్తూ, శిల్పం మహిళల బలం, భద్రత, స్వేచ్ఛ ఆలోచనను కూడా సూచిస్తుందని వివరించారు. శిల్పి 12 అడుగుల పొడవు, స్టెయిన్‌లెస్ స్టీల్ నిర్మాణంతో తయారు చేయబడిందని, శిల్పి, డిజైనర్ శర్వారెడ్డి శిల్పిని ఎలివేట్ చేయడానికి కార్టెన్ స్టీల్ బేస్‌ను ఉపయోగించారని తెలిపారు. ఈ నిర్మాణం అందం, ఇది స్త్రీ రూపొందించబడిందని, ఒక స్త్రీ ద్వారా భావన చేయబడిందని, ఒక స్త్రీ ల్యాండ్‌స్కేపింగ్ చేయబడిందని, మహిళా సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తుందని, ఒక స్త్రీ ద్వారా ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణలో మహిళా వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలో సహకరించినందుకు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, తెలంగాణ ప్రభుత్వానికి శుభ్రా మహేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

ఇల్లు కోల్పోయిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130వ డివిజన్ పరిధిలోని సూరారం మైత్రి నగర్‌లో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, వడగండ్లతో కూడిన భారీ వర్షం కారణంగా ఇల్లు కోల్పోయిన నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ 130 డివిజన్ సీనియర్ నాయకులు మన్నె రాజు ఆదివారం బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించి, ఓదార్చారు. అండగా నిలుస్తామని హామీ



ఇచ్చారు. తనతోపాటు బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు, మహిళలు తదితరులు ఉన్నారు.

మంత్రి మల్లారెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కౌన్సిలర్ తుడుం గణేష్

నవ తెలంగాణ- మేడ్చల్

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి- కల్పన రెడ్డిల వివాహం వార్షికోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్ కుటుంబ సమేతంగా ఆదివారం మల్లారెడ్డి నివాసానికి తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సేవకు అంకితమై నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తన సేవలను



అందిస్తున్న ఆదర్శ దంపతులు కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కల్పన రెడ్డిలు భగవంతుని ఆశీస్సుల ఉండాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న మంత్రి మల్లారెడ్డి సేవలు మరువలేనివని కొనియాడారు.

ఆర్ఎస్ఎస్, బీజేపీలను ఎస్సీ, ఎస్టీ, బీసీలు నమ్మొద్దు

సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం,ఉమా మహేష్

నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తాలో దుందిగల్ గండిమైసమ్మ మండల బహుజన దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) సమావేశం బిక్షపతి అధ్యక్షతన, ఇందారపు ఎల్లయ్య నాయకత్వంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఏసురత్నం, ఉమా మహేష్‌లు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ హిందు మతం పేరుతో ప్రజలను విడగొట్టి ఎన్నికల్లో లబ్దిపొందుతుందే కానీ నిజంగా హిందువులకు చేసింది ఏమి లేదని కేవలం బడా వ్యాపారస్తులు అది కూడా గుజరాతీ వ్యాపారస్తులే లాభపడ్డారని అన్నారు.

ఆర్ ఎస్ ఎస్,బీజేపీ లు గత ఎన్నికలతో పాటు మళ్ళీ ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలను మోసం చెయ్యడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాయాని అందులో భాగంగానే నేడు అయా ప్రాంతాల వారిని ప్రాంతం పేరుతో,దేవుడి పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. పేద ప్రజలపై టాక్సను పెంచి వచ్చిన డబ్బులను ఆధాని,అంబానీ లాంటి వారికి రాయితీలను ఇవ్వడం అంటే బీజేపీ ఎవరిపక్షమో అర్థం చేసుకొని ప్రజలకు కూడా తెలియచేయాలని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక అన్ని



ప్రైవటపరం చేసి ఉన్న ఉద్యోగాలను తొలగించి నిరుద్యోగాన్ని పెంచారని అవి మాట్లాడకుండా మతం,కులం,బాషా,సంస్కృతి లాంటివి వాడుతు కుటిల రాజకీయం చేస్తున్నారని అన్నారు. మనుషులను కులం పేరుతో విభజించిన మనుధర్మ శాస్త్రాన్ని బీజేపీ ఆర్ఎస్ఎస్‌లు తమ రాజ్యాంగ గా పరిగణిస్తారని ఆ మనుధర్మ శాస్త్రం ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ లు శూద్రులుగా,అతి శూద్రులుగా ,అంటరాని వారిగా మనల్ని విడదీసిందని కావున ఎస్సీఎస్టీ బీసీలు బీజేపీ కి రాబోవు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా దుండిగల్ మండల అంబేద్కర్ బహుజన దళిత హక్కుల పోరాట సమితి నూతన కమిటి ని ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షుడిగా ఇందారపు ఎల్లయ్య కార్యదర్శిగా డా.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రమేష్, సాయి సహాయకార్యదర్శులుగా రాజు, రమేష్, లింగం ప్రసాద్, సలహదారుడిగా భిక్షపతి లను ఎన్నుకోవడం జరిగింది.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద 'ప్రగతి యాత్ర'

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ డివిజన్ చెరుకుపల్లి కాలనీ -1, చెరుకుపల్లి కాలనీ-2, కల్పన సొసైటీలలో పాదయాత్రలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలో "ప్రగతి యాత్ర'లో భాగంగా 26వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి కాలనీ-1, చెరుకుపల్లి కాలనీ-2, కల్పన సొసైటీలలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి పాదయాత్ర చేస్తూ... పూర్తిచేసిన సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు పరిశీలించారు. అనంతరం చెరుకుపల్లి కాలనీ మెయిన్ రోడ్‌లో వర్షపు నీరు నిలువకుండా చర్యలు, మిగిలి ఉన్న రెండు రోడ్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా... అక్కడే ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలిచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాటిపై వెంటనే చర్యలు చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరావు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నియోజకవర్గం బీఆర్ఎస్



యూత్ ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, సురేందర్ రెడ్డి, బాలయ్య యాదవ్, నజీర్, రమణ రెడ్డి, మత్స్యందర్, యాదగిరి, సురేష్, ఉమేష్,లింగారెడ్డి, మనోహర్, ప్రభాకర్ రెడ్డి, ఈశ్వర్, సాయి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రావు, శంకర్, రామ్ చందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనను అంతమొందించాలి

వైఎస్ఆర్‌టీపీ మేడ్చల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాకాల దానియేలు

వైఎస్ఆర్‌టీపీ ఎంసీపల్లి మండల అధ్యక్షులు గా కవాడి ప్రకాష్

నవతెలంగాణ-శామీర్‌పేట

కేసీఆర్ అవినీతి పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైందనివై ఎస్ఆర్‌టిపి మేడ్చల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాకాల దానియేలు ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఆదివారం వైఎస్ఆర్‌టిపి మేడ్చల్ నియోజకవర్గ కో ఆర్డినే టర్ పాకాల దానియేలు ఆధ్వర్యంలో మూడు చింతలపల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌టిపి మూడుచింతలపల్లి మండల అధ్యక్షులు గా లక్ష్మాపూర్



గ్రామానికి చెందిన కవాడి ప్రకాష్ ను నియమించారు. అదేవిధంగా మేడ్చల్ నియోజకవర్గం రైతు విభాగం కో ఆర్డినేటర్ గా వడ్డేపల్లి యాదిరెడ్డి ని నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వటెం పెంటయ్య బందేల నర్సయ్య, దర్శన్, రమేష్, శ్రీకాంత్, అంజయ్య, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం

నవతెలంగాణ - బాలానగర్

రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగాలని పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ సంబంధించి నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన దీక్షకు నిరుద్యోగ నిరసన దీక్షకు పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం తన అనుచరులతో కలసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేసీఆర్ రాక్షస పాలనకు ఓ నిరుద్యోగి బలయ్యాడని, రాత్రింబవళ్లు కష్టపడి గ్రూప్ -1 కు ప్రిపేరైన సిరిసిల్లకు చెందిన నవీన్ కుమార్ తాజా లీకేజీ పరిణామాలతో తీవ్ర మనస్థాపానికి గురై ఉరికొయ్యకు వేలాడాడని, దీనికి కేసీఆర్ పై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యం కోల్పోకుండా పోరాటం చేయాలని,



అందుకు కాంగ్రెస్ పార్టీ అండ ఎప్పుడూ ఉంటుందన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వెనుకాల ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని, టీఎస్పీఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని, టీఎస్పీఎస్సీ ఛైర్మెన్‌ను వెంటనే తొలగించాలన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంలో కేటీఆర్ రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

ఐడీపీఎల్ ఉద్యోగులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - బాలానగర్

ఐడీపీఎల్ ఉద్యోగులను ఇండ్లు ఖాళీ చేయమని కేంద్ర ప్రభుత్వ అధికారులు నోటీసులు జారీచేయడం ఏమాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే వివేక్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఐడీపీఎల్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఉద్యోగులను ఖాళీ చేయించడం బాధాకరమని, ఎట్టి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి ఎదిరొడ్డి నిలుస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి భరోసా కల్పించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఐడీపీల్ పరిశ్రమ దేశానికి సంపాదనిచ్చిందని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. ప్రభుత్వ భూములను, పరిశ్రమలను అమ్మకానికి పెట్టి నమ్ముకున్న ఉద్యోగులను రోడ్డుమీద పడేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏనాడు ప్రజల పక్షాన ఆలోచించలేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృధి చేసే నాయకులపైన ఈడి కేసులు, కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించి బెదిరించే ధోరణితో కేంద్ర ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తూ పరిపాలన సాగిస్తుందని దుయ్యబట్టారు. దొంగలను బీజేపీ పార్టీలో చేర్చుకుంటుందని ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపించారు. ఎన్ని అడ్డంకులెదురైనా ఐడీపీఎల్ ఉద్యోగస్తులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వివేకానంద గౌడ్ హామీ ఇచ్చారు.



మంత్రి మల్లారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ కవిత

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని నూతనకల్ గ్రామ అభివృద్ధికి పది లక్షల రూపాయలు సీడీపీ నిధులు మంజూరు చేసిన మంత్రి మల్లారెడ్డికి సర్పంచ్ కవిత జీవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం మంత్రి మల్లారెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సర్పంచ్ కవిత జీవన్ దంపతులు మంత్రి మల్లారెడ్డి దంపతులకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ రజిత రాజ మల్లారెడ్డి, పీఎస్‌సీఎస్ ఛైర్మెన్ సద్ది సురేష్ రెడ్డి,మండల కో ఆప్షన్ రుక్సానా యూనిస్ పాష,డబిల్ పూర్ గ్రామ సర్పంచ్ గీత భాగ్యరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు గౌస్ పాష, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,మండల నాయకులు అశోక్, విప్లవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూడూరు గ్రామంలో ఘనంగా మల్లన్న జాతర



కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో మల్లన్న జాతర కళ్యాణ మహోత్సవం ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాన్ని గ్రామ యాదవ సంఘం, సర్పంచ్ బాబుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం మల్లన్న క్యాతమ్మల కళ్యాణం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం అగ్నిగుండాలు, బండ్ల బోనాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు స్వామివారికి ప్రత్యేకంగా పోనాలు చేసి ఒగ్గుడొళ్ళ తాళాలు పోతరాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలు మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్ళి స్వామి వారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా పూడూరు, గోసాయిగూడ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి సర్పంచ్ బాబు యాదవ్ తో కలిసి భూమి పూజ చేశారు.యాదవ సంఘం భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తున్నట్టుగా మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చీర్ల రమేష్,వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్,ఎంపీటీసీ నీరుడి రఘు, కౌన్సిలర్లు దేవ,జంగ హరికృష్ణ యాదవ్,బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సుదర్శన్,వార్డు సభ్యులు,యాదవ్ సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం చేసిన తిరుగుబాటుకు వెట్టి చాకిరిని కూల్చగలిగాం

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం, కామ్రేడ్ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ వర్థంతి సందర్భంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ ఆఫీస్ కేంద్రంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ జిల్లా కార్యదర్శి పి.సత్యం ...జిల్లాలో మాట్లాడుతూ అమరుల వీరత్వం మరువలేనివన్నారు. దేశంలోని దక్షిణాది ప్రాంతంలోని కేరళ రాష్ట్రంలో పార్టీ ఎదుగుదలకు కామ్రేడ్ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ యొక్క పాత్ర అమూల్యమైనదని చెప్పారు. దేశంలోనే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీనే ఉంటే 1954 వామపక్ష ప్రభుత్వం మొదటిసారి కేరళ రాష్ట్రంలో రాగా కేరళలో ఆయన ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. అక్కడ విద్య, వైద్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో నైజాం రాజుల అరాచకాలు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి ఇవ్వాలని జరిగిన మహోతర రైతంగా సాయుధ పోరాటంలో దళ నాయకురాలుగా పనిచేసిన మట్టి మనిషి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు. వేల ఎకరాలు పేదలకు పంచారని అలాంటి వాళ్ళ నుండి పోరాటాలు నేర్చుకొని వారు కోరుకున్న ఆశయాల కోసం అందరం కృషి చయడం వారికి నిజమైన నివాళిని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్, చింతల యాదగిరి, ఐలపురం రాజశేఖర్, సబిత, వెంకట్, ఎన్ శ్రీనివాస్ , ఎం నరేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
O.S.No. 85 OF 2023

Between:
Niyamath Bano & 2 others .....Plaintiffs
And
The Tahsildar
Uppal Mandal,Hyderabad & another ... Defendants
To
All concerned

NOTICE

Please take notice that the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late MD. SARWAR KHAN was passed away on 26.10.2021 in respect of the property i.e All that the piece and parcel of Residential Plot No.98, an extent of 325 Sq.yards, in Sy.No.60,situated at Meerpet Village & Panchayath, Uppal Mandal, in Hyderabad East, R.R. District and bounded by: North: Plot Nos.99 & 100, South: Plot No.97, East 25ft Wide Road, West: 100 ft Main Road ECIL and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 03.04.2023 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //
Smt.G.VIJAYA LAKSHMI
Advocate

IN THE HON'BLE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL- MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S. NO: 915 OF 2022

BETWEEN:
Kalva (Janapatla) Pavani Kumari & Others ....Plaintiffs
AND
1.Janapatla. Venkat satyanarayana, S/o. Venkatrao, Aged: 70 Years, Occ: Retd. Employee,
2.Peravali (Janapatla) Suryakumari, W/o. Janapatla.Venkatsatyanarayana, Aged: 66 Years, Occ: Retd. Employee, Both the Defendants 1 & 2 are residing at: R/o. Flat.No. 108, D-Block, Shanta Sriram, Satelite Township, Pipeline Road, Quthbullapur, Jeedimetla, K.V.Ranga Reddy District.
3.The TAHSILDAR, Quthbullapur Mandal, HYDERABAD. Medchal-Malkajgiri Dist, T.S
4.ALL CONCERNED.
.......Defendants

GENERAL NOTICE BY PUBLICATION

Whereas the above named Plaintiffs filed the above Suit for Declaration that the plaintiffs are legal heirs/family members of deceased JANAPATLA. SUNDEEP and other reliefs. The Hon'ble court ordered to issue General Notice to All Concerned by way of publication. Hence any person has got any objection for the same appear before the Hon'ble court either personally or through an advocate at 10.30 a.m on 24-03-2023. Failing which the matter will be heard and determined in your absence. Hence this notice.

HG.DATE: 24-03-2023
// B.O.C.//
KANDARPA VANI
ADVOCATE
H.NO.8-4-370/465,RAJNAGAR, BORABANDA, HYDERABAD.
CELL: 9346122789
9346555655

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR
O.S.No. 175 OF 2020

Between:
Addettla Padma and another ....Plaintiffs
AND
The Tahasildar, Shamshabad Mandal
And All Concerned ....Defendants
To,
All Concerned

Please take notice that the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heir of **Late ADDETTLA BHASKAR**, who died on 09-10-2017 in respect of Suit Schedule Property and the same has been posted on 24-03-2023. If any person(s) having any objection or claims, they may appear on 24-03-2023 at 10:30 AM, either in person or through advocate, Otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY

All that the Plot No. 21 (Kiosk) in phase-I, at Mini Shopping Complex of the Vanasthalipuram Residential complex, adm 16.00 sq.Mtrs existing two floors, Survey No. 201 of Sahebnagar Kalan Village, Hayath nagar Mandal, Ranga Reddy Districtand bounded by :North : Plot No. 20, South : Plot No. 22
East : 4.00 Mtr. wide road
West : Plot No. 16

\\ **By order of the court** \\
M/s. S. SRINIVAS
Advocate,
Office: H No. 23-72/2/1,
Madhuranagar Colony,
Shamshabad,
Ranga Reddy District
Cell : 9848 333 864

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
O. S. NO. 948 OF 2023

BETWEEN: -
B. Saritha, and others. .... Plaintiff.
AND
Bank of Baroda,
Rep. by its Branch Manager, and another. ..... Defendants.
To,
ALL CONCERNED
..... Defendant No. 2.

Please take notice that the Plaintiffs have instituted the above suit for issue of Legal Heir Certificate of deceased B. Sanjay Kumar who expired on 17-8-2022 and same is stand posted to 20-03-2023 for appearance/objections of All concerned. If any person or persons, relatives, or kinsman of the aforesaid deceased person have any objections or desire to oppose the issuance of Legal Heir Certificate /Decree, may appear and file their objections if any, either in person or through Advocate at 10:30 AM on 20-03-2023 before the Hon'ble Court failing which the matter will be proceeded as per Law. Now you are hereby required to be present either in person or through Advocate at 10:30 AM on 20-03-2023 before the Hon'ble Court failing which the matter will be proceeded as per Law.

//BY THE ORDER OF THE COURT//
DEVI KISHAN,
VIJENDER SINGH,
ANIL KUMAR REDDY,
ADVOCATES
CELL NO. 9966133043.
OFFICE AT D.NO. 23-4-482/16,
SULTAN SHAHI, HYDERABAD -65

IN THE COURT OF THE XIII ADDITIONAL DISTRICT JUDGE: NARASARAOPET
I.D.O.P. NO. 61/2022

BETWEEN:
Davala Nagaraju ....Petitioner
AND
Davala@ Kondamudi Keerthi Priya ....Respondent
To
Davala@Kondamudi Keerthi Priya, W/o Nagaraju, D/o Kondamudi Rajasekhar R/o Flat No. 108, 1st Floor, Raj Manson, Sanjaygandhi Nagar, Yallareddyguda, Opp. HMWS & SW, Hyderabad - 500 073, Telangana State.

సదరు పై నెంబరు I.D.O.P. పిటిషన్ నందు పిటీషనర్ విడాకులు కోరుతూ పిటీషన్ శ్రీ కోర్టు వారి ఎదుట దాఖలు చేసుకొనగా, రెస్పాండెంట్ అయిన మీకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి నుండి అనేక పర్యాయములు కోర్టు వారి ఎదుట హాజరు అగు నిమిత్తం కోర్టు వారు నోటీసులు పంపించినను. పిటీషనర్ని నష్టపరచు దురుద్దేశ్యంతో కోర్టు నోటీసులు తీసుకోనక రెస్పాండెంట్ అయిన మీరు కాలయాపన చేయుచున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా. మీకు నోటీసు నిమిత్తం తెలియుజేయుటకు గాను, ది. 28-03-2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కాగా మీరు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట ది. 28-03-2023వ తేదీన స్వయంగా గాని, లేదా మీ తరుపున ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
శ్రీ జి. కన్నారావు, MA, LL.B.
పిటిషనర్ తరుపున న్యాయవాది
నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
సెల్ 9000499457.

IN THE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: LB.NAGAR
I.A.NO 540 of 2022
IN
I.A.NO 136 of 2022
IN
O.S.No. 356 of 2009

Between:
Tummalapally Prashanth Reddy & another
...Petitioners/Petitioners/Plaintiffs
And
M/S G.PR Housing Pvt.Ltd.Rep. by its Project Manager & others
...Respondents/Respondents/Defendants
To,
Smt.Bandaru Shilpa W/o B.Anjaiah, R/o Flat No.101,Sunrise Apts, Road No.04,Laxmi Nagar Colony Kothapet ,Saroor Nagar, Ranga Reddy Distrct

Please take notice that the above mentioned I.A.No 540 of 2022 in I.A.No 136 of 2022 in O.S.No.356 of 2009 filed by the Petitioners/Plaintiffs against you. U/O IX Rule 4 R/w sec 151 Of C.P.C. to restore the I.A.No 136 of 2022 (and main suit for seeking declaration of registered sale deed bearing document No. 6721/2003 and consequential rectification deed bearing doc No.12134 /2003.) and the matter is posted for your appearance on 27-03-2023 at 10-30 AM. before the above said Court. Therefore you are directed to appear on the said date and time either in person or through authorized Advocate else the matter will be decided as per the material available on recode.

(BY ORDER OF THE COURT)
Mohan Reddy
Advocate
H.No. 17-1-391/S/260
Singareni Colony,
Saidabad, Hyderabad

బీజేపీని రాష్ట్రంలోకి రానివ్వొద్దు

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర ఆదివారం మూడోరోజు ములుగు, భద్రాద్రి కొత్తదూడెం జిల్లాల్లో సాగింది. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాల్లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల మండలంలో బహిరంగ సభలను నిర్వహించింది. చర్లలో ప్రజలనుద్దేశించి తమ్మినేని మాట్లాడుతూ కాషాయ పార్టీని రాష్ట్రంలో అడుగుపెట్టనివ్వకుండా వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర పార్టీలు కృషి చేయాలని కోరారు. 2014లో అధికారంలోకి రాకముందు మోడీ అనేక వాగ్దానాలు ఇచ్చారని చెప్పారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామనీ, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామనీ, రూ.80 లక్షల కోట్ల నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్‌లో రూ.15 లక్షలు జమచేస్తామంటూ హామీలిచ్చారని గుర్తు చేశారు. ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని చెప్పారు. ప్రతిపక్షాను అణచివేస్తున్నారనీ, ప్రశ్నించే వారిపై రాజద్రోహం కేసులు పెడుతున్నారని అన్నారు. మతచిచ్చును పెంచి లౌకికత్వాన్ని ప్రమాదంలో పడేశారని విమర్శించారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నారని చెప్పారు. ముస్లిం, క్రిస్టియన్లు ఈ దేశంలో ఉండొద్దనీ, ఒకవేళ ఉన్నా మెజార్టీగా ఉన్న హిందూ మతానికి లొంగి ఉండాలంటున్నారని వివరించారు. మనువాదం పేరుతో చాతుర్వర్ణ వ్యవస్థ, కులవ్యవస్థ అలాగే కొనసాగాలని చూస్తున్నదని అన్నారు. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే ఎన్నిక, ఒకే మతం అంటున్న బీజేపీ ఒకే కులం అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. ఇలాంటి ప్రమాదకరమైన పార్టీలోకి ఈ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ ఒకరు బీజేపీలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అది దుర్మార్గమైన పార్టీ అని అన్నారు. దానిపై ఆ పార్టీలోకి వెళ్లేవారు ఆలోచించాలని కోరారు. వనవాసి పేరుతో గిరిజనులను బీజేపీ ఆకర్షిస్తున్నదని వివరించారు. గిరిజనుల ప్రథమ శత్రువు బీజేపీ అని విమర్శించారు. వనవాసీ అంటున్నది తప్ప ఆదివాసీలు అని ఒప్పుకోవడం లేదన్నారు. అలా అయితే ఈ దేశానికి మొదటి మనుషులు గిరిజనులే అవుతారనీ, దాన్ని ఆ పార్టీ అంగీకరించబోదని వివరించారు. ఈ దేశానికి మొదటి మనుషులు ఆర్యులన్నది వారి అభిప్రాయమన్నారు. ఈ దేశ చరిత్రను వక్రీకరిస్తున్నదని విమర్శించారు. సిలబస్‌ను మారుస్తున్నదని చెప్పారు. గర్భ సంస్కార్ పేరుతో పిండ దశలోనే పాఠాలు చెప్పాలని భావిస్తున్నదని అన్నారు. మతఛాందస భావాలను పెంచిపోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బీజేపీని తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏడేండ్లపాటు మోడీని సమర్థించిన కేసీఆర్ ఇప్పుడు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. 2024లో బీజేపీని గద్దెదించడమే లక్ష్యమంటూ ప్రకటించారని అన్నారు. సీపీఐ, సీపీఐ(ఎం)ను వచ్చే ఎన్నికల్లో కలుపుకుని పోతామన్నారని గుర్తు చేశారు. బీజేపీ ఎత్తుగడలను చిత్తుచేసింది, మునుగోడులో ఆ పార్టీని ఓడించింది కమ్యూనిస్టులేనని ఉద్ఘాటించారు. బీఆర్‌ఎస్‌ను సమర్థించినంతమాత్రాన రాష్ట్ర ప్రభుత్వం చేసే తప్పులను సమర్థించినట్టు కాదన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, పోడు భూములకు పట్టాలు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ధరణిలో లోపాలను సరిదిద్దకపోతే, ప్రజలకు నష్టం చేస్తే పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ సక్రమంగా ఉంటే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీతో కలిసి పనిచేస్తామన్నారు.

వాడుకుని కరివేపాకులా తీసేయాలని చూస్తే మిరపకాయలా మారతామని చెప్పారు. బీజేపీ ప్రమాదాన్ని ప్రజలకు వివరించడం కోసమే ఈ యాత్ర చేస్తున్నామని వివరించారు. పోరాటాల ఫలితంగానే పోడు భూములకు పట్టాలిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. శాటిలైట్ సర్వే ఆధారంగా, గొత్తి కోయలకు, నక్సలైట్లకు సహకరిస్తున్నారంటూ పట్టాలివ్వబోమంటూ ప్రకటించడం సరైంది కాదని చెప్పారు. పోడు సాగుదార్లందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన పేదలందరికీ ఇండ్లస్థలాలివ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షలు, కేంద్రం రూ.పది లక్షలు కలిపి ఇంటి నిర్మాణం కోసం రూ.15 లక్షలివ్వాలని సూచించారు. భద్రాచలంలో ఏడుసార్లు గెలిచామనీ, వచ్చే ఎన్నికల్లో ఈ గడ్డపై ఎర్రజెండా రెపరెపలాడాలని ఆకాంక్షించారు.





అదానీ కా అమృత్ మహెూత్సవాలు : పోతినేని

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అవుతున్న సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహెూత్సవాలను నిర్వహిస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జనచైతన్య యాత్ర బృంద నాయకులు పోతినేని సుదర్శన్ అన్నారు. కానీ అదానీ, అంబానీకా అమృత్ మహెూత్సవాలు జరిగాయని విమర్శించారు. మోడీ పాలన వారిద్దరికే ఉపయోగపడుతున్నదని చెప్పారు. ప్రజలు, కష్టజీవులు, కార్మికులు, మహిళలు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు వ్యతిరేకంగా పాలన ఉందన్నారు. పోరాడే వారిని అణచివేస్తున్నారనీ, ప్రశ్నించే వారిని చంపేస్తున్నారని వివరించారు. వరవరరావు, సాయిబాబాను జైల్లో నిర్బంధించారనీ, గౌరీలంకేష్, కల్బుర్గి చంపడమే అందుకు నిదర్శనమనీ చెప్పారు. పెగాసస్ పేరుతో స్పైవేర్ సాఫ్ట్‌వేర్‌తో న్యాయమూర్తులు, ప్రతిపక్ష నాయకులు, మేధావులు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని విమర్శించారు. ఒకే మతం అంటున్న బీజేపీ ఒకే కులం అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. కులనిర్మూలన జరిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ చెప్పినా దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి బలపడాలని చూసే బీజేపీని గద్దెదించడమే తమ లక్ష్యమని చెప్పారు. సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోడు భూములతోపాటు వలస ఆదివాసీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అర్హులందరికీ పోడు భూములకు పట్టాలివ్వకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) చర్ల మండల కార్యదర్శి కారం నరేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నాయకులు పుల్లయ్య, బ్రహ్మచారి, మచ్చా రామారావు, మురళి, సమ్మక్క, తాటి నాగమణి, చర్ల ఉప సర్పంచ్ శివ, వార్డు మెంబర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

కారుమబ్బులో కాంతిరేఖ సీపీఐ(ఎం)

మూడోరోజుకు చేరిన జనచైతన్య యాత్ర

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కారుమబ్బులో కాంతిరేఖ సీపీఐ(ఎం) చేపట్టిన జనచైతన్య యాత్రకు దారిపొడవునా ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. ఈ క్రమంలో ఏటూరు నాగారం అడవిలో ఎర్రజెండా రెపరెపలాడింది. బైక్ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. సీపీఐ(ఎం) జన చైతన్య బస్సు యాత్ర ఆదివారం నాటికి మూడోరోజుకు చేరుకుంది. ఉదయం ములుగు జిల్లా పస్రాలో ప్రారంభమైన ఈ యాత్ర వాజేడు, వెంకటాపురం మండలాల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. ఉదయం వాజేడు, మధ్యాహ్నం వెంకటాపురం, సాయంత్రం చర్ల మండలాల్లో బహిరంగ సభలను నిర్వహించారు. బస్సుయాత్రలో వందలాది మంది నిర్వహించిన బైక్‌ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. యాత్ర సందర్భంగా విడుదల చేసిన జనచైతన్య పాటలు ఆలోచింపచేస్తున్నాయి. ప్రజానాట్య మండలి కళాకారులు సభ ప్రారంభానికి ముందే వేదిక వద్దకు వెళ్లి ఆటా, పాటలతో అక్కడి ప్రజలను జాగతం చేస్తున్నారు. దేశానికి బీజేపీ ఎంత ప్రమాదకరంగా పరిణమించిందనే విషయాన్ని ప్రజలకు విడమరచి చెబుతున్నారు. మరికొందరు కార్యకర్తలు కరపత్రాలు పంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అప్రజాస్వామిక విధానాలను వివరిస్తున్నారు. దేశంలో ఆ పార్టీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ... కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ...రాజకీయ లబ్ధిపొందుతున్న వైనాన్ని వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు.

ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు
బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టడమే ప్రధాన లక్ష్యం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు

నవతెలంగాణ-వెంకటాపురం/గోవిందరావుపేట

ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ,ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నిస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. సీపీఐ(ఎం) ప్రజా చైతన్య యాత్ర ఆదివారం మధ్యాహ్నం వెంకటాపురం చేరుకుంది. వెంకటాపురం మండలం ప్రారంభం నుంచి అబేద్కర్ సెంటర్ వరకు సుమారు 500పైగా ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర గ్రామం నుంచి బయలుదేరిన బస్సు చైతన్య యాత్ర తాడ్వాయి, చిన్న బోయినపల్లి, ఎటూరు నాగారం మీదుగా వెంకటాపురం, వాజేడు మండలాల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ములుగు జిల్లాల్లోని ఆయా మండలాల్లో జరిగిన సభల్లో పోతినేని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టడంతో పాటు వారికి లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతున్నదని విమర్శించారు. దేశమంటే అంబానీ, అదానీలా సొత్తుగా మార్చేశారన్నారు. నూనెలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్‌తో సహా ఇతర అన్ని నిత్యావసర సరుకుల ధరలు పెంచారన్నారు. 2014లో రూ.410 ఉన్న గ్యాస్ బండ ధర నేడు రూ.1250కు పెరిగిందన్నారు. ప్రభుత్వ భూములను, మార్కెట్లను పరిశ్రమలను, ఉపాధి కల్పించే ఇతర అన్ని రంగాలను కార్పొరేటీకరణ చేస్తున్నారని తెలిపారు. ప్రపంచ మానవ అభివృద్ధి ఆకలి సూచీలో మన దేశం 141వ స్థానానికి దిగజారిందన్నారు. రైతాంగానికి ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం రూ.6000 ఇస్తూ ఎరువులపై కోట్లలో సబ్సిడీని తగ్గించి రేట్లు పెంచి దోపిడీ కొనసాగిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో కోతలు పెడుతూ కూలీల శ్రమను దోచుకుంటుందని వాపోయారు. పన్నువేసే అధికారాన్ని కేంద్రమే తీసుకొని రాష్ట్రాలకు డబ్బులు ఇవ్వకుండా చేస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాలకి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. వ్యవసాయ పంటలకు కనీసం మద్దతు ధరల చట్టం చేయాలని, ఏక కాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఒకే భాష, ఒకే సంస్కృతి పేరుతో జ్యోతిషాన్ని, సంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా మార్చి హిందేతర మతాలపై దాడులు చేయిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థను అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నిస్తున్నదన్నారు. బీజేపీని ఓడించడం కోసం బీఆర్‌ఎస్‌తో జత కట్టినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ హామీలు అమలు చేయకుంటే పోరాటం తప్పదన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పతనమే లక్ష్యంగా ఈ యాత్రను చేపట్టినట్టు తెలిపారు. సీపీఐ(ఎం) చేపట్టిన వెంకటాపురంలో జరిగిన సభలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తోట మల్లికార్జున రావు, బీఆర్‌ఎస్ నాయకులు పిల్లరి శెట్టి మురళి సంఘీబావం తెలిపారు. యాత్రలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి మచ్చ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బందు సాయిలు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



నవచిత్రం



మరో యాక్షన్ ఎంటర్‌టైనర్



విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరి

యువ కథానాయకుడు విశ్వక్ సేన్ కొత్త సినిమా ఆదివారం ఆరంభమైంది. ఇది ఆయన 10వ సినిమా. ఈ సినిమాని ఆయన నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడితో చేస్తున్నారు. ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రామ్ తాళ్లూరి భార్య రజనీ క్లాప్ ఇవ్వగా, రచయిత, దర్శకుడు మచ్చ రవి కెమెరా స్విచాన్ చేశారు. దర్శకుడు రవితేజ ముళ్లపూడి తొలి షాట్‌కి దర్శకత్వం వహించారు. నిర్మాత రామ్ తాళ్లూరి దర్శకుడికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సరసన మీనాక్షి చౌదరి నటిస్తోంది. ఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ,'రామ్ తాళ్లూరి నా ఫేవరేట్ ప్రొడ్యూసర్. ఇది నా పదో చిత్రం. ఇది కామెడీ యాక్షన్ ఎంటర్ టైనర్. ఇప్పటి వరకూ నేను చేసిన సినిమాలతో పోల్చితే భిన్నంగా ఉంటుంది. ఏప్రిల్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెడుతున్నాం. కొత్త దర్శకుడు రవితేజ చాలా టాలెంటెడ్. సినిమా చాలా పెద్ద విజయం సాధిస్తుంది' అని అన్నారు.'నన్ను నమ్మి సినిమా ఇచ్చిన విశ్వక్ సేన్‌కి, నిర్మాతకి కృతజ్ఞతలు' అని దర్శకుడు రవితేజ చెప్పారు. నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, 'ఈ సినిమా ప్రేక్షకులు, అభిమానుల అంచనాలకు తగ్గకుండా ఉంటుంది' అని చెప్పారు.

భయ పెడుతూనే నవ్విస్తా..



కాజల్

కాజల్ అగర్వాల్, రాధిక శరత్ కుమార్, యోగిబాబు ప్రధాన తారాగణంగా రూపొందిన సినిమా 'కోస్టి'. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ విడుదల చేస్తోంది. ఉగాది సందర్భంగా ఈ నెల 22న తెలుగు ప్రేక్షకుల ముందుకు సినిమాను తీసుకు వస్తోంది. కళ్యాణ్ దర్శకుడు. ప్రభుదేవా 'గులేబకావళి', జ్యోతిక 'జాక్ పాట్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను సైతం ఆయన ఆకట్టుకున్నారు. హారర్ కామెడీగా 'కోస్టి' తెరకెక్కింది. ఇందులో తండ్రి కుమార్తె మధ్య అనుబంధాన్ని కూడా చూపించారు.

ఆరతి పాత్రలో కాజల్ అగర్వాల్, గ్యాంగ్‌స్టర్ దాస్‌గా దర్శకుడు కెఎస్ రవికుమార్ చేశారు. పోలీస్ కథకు, దర్శకుడు కావాలని ప్రయత్నించే యోగిబాబు పాత్రకు సంబంధం ఏమిటి? అనేది ఆసక్తికరం. సినిమాలో రిడిన్ కింగ్ స్లే, తంగదొరై, జగన్, ఊర్వశి, సత్యన్, ఆడు కాలం నరేన్, మనోబాల, రాజేంద్రన్, సంతాన భారతి, దేవదర్శిని వంటి భారీ తారాగణం ఉంది. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మాట్లాడుతూ, 'ఇందులో హారర్, కామెడీతో పాటు థ్రిల్ ఇచ్చే అంశాలు ఉన్నాయి. ప్రేక్షకులు ఉలిక్కిపడి సన్నివేశాలు ఉన్నాయి. అభినయానికి ఆస్కారం ఉన్న పాత్రను కాజల్ అగర్వాల్ పోషించారు. తెలుగు ప్రేక్షకులకు బాగా తెలిసిన యంగ్ తమిళ హీరో అతిథి పాత్రలో కనిపిస్తారు. ఆయన క్యారెక్టర్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తుంది. సామ్ సిఎస్ సంగీతం చిత్రానికి ప్రధాన ఆకర్షణ' అని తెలిపారు.



కీర్తి సురేష్, నాని

దేశం మొత్తం ఎదురు చూస్తోంది

నాని నటించిన పాన్ ఇండియా చిత్రం 'దసరా'. శ్రీకాంత్ ఒదెల దర్శకత్వంలో, కీర్తి సురేష్ కథానాయికగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 30న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శనివారం మీడియాతో ముచ్చటించింది.

ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ, 'సతీష్ మాస్టర్ ఈ సినిమాతో బిజీ అయిపోతారు. సుధాకర్ సినిమా ఆరంభం నుంచి సపోర్ట్ చేశారు. నిర్మాతకు అసలైన రివార్డ్‌లు, అవార్డులు మొదలవుతాయని భావిస్తున్నాను. దీక్షిత్ లాంటి మంచి నటుడు దొరికాడు. శ్రీకాంత్ గొప్ప దర్శకుడు. కీర్తి పెర్‌ఫార్మెన్స్ అద్భుతంగా చేసింది. ఈ సినిమాలో మాకంటే ఎక్కువ కష్టపడిన మా గ్యాంగ్‌కు థ్యాంక్స్. ప్రమోషన్లలో నేను గమనించింది ఒక్కటే.. ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. అంతేకాదు థియేటర్‌లో ఈ సినిమా హిస్టీరియా క్రియేట్ చేస్తుందని చెప్పగలను' అని తెలిపారు.

'నేను లోకల్ తర్వాత నానితో చేయడం ఆనందంగా ఉంది. క్లైమాక్స్ చాలా బాగుంటుంది. సంగీతం బాగా కుదిరింది. సత్యం కలర్ టోన్ బాగా చేశారు. టీజర్, ట్రైలర్ చూశారు కదా.. సినిమా కూడా అలాగే ఉంటుంది' అని నాయిక కీర్తి సురేష్ అన్నారు. 'నానితో మూడేళ్ళుగా ఈ కథ కోసం ఎదురు చూశాం. సినిమా తప్పకుండా అందర్నీ అలరిస్తుంది' అని నిర్మాత సుధాకర్ చెరుకూరి తెలిపారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, 'ఈనెల 30న థియేటర్లలో కలుద్దాం' అని అన్నారు.

తల్లి దండ్రులతో చూడాల్సిన సినిమా



కృష్ణ వంశీ

హౌస్‌ఫుల్ మూవీస్, రాజశ్యామల ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై కృష్ణవంశీ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం 'రంగ మార్తాండ'. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈ చిత్ర లిరికల్ సాంగ్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా అలరిస్తున్నాయి. మరాఠీ సూపర్ హిట్ ఎమోషనల్ డ్రామా 'నట్ సామ్రాట్'కి అధికారిక తెలుగు రీమేక్‌గా తెరకెక్కిన ఈ చిత్రం ఉగాది కానుకగా ఈనెల 22న థియేటర్స్‌లో విడుదల కాబోతోంది.

ఈ సందర్భంగా దర్శకుడు కృష్ణవంశీ మాట్లాడుతూ,'సినిమాని చూసిన అందరూ పాజిటీవ్‌గా మాట్లాడుతున్నారు. సినిమా విడుదల తరువాత ప్రేక్షకులకు కూడా సినిమా బాగా కనెక్ట్ అవుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమాకు ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ నటన, ఇళయరాజా సంగీతం, సీతారామశాస్త్రి సాహిత్యం ఇలా సినిమాకు అన్ని కుదిరాయి. ఈ సినిమను చూసిన ఒక చిన్నారి "నేను మా అమ్మా నాన్నలను బాగా చూసుకుంటాను" అని చెప్పడం విశేషం. ఇలా సినిమా చూసిన అందరూ బాగా ఎమోషనల్ అయ్యారు. ప్రతిఒక్కరూ తమ తల్లి తండ్రులతో ఈ సినిమాను చూడాలని కోరుతున్నాను. ఈ సినిమా చివర్లో రమ్య మీద సన్నివేశాలు షూట్ చేసేటప్పుడు చాలా బాధపడ్డాను. ఈ పాత్ర కోసం మేకప్, హెయిర్ స్టైల్ కూడా తనే చేసుకుంది. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో తన మీద సన్నివేశాలు చిత్రీకరించడానికి చచ్చిపోయాను. దాదాపు 36 గంటల పాటు ఈ సీన్స్ తీశాను. అప్పుడు నాకు సెంటిమెంట్ అడ్డొచ్చింది. షూట్ చేస్తుంటే కంట్లో నుంచి నీళ్ల వస్తూనే ఉన్నాయి' అని తెలిపారు. ఇదే వేడుకలో ఆస్కార్ వేదికపై 'నాటు..' పాటను పాడిన గాయకుడు రాహుల్‌సిప్లిగంజ్‌ను తెలుగు సినిమా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది.

సమ్మర్‌లో ఉగ్రం

'నాంది' తర్వాత అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం'తో వస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'దేవేరి'ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా అల్లరి నరేష్ మాట్లాడుతూ, 'దేవేరి' పాట రాసిన శ్రీమణికి, పాడిన అనురాగ్ కులకర్ణికి థ్యాంక్స్. శ్రీ చరణ్ చాలా బ్యూటీఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. విజయ్ మాస్టర్ చక్కని కొరియోగ్రఫీ చేశారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడ కుండా నిర్మించారు. నా కెరీర్‌లో హయ్యెస్ట్ బడ్జెట్ ఫిల్మ్. సమ్మర్‌లో మీ ముందుకు రాబోతుంది' అని చెప్పారు. 'శ్రీచరణ్ నేపథ్య సంగీతం ఇంకా అద్భుతంగా ఉంటుంది. నరేష్‌కి మరో డిఫరెంట్ ఫిల్మ్ కాబోతుంది. మిర్నా చక్కగా నటించింది' అని దర్శకుడు విజయ్ అన్నారు. సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల మాట్లాడుతూ, 'ఇది చాలా డిఫరెంట్ మూవీ. సౌండింగ్ కూడా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది' అని తెలిపారు.



అల్లరి నరేష్, మీర్నా

కథ వెనుక జరిగిన కథ ఏంటి?

దండమూడి బాక్సాఫీస్ బ్యానర్‌పై రూపొందుతున్న తొలి చిత్రం 'కథ వెనుక కథ'. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. కృష్ణ చైతన్య దర్శకత్వంలో అవనింద్ర కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన ఈ సినిమాను ఈనెల 24న రిలీజ్ చేస్తున్నారు.

'డైరెక్టర్ కావాలనుకునే ఓ యువకుడు (విశ్వనాథ్) ఓ కథను సిద్ధం చేసుకుంటాడు. సిటీలో అమ్మాయిలు కనిపించకపోవటంపై ఓ కథను రెడీ చేసుకుంటాడు. అయితే నిజంగానే సిటీలో అమ్మాయిలు కనిపించకుండా పోవటమే కాదు.. హత్యకు కూడా గురవుతుంటారు. ఈ కేసుని ఇన్వెస్టిగేట్ చేయటానికి ఓ పోలీస్ ఆఫీసర్ (సునీల్) వస్తాడు. తను అనుమానాస్పదంగా ఉంటూ డైరెక్టర్ కావాలనుకునే యువకుడిని అరెస్ట్ చేస్తాడు. అసలు అమ్మాయిలు సిటీలో కనిపించకుండా పోవటానికి కారణం ఎవరు?, ఆ క్రైమ్ వెనుకున్న గ్యాంగ్ ఏది? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. నిర్మాత దండమూడి అవనీంద్ర కుమార్ ఈ చిత్రాన్ని అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. సినిమాలోని పాటలను ఆదిత్య మ్యూజిక్ ద్వారా రిలీజ్ చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతోంది' అని చిత్ర బృందం తెలిపింది.

అలీ, సునీల్, జయ ప్రకాష్, బెనర్జీ, రఘు బాబు, సత్యం రాజేష్, మధు నందన్, భూపాల్, ఛత్రపతి శేఖర్, ఖయ్యుం, ఈరోజుల్లో సాయి, రూప తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.



విశ్వంత్, శ్రీజిత గౌష్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పంట నష్టపోయిన రైతులు ఆదుకోండి

- లేదంటే నిరాహార దీక్ష :

సీఎం కేసీఆర్‌కు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అకాల వర్షాలు, వడగళ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే ఈనెల 22న భువనగిరి జిల్లా తిరుమలగిరి మండలంలో నిరాహార దీక్ష చేపడతానని ఆయప హెచ్చరించారు. ఈమేరకు ఆదివారం సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. అకాల వర్షం, వడగళ్ల వాన అన్నదాతల ఆశలను చిదిమేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి వడగండ్ల వానతో అన్నదాత తీవ్రంగా నష్టపోయారన్నారు. దిక్కుతోచని స్థితిలో రైతన్నలు కొట్టుమిట్టా డుతున్నారని పేర్కొన్నారు. రెండు రోజుల్లో ప్రభుత్వం స్పందించకుంటే, రైతుల పక్షాన తానే స్వయంగా రంగంలోకి దిగుతానని హెచ్చరించారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని తిరుమలగిరి మండలంలో 99 శాతం పంటలు దెబ్బతిన్నాయనీ, వరి, మిరప, టమాట, మొక్కజొన్న, ఇతర పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆ రైతులకు పరిహారం ఇవ్వండి :మంత్రి నిరంజన్‌రెడ్డికి కాంగ్రెస్ వినతి

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, సీనియర్ నాయకులు వి హనుమంతరావు, కోదండరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ కోరారు. ఆదివారం ఈమేరకు హైదరాబాద్ మంత్రుల నివాస ప్రాంగణంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి నష్టపోయిన పంటలు ఇతర వివరాలను అంచనా వేసి రైతులకు తగిన పరిహారం ఇవ్వాలని కోరారు.

మోడీకి ప్రజలే బుద్ధిచెబుతారు : మాజీ మంత్రి పొన్నాల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీకి, ప్రధాని మోడీకి ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జనవరి 30న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా కాశ్మీర్‌లో లైంగిక వేధింపుల బాధితులు ఆయనను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారని గుర్తుచేశారు. వారి సమస్యలను పరిష్కరించాలని తమ నాయకులు రాహుల్ అప్పుడే డిమాండ్ చేశారని తెలిపారు. అయితే వాటిని పట్టించుకోని కేంద్ర సర్కారు మార్చిలో ఢిల్లీ పోలీసులను రాహుల్ గాంధీ ఇంటికి వివరాల సేకరణ కోసం పంపించిందని విమర్శించారు.

ఓటీటీ ప్లాట్ ఫామ్‌ను సెన్సార్ పరిధిలోకి తీసుకురావాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓటీటీలో ప్రసారమవుతున్న రానా నాయుడు, మీర్జాపూర్ వెబ్ సిరీస్‌ను ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగు ప్రజలకు కుటుంబ కథా చిత్రాలను అందించిన దగ్గుబాటి రామా నాయుడు కుటుంబ సభ్యుల నుంచి రానా నాయుడు వంటి వెబ్ సిరీస్ రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆ సిరీస్‌లో వెంకటేశ్, రానా నోటి నుంచి అశ్లీల డైలాగులు రావటం కుటుంబ మర్యాదకు భంగం కలిగించేలా ఉన్నదని తెలిపారు. ఓటీటీపై నియంత్రణ, సెన్సార్‌షిప్ లేకపోవటంతో అశ్లీల సన్నివేశాలు, డైలాగులు విశృంఖలంగా ప్రసారం చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో యువత పెడదోవ పడుతున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికీ మొబైల్ ఫోన్ ఉండటంతో ఓటీటీల ద్వారా వెబ్ సిరీస్ వీక్షించేందుకు సౌలభ్యం కలిగిందని తెలిపారు. దీంతో విష సంస్కృతి కింది వరకు వేగంగా పాకిపోతున్నదని పేర్కొన్నారు.

నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి : సీఎంకు చాడ లేఖ

రాష్ట్రంలో ఈదురుగాలులు, వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను సర్వే చేయించి నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం సీఎంకు ఆయన లేఖ రాశారు. చనిపోయిన పశువులకు, వాటి కాపర్లకు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో గత మూడు రోజులుగా ఈదురుగాలులు, వడగండ్ల వానతో వరి, మొక్కజొన్న, మామిడి, మిరప, అరటి పంటలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న రైతుకు పంట చేతికొచ్చే సమయంలో నష్టం జరగటంతో కోలుకోలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా, ఖిల్లా వరంగల్ మండలం, దుపకుంట శివారులోని సర్వేనెంబర్ 284 గల తెజవాత్ కిషన్ అనే రైతు వేసుకున్న మొక్కజొన్న పంటను పరిశీలించాననీ, ఈదురుగాలులతో అది పూర్తిగా నాశనమయ్యిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పంటలు, తోటలకు నష్టం జరిగిందని పేర్కొన్నారు. మేకలు, గొర్రెలు, బర్రెలు వంటి మూగజీవాలు వడగండ్లకు, పిడుగుపాటుకు మృతి చెందాయని తెలిపారు. పశువుల కాపార్లు పిడుగుపాటుకు మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేయడానికి సర్వే చేయించాలని కోరారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పిడుగుపాటుతో మూగజీవాలు, పశువుల కాపర్లు మృత్యువాత పడిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఐపీఎస్ అధికారి తప్పునకు ప్రధాని రాజీనామా చేశారా?

- కర్నాటక, యూపీ, గుజరాత్‌లో మంత్రులు రాజీనామా చేశారా? : బీజేపీపై మంత్రి గంగుల ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూపీపీఎస్సీకి సంబంధించి 2010లో ఒక ఐపీఎస్ అధికారి చేసిన తప్పుకు నాటి ప్రధాని రాజీనామా చేశారా? కర్నాటక, యూపీ, గుజరాత్ రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు జరిగినప్పుడు ఆయా రాష్ట్రాల మంత్రులు పదవులు వదులుకున్నారా? అని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ బీజేపీ నాయకులను ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ,శాసన మండలి చీఫ్ విప్ టి.భానుప్రసాద్ ,ఎమ్మెల్సీ ఎల్.రమణ, బీఆర్ఎస్ కార్మిక విభాగం నేత రూప్‌సింగ్‌తో కలిసి గంగుల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్రను కనుమరుగు చేసేందుకు రేవంత్ రెడ్డి టీఎస్‌పీఎస్సీపై వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. పేపర్ లీకేజీ ఘటనను తమ ప్రభుత్వమే బయటకు తెచ్చిందనీ, సిట్ వేసిందని గుర్తుచేశారు. ఆ వ్యవహారం స్కాం కాదనీ, ఇద్దరు వ్యక్తులు చేసిన తప్పని తెలిపారు. నిందితుడు రాజశేఖర్ రెడ్డి గ్రామం, కేటీఆర్ పీఏ గ్రామం పక్కపక్కనే ఉంటే తప్పా? అని ప్రశ్నించారు. భానుప్రసాద్ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తులు తప్పు చేస్తే ఆ వ్యక్తులున్న జిల్లాల నాయకులు అందరూ తప్పు చేసినట్టా అని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ అనేది హానీ ట్రాప్ వల్ల జరిగిన తప్పు అనేది స్పష్టంగా అర్థమవుతోందన్నారు.

నిరుద్యోగులకోసం సకల జనుల సమ్మె : బీఎస్‌పీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిరుద్యోగులకు న్యాయం జరగకుంటే..సకల జనుల సమ్మె నిర్వహిస్తామని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం హైతరాబాద్‌లో తమ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేపర్ల లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని నిందితుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేసును సీబీఐకి అప్పగించాలని కోరారు.

ఏడాది కష్టం నీటిపాలు..





నవతెలంగాణ-మహబూబాబాద్

అన్నదాతకు ఆ రాత్రి కాలరాత్రిగా మిగిలింది. ఒక రాత్రి కురిసిన వర్షం ఎంతోమంది రైతు కుటుంబాల కష్టాన్ని నేలపాలు చేసింది. పచ్చని చేలు నీటిలో మునిగిపోయాయి. పిడుగుపాటుకు రైతు ప్రాణాలే విడిచాడు. పశువక్షాదులు బిక్కుబిక్కుమంటూ బీకరిల్లాయి. పశువులు మృతి చెందాయి. రోడ్లకు అడ్డంగా వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు కూలి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. ఇది మహబూబాబాద్ జిల్లాలో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కురిసిన వాన బీభత్సం. ఉరుములు, మెరుపులు వడగండ్లతో రాత్రంతా కురిసిన వర్షం.. అటు రైతులకు ఇటు గుడిసెల్లో ఉన్న పేదలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఎన్నో గుడిసెలు చేయడం నేలమట్టం అయ్యాయి.

జిల్లా వ్యాప్తంగా 18మండలాలకు గాను 15 మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. 139 గ్రామాల్లో 7567 మంది రైతులకు నష్టం కలిగించినట్టు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. వేలాది ఎకరాల్లో మొక్కజొన్న, మామిడి, వరి, మిర్చి, కంది, కూరగాయల పంటలకు తీరని నష్టం కలిగించింది. అలాగే జిల్లా వ్యాప్తంగా 9690 ఎకరాలలో మొక్కజొన్న పంటలు నేలకొరిగి విరిగి పనికి రాకుండా పోయాయి. 4890 ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లింది. 630 ఎకరాల్లో మిర్చి పంటకు నష్టం వాటిల్లింది. 3050 ఎకరాల్లో మామిడి మామిడి కాయలు నేలరాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మిర్చి రైతుల పరిస్థితి దయనేయంగా ఉంది. మిర్చి తోటలోనే కోతకు వచ్చిన కాయలు రాలిపోయాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న మిర్చి కల్లాలు తడిసి మిర్చి నాణ్యత కోల్పోయింది. జిల్లాలో పెద్దవంగర, తొర్రూరు, మహబూబాబాద్, మరిపెడ మండలాల్లో మామిడి పంటకు తీరని నష్టం జరిగింది. గూడూరు మండలం చిన్న ఎల్లాపూర్ గ్రామంలో ఇంటి గోడ కూలి ధరంషోర్ శంకర్ అనే గిరిజన రైతు మృతి చెందాడు. అర్ధరాత్రి పిడుగుతో రైతు మృతిచెందగా.. ఆ కుటుంబ ఒంటరిగా మిగిలింది. పెద్ద వంగర మండలంలో వర్ష బీభత్సానికి పశవులు మతి చెందాయి. నెల్లికుదురు మండలం మునిగళ్ళ వీడు గ్రామంలో ఇండ్లు దెబ్బతిన్నాయి. బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో వడగండ్ల వర్షం కురిసింది. పెద్ద వంగర, కొత్తగూడ మండలాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మహబూబాబాద్ పట్టణంలో మురికి కాలువలు పొంగిపొర్లాయి. శివారు కాలనీలు నీటిమట్టమయ్యాయి. పలు కాలనీల గుడిసెల్లో నీళ్ల నిలిచాయి.

76.6 మిల్లి మీటర్ల వర్షపాతం

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సాధారణ వర్షపాతం 64 మిల్లీమీటర్ల కాగా 76.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా గార్ల మండలంలో 97.4 ఎంఎం వర్షపాతం, కొత్తగూడెం మండలంలో 52.4, బయ్యారంలో 44.4, డోర్నకల్‌లో 55.0, కొరివిలో 30.2, మహబూబాబాద్‌లో 93.2, గూడూరులో 65.4, కేసముద్రంలో 61.0, నెల్లికుదురులో 81.4, నరసింహులపేటలో 53.6, మరిపెడలో 79.4, తొర్రూర్ లో 52.6 వర్షపాతం నమోదైంది.

నష్టపరిహారం అంచనా వేసి రైతులకు చెల్లించాలి - సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

జిల్లా అధికార యంత్రాంగం తక్షణ స్పందించి నష్టపోయిన పంటల వివరాలను అంచనా వేసేలా ప్రతి గ్రామాన్ని సందర్శించాలి. రెండేండ్లుగా కురుస్తున్న అకాల వర్షాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిహారం అంచనా వేసి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి.

వడగండ్ల వానతో.. 30గొర్రెలు మృత్యువాత

నవతెలంగాణ - తిమ్మాపూర్

శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం గొర్రెల కాపరులకు విషాదం మిగిల్చింది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండరలం నుస్తులాపూర్‌కు చెందిన పలువురు గొర్రెల కాపర్లు నుస్తులాపూర్ గ్రామ శివారులో గొర్రెలను దొడ్డి పెట్టి ఉంచారు. శనివారం రాత్రి కురిసిన రాళ్ల వానకు 30గొర్లు మృత్యువాత పడ్డాయి. రూ.3లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపర్లు వేడుకుంటున్నారు.

ఆర్టీసీలోకి 166 మంది కానిస్టేబుళ్లు

- గౌరవవందనం స్వీకరించిన చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీలోకి 166 మంది కానిస్టేబుళ్ల చేరారు. వీరంతా కారుణ్య నియామకాల ద్వారా నియమితులయ్యారు. 107 మంది పురుషులు కాగా, 57 మంది మహిళా కానిస్టేబుళ్ల ఉన్నారు. వీరికి టీఎస్ఎస్పీ అదనపు డీజీపీ స్వాతి లక్రా ఆధ్వర్యంలో కొండాపూర్ 8వ బెటాలియన్ కమాండెంట్ మురళికష్ణ నెలరోజులపాటు శిక్షణ ఇచ్చారు. అనంతరం హైదరాబాద్ కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో ఆదివారం శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, విశిష్ట అతిథిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ హాజరయ్యారు. శిక్షణ పొందిన కానిస్టేబుళ్ల నుంచి వారు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు నిర్వహించిన ఏరోబిక్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరుతున్న కానిస్టేబుళ్ల నిబద్ధతతో పనిచేయాలన్నారు. కర్తవ్యాన్ని విస్మరించొద్దనీ, తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్‌డీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ కొత్తగా వస్తున్న 166 మంది కానిస్టేబుళ్ళలో మూడో వంతు 57 మంది మహిళలు ఉండటం శుభపరిణామన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1,606 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. శిక్షణలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన సజన్ (బెస్ట్ ఆల్ రౌండర్), రమాదేవి (బెస్ట్ ఇండోర్), పూజిత, సాయి కిరణ్(బెస్ట్ ఔట్ డోర్)లకు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీపీఎం కష్ణకాంత్, 8వ బెటాలియన్ కమాండెంట్ మురళికష్ణ, అదనపు కమిషనర్లు గంగారాం, నరేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత....

- అందరికి సంపూర్ణ ఆరోగ్యమే.. ప్రభుత్వ సంకల్పం
- ప్రజల ముంగిటకే ప్రాథమిక వైద్యం....80.67 లక్షల మందికి కంటి పరీక్షలు
- 13.70 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ
- ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాలలో మహిళలకు ఆరోగ్య సేవలు,
- 8 విభాగాల్లో పరీక్షల నిర్వహణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంధత్వరహిత తెలంగాణే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'కంటి వెలుగు' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 80,67,243 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్టు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దృష్టి లోపం ఉన్నవారిని గుర్తించి 13,70,296 మందికి ఉచితంగా కండ్లద్దాలు, ఔషధాలు అందజేశారు. ప్రభుత్వ వైద్యంతో తమకు వేలాది రూపాయలు ఆదా అవుతున్నాయని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. జనవరి 18నుంచి జూన్ 15 వరకు 100 రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వీలుగా జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో, నిరంతర పర్యవేక్షణ, రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్, సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ ఆ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

హ్రస్వ దృష్టి లోపాలు

అన్ని జిల్లాలో దగ్గరిచూపు కనిపించక ఇబ్బందిపడే వారే అధికంగా ఉన్నట్టు శిబిరాల్లో నమోదవుతున్న లెక్కలు చెబుతున్నాయి. 40 ఏండ్ల వయస్సు పైబడిన వారిలో చాలామందికి దగ్గర చూపు కనిపించడం లేదు. ఇలాంటి వారికి తక్షణమే వైద్యులు రీడింగ్ గ్లాసెస్‌ను అందజేస్తున్నారు. ఇవి కాకుండా కంటి సమస్యలతో వస్తున్న చాలా మందికి చుక్కల మందులతో పాటు విటమిన్ ఏ, డీ, బీ కాంప్లెక్స్ టాబ్లెట్లు పంపిణీ చేస్తున్నారు. 50 ఏండ్లు పైబడిన వారు అత్యధికంగా మోతబిందు (కాటరాక్ట్) సమస్యతో బాధపడుతున్నారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి చికిత్స చేసే సమయాన్ని చరవాణి ద్వారా సమాచారం అందిస్తున్నారు. ఇదివరకే శస్త్ర చికిత్స పూర్తయి ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు సలహాలు, సూచనలు అందజేస్తున్నారు.

మహిళా ఆరోగ్య కేంద్రాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా ఎనిమిది విభాగాల్లో వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందిస్తున్నారు. 'మహిళ ఆరోగ్యం - ఇంటికి సౌభాగ్యం' అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించింది. ప్రతి మంగళవారం ఈ కేంద్రాల్లో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రాథమిక డయాగ్నస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్‌లు, పి.ఐ.డి., పిసిఓఎస్., కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు అంశాలు పరీక్షిస్తున్నారు. మహిళల్లో ఉన్న పోషకాహార లోపం నివారణ కోసం క్లినిక్‌లో అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందిస్తున్నారు. మహిళా క్లినిక్‌లల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, అనుమానితులకు, లక్షణాలు ఉన్న వారికి ప్రాథమిక పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ జరిగితే రిఫర్ చేసి చికిత్స అందేలా చూస్తున్నారు. మహిళా క్లినిక్ కు వచ్చే పేషెంట్ల వివరాలను ప్రత్యేక యాప్‌లో పకడ్బందీగా నమోదు చేస్తున్నారు. ఆరోగ్య మహిళల నుంచి వచ్చే కేసుల కోసం రిఫరల్ ఆస్పత్రులలో ప్రత్యేకంగా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు.

విద్వేషాలతో దేశాన్ని విడగొడుతున్న బీజేపీ

- టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యులు రాజీనామా చేయాలి : సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని విడగొట్టే ప్రయత్నం చేస్తోందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం కుమ్మరితండా వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు పంచిపెడుతోందని విమర్శించారు. దేశాన్ని ఏకం చేసేందుకే రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని గుర్తుచేశారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీ వ్యవహారం కారణంగా నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని, తక్షణమే టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యులు సహా వీరిని నియమించిన వారు కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతలు తప్పు చేస్తే దేశంలో రాష్ట్రం తలదించుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఢిల్లీ కేజ్రీవాల్ సైతం మోసం చేశారని వివరించారు. లిక్కర్ స్కాంలో ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రూ.42వేల కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ అతి పెద్ద స్కాం అని ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాలో అనేక చోట్ల మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని, ఈ సమస్యను తాను పాదయాత్రలో ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ప్రభుత్వం గిరిజనులను అడవుల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తోందని, కనీసం కట్టెలు, మట్టి కోసం కూడా రానీయడం లేదని తెలిపారు. అటవీ సంపద పూర్తిగా గిరిజనులకే చెందుతుందని వివరించారు. వారి కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సాజిద్‌ఖాన్, ఏఐసీసీ సభ్యులు గంద్రత్ సుజాత, నాయకులు చారులత రాథోడ్, వెడ్మ బొజ్జు, భరత్ చౌహాన్ పాల్గొన్నారు.

పీటీఓ ఎస్‌ఐ పోస్టులకు 26న రాత పరీక్ష

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

పోలీసు రవాణా సంస్థ (పీటీఓ)లోని ఎస్ఐ పోస్టులకు ఈనెల 26న తుది రాత పరీక్ష నిర్వహిస్తున్నట్టు పోలీసు రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వి.వి శ్రీనివాస్‌రావు ఆదివారం తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అభ్యర్థులకు టెక్నికల్ పేపర్ పరీక్ష ఉంటుందని ఆయన చెప్పారు. అంతేగాక, ఇదే పోస్టులకు సంబంధించి మరో రెండు పరీక్షలకు తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని, దానికి సంబంధించిన హాల్ టికెట్లను కూడా వేరుగా జారీ చేస్తామని ఆయన తెలిపారు. అయితే, 26న నిర్వహించబోయే రాత పరీక్షకు సంబంధించిన అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు తమ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు.డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలను అతికించాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలు హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉంటాయని చెప్పారు.

ఎవరి జోక్యం కోరలేదు..

- శిక్షణ పార్లమెంటరీ కమిటీకి రాహుల్ వివరణ



న్యూఢిల్లీ : దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందంటూ బ్రిటన్‌లో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టత నిచ్చారు. దేశ ప్రజాస్వామ్యంపైనే తాను ప్రశ్నలు లేవనెత్తాననీ, దేశాన్ని అవమానించ లేదనీ, దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశాల జోక్యాన్ని తాను కోరలేదని రాహుల్ వివరణ ఇచ్చారు. జీ-20కి భారతదేశం అధ్యక్షత వహిస్తుండటంపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ సంప్రదింపుల (కన్సల్‌టేటివ్) కమిటీ ముందు రాహుల్ ఈ వివరణ ఇచ్చినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. బీజేపీ ఎంపీ ఒకరు రాహుల్ పేరు ప్రస్తావించకుండా ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించడంతో సమావేశంలో అధికార, ప్రతిపక్ష ఎంపీల మధ్య వాగ్వాదం చోటుచేసుకునట్టు తెలిసింది. విదేశాల్లో దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు నేతలు ప్రయత్నిస్తున్నారనీ, 1975లో విధించిన అత్యవసర పరిస్థితి కంటే ప్రజాస్వామ్యానికి అతిపెద్ద మచ్చ మరొకటి ఉండదని బీజేపీ ఎంపీ వ్యాఖ్యానించారు. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక, బిలియనీర్ జార్జి సోరోస్, గుజరాత్ అల్లర్లపై బీబీసీ డాక్యుమెంటరీ వంటివి భారతదేశ ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నాలేనని ఎంపీ అన్నారు.విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కూడా హాజరైన ఈ సమావేశంలో భారత్ జీ20 అధ్యక్ష పదవిపై చర్చ జరిగింది. సమావేశం ప్రారంభంలో జీ-20 అధ్యక్ష పదవిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వివరణాత్మక ప్రెజెంటేషన్‌ను ఇచ్చారు. దీన్ని తిలకించిన రాహుల్ గాంధీ ఆ తరువాత మాట్లాడుతూ, తన ప్రత్యర్థులు ఇటు పార్లమెంటులోను, పార్లమెంటు వెలుపల ప్రచారం సాగిస్తున్నట్టుగా తాను ఎలాంటి దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు. ఇది అంతర్గత విషయమని తాను నమ్ముతున్నాననీ, దీనిని ఇక్కడే పరిష్కరించుకుంటామని అన్నారు. అంతేతప్ప దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని ఏ దేశాన్ని కోరలేదని స్పష్టం చేశారు. ఇవన్నీ కొందరు వక్రీకరించి చెబుతున్న మాటలేనని వివరణ ఇచ్చారు. హిండెన్‌బర్గ్ నివేదక ఒక వ్యక్తికి వ్యతిరేకంగా చెప్పినదే కానీ, ఇండియాపై దాడి కాదని అన్నారు. దీనిపై రాహుల్‌కు ప్రతిపక్ష ఎంపీ ఒకరు మద్దతుగా నిలబడ్డారు. రాహుల్ తన వివరణ కొనసాగిస్తుండగా, బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. వేరే ఉద్దేశం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంకేదో అంశం ప్రస్తావించడం సరికాదని వారు తప్పు ఒంంపట్టారు. అయితే, అధికార పార్టీ ఎంపీలే ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు, దానిపై స్పష్టత ఇచ్చే హక్కు ప్యానెల్ సభ్యుడికి ఉంటుందంటూ ప్రతిపక్ష ఎంపీలు రాహుల్‌కు మద్దతు పలికినట్టు సమాచారం. దీంతో ఈ అంశాన్ని ఇక్కడ కాకుండా పార్లమెంటులో మాట్లాడాలని జైశంకర్ రాహుల్‌కు సూచించారు. కొందరు ఇక్కడే ప్రశ్న లేవనెత్తినప్పుడు దానిపై తాను వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని రాహుల్ అన్నారు.ఓ

అమర్త్యసేన్‌కు విశ్వ భారతి మరోసారి నోటీసులు

కోల్‌కతా : భూ అక్రమణ ఆరోపణలపై నోబుల్ సాహిత్య అవార్డు గ్రహీత అమర్త్యసేన్‌కు విశ్వ భారతి యూనివర్శిటీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆక్రమించుకున్న భూమి నుంచి ఎందుకు తొలగించకూడదో సమాధానం ఇవ్వాలని అమర్త్యసేన్‌ను తాజా నోటీసుల్లో కోరింది. ఈ నోటీసుకు ఈ నెల 24లోగా సమాధానం ఇవ్వాలని, ఈ నెల 29లోగా వ్యక్తిగతంగానూ లేదా ప్రతినిధి ద్వారా యూనివర్శిటీ జాయింట్ రిజిస్ట్రార్, ఎస్టేట్ ఆఫీసర్ అశోక్ మహతో ముందుకు హాజరు కావాలని తెలిపింది. శాంతినికేతన్ క్యాంపస్‌లో భూమిని అమర్త్యసేన్ అక్రమంగా ఆక్రమించుకున్నారని కొన్నేళ్లుగా విశ్వ భారతి అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను అమర్త్యసేన్ ఖండిస్తున్నా నోటీసులు పంపుతూనే ఉన్నారు. ఈ భూమిపై సంయుక్త సర్వే నిర్వహించాలని అమర్త్యసేన్ కోరుతున్నారు.

అదానీ చర్యలన్నీ పారదర్శకమే : ఎన్ఎస్ఇ క్లీన్‌చిట్

న్యూఢిల్లీ : అదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో సహా అదానీ గ్రూపులోని అన్ని సంస్థల లావాదేవీలు, చర్యలు పారదర్శకంగా ఉన్నాయని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం మూడు పేజీల ప్రకటనను విడుదల చేసింది. వ్యక్తిగత షేర్లపై అదానీ నిఘా చర్యలు, నిఫ్టీ సూచీల్లో షేర్లను చేర్చడం లేదా మినహాయించడం వంటి నిర్ణయాలు పారదర్శకంగా ఉన్నాయని, మానవ విచక్షణతోనే నిర్వహించినట్లు స్పష్టమవుతుందని తెలిపింది.

పూర్తి విశ్వాసంతో అసెంబ్లీ ఎన్నికలకెళ్తాం

- తెలంగాణలో మార్పు తెస్తాం : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి విశ్వాసంతో ముందుకెళ్తామనీ, తెలంగాణలో మార్పు తీసుకొస్తామని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా టెక్స్‌టైల్ రంగంలో దేశాన్ని ప్రపంచంలో ఉన్నతమైన స్థానంలో నిలపాలనే సంకల్పంతో పీఎంమిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఏడు టెక్స్‌టైల్ పార్కుల్లో తెలంగాణకు ఒకటి కేటాయించామన్నారు. ఆ పార్కు వద్దనే స్కిల్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూ.10 వేల కోట్ల పెట్టుబడులు కార్యాచరణ రూపొందించామనీ, లక్ష మందికి ప్రత్యక్షంగా, 2 లక్షల మంది పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. చేనేత కార్మికులకు వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కు ద్వారా ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే నెలలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనకు వస్తారనీ, రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్ నిర్మాణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. త్వరలో సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వందేభారత్ రైలును ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కింద డిఫెన్స్ రంగంలో గత ఐదేండ్లలో ఉత్పత్తి 334 శాతం పెరిగిందని తెలిపారు.

కేటీఆరే బాధ్యులు...సిట్టింగ్ జడ్జితో విచారించాల్సిందే : బండి

గ్రూపు-1 ఫలితాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై నమ్మలేని నిజాలు బయట పడుతున్నాయనీ, టీఎస్‌పీఎస్‌సీ బాగోతాలపై సిట్‌తో కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగిత్యాల జిల్లాలోని ఓ మండలంలో 50 మందికిపైగా గ్రూప్-1 క్వాలిఫై అయ్యారనీ, చిన్న గ్రామంలో 6గురు క్వాలిఫై అయ్యారని తెలిపారు.బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు సర్పంచుల కొడుకులు, సింగిల్ విండో చైర్మెన్ కొడుకు, ఓ జడ్పీటీసీ వద్ద బాడీగార్డ్‌గా పనిచేసే వ్యక్తి కొడుకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కుమారుడు క్వాలిఫై అయ్యారని పేర్కొన్నారు. ఒక సర్పంచ్ కుమారుడికి అర్హత లేకున్నా క్వాలిఫై చేశారని విమర్శించారు. మంత్రి కేటీఆర్ సన్నిహిత వ్యక్తి ఒక్కొక్కరి దగ్గర రూ.3 నుంచి రూ.5 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. కేటీఆర్‌ను క్యాబినెట్ నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

మన రాష్ట్రంలోనే అత్యధిక వేతనాలు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోనే ఉద్యోగులకు అత్యధిక వేతనాలిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులకు కొత్త పే స్కేల్ అమలుకు ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగాధర్‌రెడ్డి, ఇతర ప్రతినిధులు కవితను ఆదివారం హైదరాబాద్‌లో కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో నాటి పాలకులు సెర్ప్ ఉద్యోగుల డిమాండ్లను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్, సెర్ప్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించేందుకు నిర్ణయించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో 3,978 మంది ఉద్యోగులకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. కాగా ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త పేస్కేల్ ప్రకారం జీతాలు చెల్లించనున్నారు.